అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శనివారం 22-4-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 111 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 12 పేజీలు | వెల : 6.50

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు...



హైదరాబాద్ మక్కామసీదు వద్ద చివరి శుక్రవారం ప్రార్థనలు



ప్రాణాలు తీస్తున్న మల్టీపర్పస్

కరెంట్ షాక్‌తో పంచాయతీ కార్మికుడు మృతి

- ఉస్మానియాలో చికిత్స అందించినా దక్కని ప్రాణం
- మరో ఘటనలో చేయి కోల్పోయిన జీపీ వర్కర్
- చస్తున్నా మొండిపట్టులో రాష్ట్ర సర్కారు
- ట్రాక్టర్ ప్రమాదాల్లోనూ చనిపోతున్న సిబ్బంది
- తెరపైకి మల్టీపర్పస్ రద్దు డిమాండ్

రాష్ట్ర సర్కారు తీసుకొచ్చిన మల్టీపర్పస్ విధానం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం చుక్కాలబోడుకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు భూక్యా వెంకటేశ్ ప్రాణాన్ని బలితీసుకున్నది. నాలుగైదు రోజులుగా నరకయాతన అనుభవిస్తూ ఉస్మానియా ఆస్పత్రిలో పరిస్థితి విషమించి శుక్రవారం రాత్రి పది గంటల సమయంలో చనిపోయాడు. 'రెండు కాళ్లు తీసేసినా ప్రాణాలతో కండ్లముందట మనిషి కనిపిస్తే చాలు అదే కొండంత భరోసా అన్న వెంకటేశ్ భార్య శ్రీవాణి ఆశ నెరవేరలేదు. తన భర్తను కాపాడాలని మొరపెట్టుకున్నా ఏ దేవుడూ ఆ తల్లి వేడుకోలును ఆలకించలేదు. పాలకుల అనాలోచిత నిర్ణయం...పని రాకపోయినా మేం ఆదేశిస్తే చేయాల్సిందేనన్న అధికారుల తీరు ఒక నిండు ప్రాణాన్ని పొట్టనబెట్టుకున్నది. భార్యనూ, బుడిబుడి అడుగులు వేస్తున్న ఇద్దరు చిన్నారులను రోడ్డుపాలు చేసింది. అదే ఉస్మానియా ఆస్పత్రిలో సిద్ధిపేట జిల్లాకు చెందిన మరో కార్మికుడూ చేయిని కోల్పోయి, దేహమంతా కాలిన గాయాలతో క్షోభను అనుభవిస్తున్నాడు.



మృతుడు వెంకటేశ్ నాయక్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వెంకటేశ్ నాయక్ అనే యువకుడు నాలుగున్నరేం డ్లుగా చుక్కాలబోడులో పంచాయతీ కార్మికునిగా పనిచేస్తున్నాడు. ఆయన భార్య కూలినాలి చేస్తున్నది.

స్వచ్ఛభారత్ మిషన్ ప్రోగ్రాంలో భాగంగా ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డులోని రైతు వేదికలో గ్రామపంచాయతీ కార్మికులు, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఓఏలకు శిక్షణా కార్యక్రమం ఐదు రోజుల కిందట నిర్వహించారు. ఆ సమయంలో రైతు వేదిక హాల్‌లో కరెంటు రాకపోవడంతో స్తంభం ఎక్కి చూడాలని వెంకటేశ్‌ను అధికారులు ఆదేశించారు. 'సార్ నాకు ఆ పనిరాదు. నేను పోను' అని వెంకటేశ్ వారించారు. ఓ సర్పంచ్ జోక్యం చేసుకుని 'జీతం తీసుకోవట్లేదా? చెప్పిన పనెందుకు చేయవు? ఆ లైన్‌కు ఎల్సీ తీసుకున్నాం పో. నీకేం కాదు' అంటూ కోప్పడ్డాడు. ఎదురుతిరిగితే ఎక్కడ ఉద్యోగం పీకేస్తారో అన్న భయంతో చేసేదేమీ లేక వెంకటేశ్ భయపడుతూనే స్తంభం ఎక్కాడు. సర్పంచ్ ఓ లైన్‌కు ఎల్సీ అడిగితే లైన్‌మెన్ మరో లైన్‌కు ఎల్సీ ఇచ్చాడు. ఎల్సీ తీసుకున్నారనే భరోసాతో రైతు వేదికకు సంబంధించిన వైరును స్తంభంపై కలిపేందుకు యత్నించాడు. అంతే అతనికి షాక్ కొట్టింది. శరీరమంతా కాలిపోయింది. ఖమ్మంలో రెండు,

...2లో

డీసెట్ నోటిఫికేషన్ విడుదల

- నేటి నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- జూన్ 1న రాతపరీక్ష



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐఈడీ), డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సుల్లో 2023-25 బ్యాచ్ ప్రవేశాల కోసం డీసెట్-2023 నోటిఫికేషన్ శుక్రవారం విడుదలైంది. ఈ మేరకు డీసెట్ కన్వీనర్ ఎస్ శ్రీనివాసాచారి ఒక ప్రకటన విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. వాటి సమర్పణకు తుది గడువు వచ్చేనెల 22వ తేదీ వరకు ఉందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు అదేనెల 27 నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశముందని వివరించారు. జూన్ ఒకటో తేదీన డీసెట్ రాతపరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. అదేనెల ఎనిమిదో తేదీన ఫలితాలు విడుదల చేస్తామని పేర్కొన్నారు. జూన్ 12వ తేదీ నుంచి ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. జులై ఐదో తేదీ వరకు ఇది కొనసాగుతుందని వివరించారు. ధ్రువపత్రాల పరిశీలన, వెబ్‌ఆప్షన్ల నమోదు, సీట్ల కేటాయింపు, కాలేజీల్లో ఫీజు చెల్లింపు ఉంటుందని పేర్కొన్నారు. జులై 12వ తేదీన నిబంధనలు విడుదల చేస్తామని తెలిపారు. డైట్, ఎలిమెంటరీ టీచర్ ఎడ్యుకేషన్ ప్రయివేటు విద్యాసంస్థలతోపాటు మైనార్టీ, మైనార్టీయేతర విద్యాసంస్థల్లో ప్రవేశాలు చేపడతామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు http://deecet.cdse.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

టీఎస్‌పీఎస్సీ పటిష్టతకు సర్కారు చర్యలు

పది కొత్త పోస్టులు మంజూరు

- కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా సంతోష్ నియామకం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) పటిష్టత కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంతో టీఎస్‌పీఎస్సీ, రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీఎస్‌పీఎస్సీ దిద్దుబాటు కోసం, నిరుద్యోగ అభ్యర్థుల్లో భరోసా నింపేందుకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా కమిషన్‌లో పది కొత్త పోస్టులను మంజూరు చేసింది. పరీక్షల కంట్రోలర్, డిప్యూటీ కంట్రోలర్, అసిస్టెంట్ కంట్రోలర్, చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, చీఫ్ ఇన్ఫర్మేషన్

...5లో

సత్యపాల్ మాలిక్‌కు సీబీఐ నోటీసులు

ఇన్సూరెన్స్ స్కామ్ కేసులో చర్యకు ఉపక్రమించిన కేంద్ర దర్యాప్తు సంస్థ 5లో

- 'పుల్వామా'ఘటనపై కొన్ని రోజుల క్రితమే మాలిక్ సంచలన వ్యాఖ్యలు

ఆర్టిజన్స్, ఆన్‌మెన్డ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం...

మే 5 నుంచి నిరవధిక సమ్మె

2లో

- ట్రాన్స్‌కో, జెన్‌కో చైర్మెన్‌కు టీఎస్‌యూఈఈయూ సమ్మెనోటీస్

లౌకికవాదాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉన్నాం..

- రంజాన్ శుభాకాంక్షల సందేశంలో సీఎం కేసీఆర్

వివరాలు 5లో..


మోసం చేస్తే ఊరుకోం

- ఇందిరమ్మ లబ్దిదారుల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తాం : జనగామలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

వివరాలు 5లో..

ఆర్టిజన్స్, అన్‌మెన్డ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం...

మే 5 నుంచి నిరవధిక సమ్మె



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

విద్యుత్ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్స్, అన్‌మెన్డ్, పీస్‌రేట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మే 5 నుంచి నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌యూఈఈయూ) తెలిపింది. శుక్రవారం ఈ మేరకు ట్రాన్స్‌కో, జన్‌కో చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్, టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్, టీఎస్‌ఎన్‌పీడీసీఎల్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్లకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కె ఈశ్వర్‌రావు, జే ప్రసాద్‌రాజు సమ్మె నోటీస్ అందజేశారు. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో డిస్కమ్‌ల్లో పనిచేస్తున్న ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయాలని వారు ఈ సందర్భంగా ఉన్నతాధికారులను కోరారు. ఇదే అంశంపై యాజమాన్యాల్ని అనేక సార్లు కోరామనీ, వినతిపత్రాలు సమర్పించామని గుర్తు చేశారు. అయినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 15న జరిగిన వేతన ఒప్పందం సందర్భంగా వారిని కన్వర్షన్‌తోపాటు ఏపీఎస్ఈబీ రూల్స్ అమల్లోకి తెస్తారని ఎదురుచూసిన తమకు నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టిజన్స్, ఓ అండ్ ఎమ్ ఉద్యోగులు చేస్తున్న పనులనే అన్‌మెన్డ్ కార్మికులు చేస్తున్నారని తెలిపారు. వారికి సంస్థలో గుర్తింపే లేదని పేర్కొన్నారు. ఈ కార్మికులు ప్రాణాలను ఫణంగా పెట్టి సంస్థకు సేవలు చేస్తున్నారనీ, ఈ అన్‌మెన్డ్ కార్మికులందరినీ ఆర్టిజన్స్‌గా గుర్తించి వారికి వేతనాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. సంస్థను నమ్ముకుని 6500 మంది పీస్‌రేట్ కార్మికులు, రెవెన్యూ, క్యాషియర్, స్పాట్ బిల్డర్స్‌తోపాటు ఇతర కార్మికులకు చాలా తక్కువ కమిషన్ వస్తుందనీ, ఆ కార్మికులకు కనీస వేతనాల జీవో నెంబర్ 11ను అమలు చేయాలని కోరారు. ట్రాన్స్, జెన్‌కో రెండు డిస్కంల్లో ఉన్న ఆర్టిజన్స్, పీస్‌రేట్ కార్మికులు, అన్‌మెన్డ్ కార్మికులతోపాటు ఈనెల 15న జరిగిన వేతన ఒప్పందంలో అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. పారిశ్రామిక వివాదాలచట్టం 1947 సెక్షన్-22, సబ్‌సెక్షన్ (1) ప్రకారం ఇక తప్పనిసరి పరిస్థితుల్లో న్యాయమైన కోర్కెల సాధన కోసం మే5 నుంచిగానీ ఆ తర్వాతగానీ ఏ సమయంలోనైనా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్టు సమ్మెనోటీసులో పేర్కొన్నారు. యాజమాన్యం వెంటనే స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు.

డిమాండ్లు

- ఆర్టిజన్స్‌ను రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ చేయాలి. ఒకే సంస్థ ఒకే సర్వీస్ రూల్స్ అమలు చేయాలి. ఈ కార్మికులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా 'పేస్కేల్' ఇవ్వాలి. అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలి. కాంట్రాక్ట్ సర్వీస్‌ను కలిపి గ్రాడ్యూటీ, సర్వీస్ వెయిటేజ్ ఇంక్రిమెంటు ఇవ్వాలి.
- ఆర్టిజన్స్ పీఎఫ్‌పై సీలింగ్ తొలగించి బేసిక్ డీఏ మొత్తానికి పీఎఫ్ షేర్ చెల్లించాలి. కార్మికులకు పాతపద్ధతి ప్రకారమే ఇంటి అద్దె అలవెన్స్ చెల్లించాలి.
- ఆర్టిజన్స్ కారుణ్య నియామకాల్లో అర్హతను బట్టి తగిన గ్రేడ్ ఉద్యోగం ఇవ్వాలి. మెడికల్‌గా అన్‌ఫిట్ ఉన్న కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి.
- అన్‌మెన్డ్ కార్మికులను ఆర్టిజన్స్‌గా గుర్తించాలి. స్కిల్డ్ వేతనం అమలు చేయాలి.
- పీస్‌రేట్ కార్మికులకు బిల్‌కలెక్టర్, స్పాట్‌బిల్లర్, ఏసీపీఎం, పీఏపీ స్టోర్ తదితర కార్మికులకు జీవోనెం 11 ప్రకారం కనీసవేతనాలు చెల్లించాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి.
- 4.12.2016 వరకు సర్వీస్‌లో ఉండి అన్ని అర్హతలువున్న కాంట్రాక్టు/ ఔట్‌సోర్సింగ్ కార్మికులను ఆర్టిజన్స్‌గా గుర్తించాలి.
- 2011 జూనియర్ లైన్‌మెన్లకు నియామక తేదీ నుంచి వేతన బకాయిలు చెల్లించాలి.
- కారుణ్య నియామకాలు పాత పద్ధతి ప్రకారం ఇవ్వాలి.
- హాట్‌లైన్లలో పని చేసే ఆర్టిజన్ కార్మికుల విద్యార్హతతో సంబంధం లేకుండా గ్రేడ్-1 వేతనాలు చెల్లించాలి. (రిస్కును దృష్టిలో ఉంచుకుని)
- 33/11 కేవీ సబ్ స్టేషన్లలో నాలుగో ఆపరేటర్‌ను పెట్టాలి.

ప్రాణాలు తీస్తున్న మల్టీపర్పస్

(మొదటిపేజీ తరువాయి)

మూడు ఆస్పత్రులకు వెళ్లారు. పరిస్థితి క్రిటికల్‌గా ఉంది హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని అక్కడి వైద్యులు చెప్పారు. ఇక లాభంలేక హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి తీసుకొచ్చారు. 'చాలా రిస్క్, మా ప్రయత్నం మేం చేస్తాం' అని ఉస్మానియా వైద్యులు కూడా చెప్పారు. అతని దేహమంతా కాలడంతో పాటు రెండు కాళ్లకూ ఇన్ఫెక్షన్ సోకింది. దీంతో ఉస్మానియా ఆస్పత్రిలో అతని కాళ్లను తీసేశారు. శరీరాన్ని బ్యాండేజ్‌తో చుట్టి చికిత్స అందించారు. రెండు రోజుల తర్వాత ఆయన ఆరోగ్యం క్రమంగా క్షీణించసాగింది. గురు వారం నుంచి ఏ ఆహారం తీసుకోలేదు. కేవలం వెంటిలేషన్ మీదనే శ్వాసతీసుకున్నాడు. చివరకు శుక్రవారం సాయంత్రం చనిపోయాడు. నాలుగు రోజులుగా ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేశ్ నాయక్‌ను పరామర్శించిన అధికారే లేడు. ఎమ్‌పీడీఓగానీ, స్తంభం ఎక్కాలని ఉసిగొల్పిన సర్పంచిగానీ, ఒకలైన్‌కు బదులు మరోలైన్‌కు ఎల్సీ ఇచ్చిన లైన్‌మెన్‌గానీ వెంకటేశ్‌ను పలుకరించిన పాపానపోలేదు. పంచాయతీ కార్మికుల సంఘాల జేఏసీ నాయకులు కలెక్టర్‌ను కలిస్తే ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డీపీఓను ఆదేశించారు. ఆస్పత్రిలో శుక్రవారం ఉదయం శ్రీవాణిని పలుకరించగా... నాలుగేండ్ల పాప, రెండేండ్ల బాబును ఎలా సాకాలనే ఆందోళన ఆమె మొహంలో కొట్టొచ్చినట్టు కనిపించింది. "రెండు రోజుల నుంచి ఏం తింటలేడు. పైపు పెట్టి ఆక్సిజన్ అందిస్తున్నరు. ఏం పనిచేయకపోయినా సరే సార్ బతికి కండ్లముందు కనిపిస్తే మాకు అదే కొండంత భరోసా. ఆ దేవుడు ఏం జేస్తడో ఏమో?" అంటూ బాధాతప్త హృదయంతో చిన్న గొంతుతో తన గోస వెళ్లబోసుకున్నది. ఏంటమ్మా? వెంట ఎవ్వరూ లేరా అని అడిగితే...'మా మరిది మొన్నటిదాకా ఉన్నడు. నిన్న మా తమ్ముడు ఒచ్చిండు...' అని చెప్పుతుండగా..ఆమె మాటల్లో ఎవరైనా రెండు, మూడు రోజులు చూసి పోతరుగానీ ఎల్లకాలం మా వెంట ఉండరుకదా అనే భావన కనిపించింది. రాష్ట్ర సర్కారు తీసుకొచ్చిన అనాలోచిత విధానం వల్ల తన భర్త ప్రాణాలను కోల్పోయింది. ఆ కుటుంబాన్ని ఆదుకుని భరోసా కల్పించాల్సిన బాధ్యత ముమ్మాటికీ రాష్ట్ర సర్కారుపై ఉంది. ఆచరణలో మన పాలకులు ఏం చేస్తారో చూడాలి.



పక్షవాతోలో చేయి తీసేసి తీవ్ర గాయాలతో మంచం మీద నుంచి లేవలేని స్థితిలో ఉన్న పంచాయతీ కార్మికుని పేరు మహేందర్. ఇతనిది సిద్దిపేట జిల్లా తొగుట మండలం బండారుపల్లి. ఉదయం ఆరున్నర సమయంలో పక్క ఊర్లో కరెంటు రావడం లేదని తీసు కెళ్లారు. లైన్ చెక్ చేయడం కోసం స్తంభం ఎక్కాడు. కరెంటు పనిపై సరిగా అవగాహన లేని మహేందర్ కరెంట్ షాక్‌కు గురయ్యి కింద పడిపోయాడు. ఇన్ఫెక్షన్ అవ్వడంతో అతని చేయి తీసేశారు. ఇప్పుడు మహేందర్ కూడా ఉస్మా నియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. 'నీవేం టెన్షన్ పడకు. నీకేం అవసరమైనా మేం చూసుకుంటాం' అని సర్పంచి మాటిచ్చారని బాధితుని వెంట ఆస్పత్రిలో ఉన్న బంధువులు చెప్పారు. ఆ మాట ఆ కుటుంబాన్ని ఆదుకుంటుందో? నీటి మీది రాతలా మారుతుందో? అనేది ముమ్ముందు చూడాలి.

ఈ ఘటనలే కాదు...చనిపోయినోళ్లు వందల్లోనే

ఈ రెండు ఘటనలు మన కండ్లకు కనిపించిన సజీవ దృశ్యాలు. ఈ మల్టీపర్పస్ విధానంతో చనిపోయినోళ్లు వందల్లోనే ఉన్నారు. రాష్ట్రంలో ట్రాక్టర్ ప్రమాదాల్లో చనిపోయిన కార్మికుల సంఖ్యా తక్కువేం కాదు. నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలం కన్నెకల్లుకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు జి.నరేశ్ వాటర్ ట్యాంకర్‌ను తీసుకెళ్తుండగా పైభాగంలో విద్యుత్ వైరు తాకి చనిపోయాడు. మిర్యాలగూడ మండలంలోని ఓ కార్మికులు కరెంట్ షాక్‌తో రెండు చేతులను కోల్పోయాడు. సూర్యాపేట జిల్లా అయిటిపాములలో చెట్లకు నీళ్లు పోసేందుకు ట్యాంకర్‌పై వెళుండగా లారీ ఢీకొట్టడంతో ట్రాక్టర్ రెండు ముక్కలై జానయ్య అనే కార్మికుడు అక్కడికక్కడే చనిపోయాడు. నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలో ఓ కార్మికుడు, సిరిసిల్ల జిల్లాలో మరో కార్మికుడు, ఇలా చాలా మంది చనిపోయారు.

మల్టీపర్పస్ అంటే...?

గతంలో గ్రామపంచాయతీల్లో మోరీలు తీసేందుకు, రోడ్లు ఊడ్చేందుకు కామాటీలు ఉండేవారు. నల్లాలు పెట్టేందుకు మరొకరు, వీధిదీపాలు పాడైతే వాటిస్థానంలో కొత్తవాటిని వేసేందుకు ఎలక్ట్రీషియన్, పంచాయతీలో బిల్లులు వసూలు చేసేందుకు బిల్ కలెక్టర్లు, కారోబార్లు ఉండేవారు. ఎవరి పని వారు చేసేవారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నూతన పంచాయతీ రాజ్ యాక్టు తీసుకొచ్చి గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని పనులనూ కార్మికులు చచ్చినట్టు చేయాలని కండీషన్ పెట్టింది. ఏ శాఖలోనూ ఇలాంటి విధానం లేదు. దీనిపై మొదటి నుంచీ విమర్శలు వస్తూనే ఉన్నాయి. లక్షలకు లక్షల జీతాలు తీసుకునే అధికారులకు లేని షరతులు రూ.8,500 జీతగాడికి ఎందుకనే ప్రశ్నలు ఉద్భవిస్తూనే ఉన్నాయి. రాష్ట్ర సర్కారు నిర్దయంతో అనుభవం లేని వాళ్లా కూడా ట్రాక్టర్లను నడపాల్సి వస్తున్నది. కరెంటు పనిపై అవగాహన లేని కార్మికులతో స్తంభాలు ఎక్కిస్తున్నారు. దీనివల్ల పంచాయతీ కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారు. మంచిగా ఉన్నప్పుడు అన్ని పనులు చేయిస్తున్న పాలకమండలి సభ్యులు ఏదైనా ప్రమాదం జరిగితే బాధిత కుటుంబానికి రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ఆ తర్వాత ఆ కుటుంబాలను పట్టించుకోవట్లేదు.ఇంటిపెద్దను కోల్పోయిన ఆ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ఎస్.కే.డే పథకం గురించి గొప్పగా చెబుతున్నా ఎక్కడా అమలు కావడం లేదు.

వేధింపులూ ఎక్కువే...తట్టుకోలేక ఆత్మహత్యలు, యత్నాలు

తుమ్మితే ఊడిపోయే ఈ ఉద్యోగంలో అడుగడుగునా వేధింపులే. అధికారులు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు చెప్పినట్టు బానిసల్లా పనిచేయాల్సిందే. లేదంటే కక్షపూరిత చర్యలకు గురికావాల్సిందే. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామంలో 'అందరి ముందు ఎందుకు తిట్టావు?' అని ప్రశ్నించిన పంచాయతీ కార్మికుడు బడె సాంసన్‌పై సర్పంచ్, అతని కుటుంబ సభ్యులు దాడి చేయడంతో చనిపోయిన విషయం తెలిసిందే. నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలో సర్పంచ్ వేధింపులు తాళలేక రావులపల్లి వెంకటయ్య అనే కార్మికుడు గడ్డిమందు తాగాడు. సకాలంలో గుర్తించి వైద్యం అందించడంతో బతికి బట్టగట్టాడు. చండూరు మండలం కస్తాల గ్రామంలో వార్డు మెంబర్ వేధింపులు తాళలేక ఓ కార్మికుడు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఇవి కనిపించే ఘటనలే. కనిపించని వేధింపులెన్నో..!

మల్టీపర్పస్‌ను రద్దు చేయాలి.. రూ.20 లక్షల ఇన్సూరెన్స్ చేయాలి

అనుభవం లేని పనులను కార్మికులతో బలవంతంగా చేయించడం దారుణం. ఈ క్రమంలోనే ప్రమాదాల్లో చనిపోతున్నారు. ఈ ఒక్కనెలలోనే నలుగురు పంచాయతీ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఇలాంటి విధానం అవసరం లేదు. తక్షణమే మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. ఎస్.కే.డే పథకం నిరుపయోగంగా మారింది. పంచాయతీ కార్మికుల పేరుతో రూ.20 లక్షల ఇన్సూరెన్స్ చేయించాలి. బాధిత కుటుంబాలకు ఇండ్లు కట్టించి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి.

పాలడుగు భాస్కర్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మోడీని గద్దెదించడమే కమ్యూనిస్టుల లక్ష్యం

ప్రజా పోరుయాత్ర ముగింపు సభలో తమ్మినేని, కూనంనేని



నవతెలంగాణ-ఖమ్మంరూరల్

మోడీని గద్దెదించడమే కమ్యూనిస్టుల లక్ష్యమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టంచేశారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిపేందుకు సీపీఐ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా పోరుయాత్ర ముగింపు సభ ఖమ్మంరూరల్ మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్‌లో శుక్రవారం సీపీఐ ఖమ్మం రూరల్ మండల కమిటీ నాయకులు దండి సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. బీజేపీని గద్దె దించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న లౌకిక శక్తులతో చేతులు కలుపుతామన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే దేశం సర్వనాశనం అవుతుందని, కులాలు, మతాల పేరిట ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ తమ పబ్బం గడుపుకోవడమే బీజేపీ ధ్యేయమని తెలిపారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పగిస్తున్న ఘనత మోడీకే దక్కుతుందన్నారు. మునుగోడులో బీజేపీని ఓడించేందుకే బీఆర్‌ఎస్‌కు మద్దతు ఇవ్వడం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో ఎర్రజెండాలు ఐక్యతగా కేసీఆర్‌తో కలిసి పని చేస్తామన్నారు. సీపీఐ(ఎం), సీపీఐ బలంగా ఉన్నచోట్ల కచ్చితంగా సీట్లు అడుగుతామని, ఇప్పటివరకు ఎటువంటి సీట్ల ఒప్పందం జరగలేద న్నారు. కష్టజీవులకు ఎదురొస్తే, అంగన్ వాడీ, ఆశా, వీఆర్ఏ, కాంట్రాక్టు లెక్చరర్లు, గ్రామ పంచాయతీ ఉద్యోగుల విషయంలో కేసీఆర్‌పైన పోరాడుతామని స్పష్టం చేశారు. కమ్యూనిస్టు పార్టీలు ఒక తల్లి బిడ్డలని, కుటుంబంలో చిన్న చిన్న పొరపొచ్చాలు ఉన్నట్లే గ్రామాల్లో ఏమైనా విభేదాలు ఉంటే సరి చేసుకోవాలని సీపీఐ, సీపీఐ(ఎం) శ్రేణులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టులకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అందులో రూరల్ మండలం నుంచే ప్రధాన పాత్ర పోషించాలని కోరారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. దేశంలో దొంగలు పడ్డారని, ఆ దొంగలకు నాయకుడు మోడీనేనని అన్నారు. దేశవ్యాప్తంగా అధిక దొంగలున్న పార్టీ బీజేపీనే అన్నారు. కొంతమంది నాయకులు అప్పటి కమ్యూనిస్టులు వేరు, ఇప్పటి కమ్యూనిస్టులు వేరని ప్రగల్భాలు పలుకుతున్నారని, కమ్యూనిస్టు పార్టీలను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని తెలిపారు. ఎక్కడ పచ్చగా ఉంటే అక్కడికి వెళ్లి మేసేవారు కమ్యూనిస్టులను విమర్శించడం సిగ్గుచేటన్నారు. పార్టీలు మారే సంస్కృతి కమ్యూనిస్టులకు లేదన్నారు. ఈ సభను ఇంత విజయవంతం చేసిన సీపీఐ శ్రేణులకు విప్లవ అభివందనాలు తెలిపారు. సందర్భంగా సీపీఐ శ్రేణులు తమ్మినేనిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, నాయకులు మహమ్మద్ మౌలానా, పుచ్చకాయల కమలాకర్ ప్రసంగించారు. సభలో సీపీఐ నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, యర్రా బాబు, సిద్దినేని కర్ణ కుమార్, సీపీఐ(ఎం) నాయకులు నంద్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్, నవీన్ రెడ్డి, భూక్య నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మే 21,22 తేదీల్లో ఆన్‌లైన్‌లో ఏఈఈ పరీక్ష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వచ్చేనెల 21,22 తేదీల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) రాతపరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నట్టు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష (సీబీఆర్టీ)తోపాటు నార్మలైజేషన్ పద్ధతిలో ఈ పరీక్షను నిర్వహిస్తామని తెలిపారు. గతేడాది సెప్టెంబర్ మూడో తేదీన 1,540 ఏఈఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను విడుదల చేశామని పేర్కొన్నారు. జనవరి 22న నిర్వహించిన ఓఎంఆర్ ఆధారిత పరీక్షను రద్దు చేశామని తెలిపారు. వచ్చేనెల 21న ఓఎంఆర్ పద్ధతిలోనే మళ్లీ రాతపరీక్ష నిర్వహిస్తామంటూ గతనెల 29న ప్రకటించామని గుర్తు చేశారు. దీన్ని పరిశీలించిన కమిషన్ ఓఎంఆర్ పద్ధతిలో కాకుండా సీబీఆర్టీ పద్ధతిలోనే పరీక్షను నిర్వహించాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. 44,352 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ), రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డుకి వర్తింపచేసే నార్మలైజేషన్ ప్రక్రియను పాటించాలంటూ నిపుణుల కమిటీ సూచన మేరకు దాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. అందుకు సంబంధించిన నమూనాను ప్రకటించామని పేర్కొన్నారు.

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ మాజీ సభ్యులు మదన్ ఘోష్ కన్నుమూత

- పొలిట్‌బ్యూరో సంతాపం

న్యూఢిల్లీ : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ మాజీ సభ్యులు మదన్ ఘోష్ శుక్రవారం ఉదయం పశ్చిమ బెంగాల్‌లోని బుర్ద్వాన్ టౌన్‌లో తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఆయన వయస్సు 81 ఏళ్లు. మదన్ ఘోష్ మృతి పట్ల సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసింది. 1959లో అవిభక్త కమ్యూనిస్ట్ పార్టీలో మదన్ ఘోష్ సభ్యుడిగా చేరారు. 1960, 1970 దశకాల్లో పశ్చిమ బెంగాల్‌లో సెమీ-ఫాసిస్ట్ శక్తులు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నప్పుడు, రెండున్నరేండ్లపాటు అజ్ఞాతంలో ఉండి కూడా పార్టీ వైపునకు ప్రజలను సమీకరించడంలో మదన్ ఘోష్ చాలా చురుకుగా పనిచేశారు. 1992లో పార్టీ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ సభ్యులుగానూ, 2002లో రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగానూ ఎన్నికయ్యారు. 2008లో కోయిం బత్తూర్‌లో జరిగిన పార్టీ కాంగ్రెస్‌లో కేంద్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. వ్యవసాయ ఉద్యమంలోనూ మదన్ ఘోష్ నాయకుడిగా ఉన్నారు. ఈ ఉద్యమం దేశ వ్యాప్తంగా విస్తరించడంలో కీలక పాత్ర పోషించారు. పిబికెఎస్ రాష్ట్ర అధ్యక్షులుగానూ, ఎఐకెఎస్ ఉపాధ్యక్షులుగానూ పనిచేశారు. అలాగే బుర్ద్వాన్ జిల్లా పరిషద్ సభాదిపతిగా కొంతకాలం సేవలు అందించారు. నిబద్ధత కలిగిన మార్క్సిస్ట్-లెనినిస్ట్‌గా మదన్ ఘోష్ ప్రసిద్ధి చెందారు. వినయం, ఎదిగినా ఒదిగి ఉండే వ్యక్తిత్వం కలిగిఉండేవారు. మదన్ ఘోష్ భార్య, కుటుంబ సభ్యులకు పొలిట్ బ్యూరో హృదయపూర్వక సానుభూతిని తెలియచేసింది.

జమ్మూ ఉగ్రదాడిని ఖండించిన సీపీఐ(ఎం)

జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరి సెక్టార్‌లో భింబర్ గాలి- పూంచ్ మధ్యలో సైన్యం వాహనంపై జరిగిన ఉగ్రదాడిని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. ఈ దాడిలో ఐదుగురు జవాన్లు తమ ప్రాణాలు కోల్పో యారు. అన్ని రకాల ఉగ్రవాదంపై మన పోరాటంలో రాజీ ఉండ కూడదని పొలిట్ బ్యూరో స్పష్టం చేసింది.

నాకు రక్షణ కల్పించండి

- ప్రభుత్వానికి సంతోష్‌కుమార్ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తనపై కొంత మంది అనుమానిత వ్యక్తులు దాడికి కుట్ర చేస్తున్నారని తెలంగాణ స్కూళ్లు, సాంకేతిక కాలేజీల ఉద్యోగుల సంఘం (టీఎస్‌టీసీఈఏ) అధ్యక్షులు అయినేని సంతోష్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాంటి వారితో తనకు ప్రాణహాని ఉన్నందున రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ప్రజా సంక్షేమం కోసం, అధ్యాపకుల హక్కుల సాధన కోసం తాను పోరాడుతున్నానని పేర్కొన్నారు.

అందులో కొంతమంది అనుమానిత వ్యక్తులు గత కొన్ని రోజులుగా తనను వాహనాలతో వెంబడిస్తూ, తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తాను ఉండే ఇంటి చుట్టూ రెక్కీ నిర్వహిస్తున్నారని తెలిపారు. తనకు ప్రాణహాని పొంచి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు.



శత్రువుల శాపనార్థాల మధ్య — ప్రపంచ గమనం

అప్రతిహతంగా సాగుతున్న చైనా ఆర్థిక వ్యవస్థ

నెల్లూరు నరసింహారావు



చైనా స్థూల జాతీయోత్పత్తిపై ఈ వారంలో ప్రచురింపబడిన సమాచారం ప్రకారం చైనా ఆర్థిక వ్యవస్థ 2023 మొదటి త్రైమాసికంలో అందరి అంచనాలను అధిగమించి 4.5శాతం వృద్ధిని సాధించింది. రిటైల్ అమ్మకాల్లో 7.4 శాతం వృద్ధి రేటు ఉంటుందని అంచనా వేస్తే అది 10.6శాతానికి పెరిగింది. చైనాను మూడు సంవత్సరాలపాటు కోవిడ్ కుంగదీసిన తరువాత సాధించిన ప్రగతి ఇది. ఈ వార్తను చూసిన తరువాత ఆర్థికవేత్తలు, బ్యాంకులు, సంస్థలు వర్తమాన సంవత్సరానికి మరింత ఆశాజనకమైన అంచనాలను చైనా సాధిస్తుందని భావిస్తున్నారు. కోవిడ్‌ని నియంత్రించటానికి చైనా తీసుకున్న తీవ్ర చర్యలవల్ల కలిగిన దుష్ఫలితాల నుంచి తేరుకుని చైనా 6శాతాన్ని మించి వృద్ధిని సాధించే అవకాశముంది. అత్యంత ప్రతికూల పరిస్థితుల మధ్య చైనా ఆర్థిక వ్యవస్థ అన్ని అంచనాలనూ మించి ముందుకు దూసుకుపోతోంది. చైనా అద్భుతమైన వృద్ధికి, దాని ఉత్థానానికి, దాని భోగభాగ్యాలకు కాలం చెల్లిందని గత రెండు సంవత్సరాలుగా రాసిన వ్యాసాలు ఒక వెల్లువలా మీడియాను ముంచెత్తాయి. అమెరికన్ ఎంటర్‌ప్రైస్ ఇన్స్టిట్యూట్ అనే నయామితవాద థింక్ టాంక్ "ముగిసిన చైనా అద్భుత ఆర్థిక ప్రగతి" అనే వ్యాసాన్ని 2022 నవంబర్‌లో ప్రచురించింది. ఇలాంటి విషాద అంచనాల పట్టిక చాలా పొడవుగా ఉంది.

అంతకు ఒక సంవత్సరం ముందు ప్రముఖ ఫోర్బ్స్ మాగజైన్ "ముగుస్తున్న చైనా అద్భుత ఆర్థిక ప్రగతి" అనే పతాక శీర్షికతో ఇలానే అంచనావేసింది. "వేగవంతమైన చైనా వృద్ధికి కాలం చెల్లనుంది" అని అల్ జజీరా కూడా రాసింది. ఇటువంటి అంచనాలు, శీర్షికలతో లోవీ ఇన్స్టిట్యూట్, ఫారిన్ అఫైర్స్ మ్యాగజైన్ వంటి అనేక ప్రచురణ సంస్థలు వ్యాసాలను ప్రచురించాయి. కేవలం ఒక నెల క్రితం న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన ఒక వ్యాసానికి ఈ శీర్షిక పెట్టింది: "చైనా ప్రగతి పశ్చిమ దేశాలతో సంబంధాలపైన ఆధారపడింది. ఈ సంబంధాలను జిన్‌పింగ్ బలహీన పరుస్తున్నాడు". కోవిడ్ నియంత్రణకు చైనా అవలంబించిన జీరో కోవిడ్ విధానం చైనా వృద్ధికి, అభివృద్ధికి చావుగంట గా మారుతుందని, తత్ఫలితంగా చైనా అమెరికాను ఎన్నడూ అధిగమించజాలదని పశ్చిమ దేశాల మీడియాలో కథనాలు వెల్లువై నిరంతరం ప్రవహిస్తూనే ఉన్నాయి. చైనా జనాభాలో వయసు మీరు తున్న వారి శాతంలో పెరుగుదల, శిశు జననాల రేటు పడిపోవటంవంటి కారణాలచేత ఆ దేశానికి అంతర్జాతీయంగా పోటీపడే శక్తి బలహీన పడుతుందని, అందువల్ల దీర్ఘకాలంలో వృద్ధి కుంటు పడుతుందని సాగే వాదనలు ఈ వ్యాసాలలో కనపడతాయి. అయితే ఈ వ్యాఖ్యాతలు పట్టించుకోని విషయం ఏమంటే తన ఆర్థిక వ్యవస్థను మేనేజ్ చేసుకోగలిగిన సామర్థ్యం పశ్చిమ దేశాలకంటే చైనాకే ఎక్కువగా ఉంది. ఉదాహరణకు ఎంతటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రోజక్టునైనా అతి తక్కువ సమయంలో పూర్తిచేయగల సామర్థ్యం చైనా స్వంతం. వృద్ధి సాధించటానికి ఉపయోగపడే పరిశ్రమలకు పెద్ద ఎత్తున పెట్టుబడులను సమకూర్చి ప్రోత్సహించగలగటం చైనా వ్యవస్థకున్న ప్రత్యేకత. వీటన్నింటికీ అనుబంధంగా అపారమైన చైనీస్ అంతర్గత మార్కెట్ విపరీతమైన వేగంతో విస్తృతమౌతోంది.

చైనా ప్రగతి అంతం అవుతుందని ఇలా అనేక సంస్థలు, ప్రచురణలు వేసిన అంచనాలు, పుంకాను పుంకంగా రాసిన రాతలు ఎందుకు ఇలా తలకిందులవుతున్నాయి? ఈ సంవత్సరం ఉంటేగింటే 1శాతం కూడా వృద్ధి రేటులేని అమెరికా ఆర్థిక వ్యవస్థ గురించి ఇవే సంస్థలు పరిస్థితి ఆశాజనకంగా ఉందంటూ ఎందుకు ఊదరగొడుతుంటాయి? చైనా గురించి రాసేటప్పుడు వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా భావజాలపరమైన, తమ రాజకీయ లక్ష్యాలకు అనుగుణంగా చైనా ఆర్థిక, రాజకీయ వ్యవస్థలు పతనంవైపు పరుగులు తీస్తున్నాయంటూ అమెరికా, దాని కూటమి దేశాల మీడియా మహాకథనాలను వండివారుస్తుంటాయి.

నేటి ప్రపంచంలో చైనా అప్రతిహత ఆర్థిక ప్రగతి కొందరికి మరింత భయాందోళనలు కలిగించే విషయంగా మారింది. ఎందుకంటే అమెరికాతో పాటు పశ్చిమ ఐరోపా దేశాలు ప్రవచిస్తున్న భావజాలం చైనా నమూనా, సోషలిస్టు భావజాలం ముందు వీగిపోతున్నదన్న భావన ఈ దేశాలలో ఉన్నది. మానవాళి దశను, దిశను నిర్ణయించే సంస్కృతి పశ్చిమ దేశాల సొత్తు అని, మిగిలిన ఆలోచనా స్రవంతులన్నీ తప్పుడుతడకలనే భావన అమెరికా నాయకత్వంలోని పశ్చిమ దేశాలకు ఉంది. మానవ చరిత్ర పరస్పర వ్యతిరేక శక్తుల ఘర్షణలతో నిరంతరం ముందుకు సాగుతూనే వుంటుందనే హెగెల్ గతి తర్కానికి, మార్క్స్ గతితార్కిక భౌతికవాదానికి ప్రతిగా ఫ్రాన్సిస్ ఫుకుయామా "చరిత్ర ముగిసింది" అనే వ్యాసాన్ని 1989లో ప్రచురించాడు. చారిత్రక పరిణామ క్రమంలో అంతిమంగా లిబరల్ ప్రజాస్వామ్యం విజేతగా నిలిచిందని, అదే అన్ని దేశాలకు ప్రభుత్వ రూపంగా ఉంటుందని ఫుకుయామా సూత్రీకరించాడు. అయితే వైరుధ్యభరితమూ, నిత్య సంక్షుభితమూ అయిన పెట్టుబడిదారీ వ్యవస్థ పునాధిగావున్న లిబరల్ ప్రజాస్వామ్యం సార్వజనీనమైన అంతిమ రాజకీయ వ్యవస్థగా మనజాలదని మనకు చరిత్ర నిరంతరం గుర్తుచేస్తూనే ఉంది. ఉక్రెయిన్ యుద్ధ ప్రభావంతో రష్యా డాలర్ నిధులను కైవసం చేసుకుని, ఆ దేశంపైన పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షలు ప్రపంచ దేశాలను మేల్కొలిపాయి. అమెరికా తనకు నచ్చని ఏ దేశంపైనైనా ఇటువంటి చర్యలు చేపట్టే వీలుంటుంది గనుక డాలర్లలో నిధులను ఉంచుకోవటం తమ ఆర్థిక భద్రతకు విఘాతమని వివిధ దేశాలు భావిస్తున్నాయి. తత్ఫలితంగా ద్వైపాక్షిక వాణిజ్యంలో అనేక దేశాలు స్థానిక కరెన్సీలను పరస్పరం ఆమోదిం చుకుంటున్నాయి. రష్యాలాంటి కొన్ని దేశాలు చైనీస్ యువాన్‌లో కూడా తమ వాణిజ్యాన్ని కొనసాగి స్తున్నాయి. ఆవిధంగా ఏర్పడిన బహుళ ధృవ ప్రపంచం దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొంది స్తోంది. చైనాకు రష్యా ప్రధాన వాణిజ్య భాగస్వామి అయింది. రష్యా సహజ వనరులు, చైనా పారిశ్రామిక ఉత్పత్తులు పరస్పరం లాభసాటిగా మారాయి. చైనా, రష్యా భాగస్వామ్యం ఆ దేశాల ఆర్థిక వ్యవస్థలు సంక్షోభాలను అధిగమిం చటానికి, ఆర్థికంగా, సాంకేతికంగా ఎదగటానికి సానుకూల అవకాశాలను అందిస్తుంది. ఈ రెండు దేశాల భాగస్వామ్యం ఇప్పటికే పశ్చిమ దేశాలకు సవా లుగా మారింది. రష్యా సహజ వనరులు లేకపోతే పశ్చిమ దేశాలలో సరుకుల ఉత్పత్తి వ్యయం పెరిగి అంతర్జాతీయ వాణిజ్యంలో చైనాతో పోటీకి నిలువ లేవు. తమ ప్రయోజనాలను పట్టించుకోకుండా అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నందుకు పశ్చిమ దేశాలు చెల్లిస్తున్న మూల్యం ఇది.ఒక ప్రత్యామ్నాయ రాజకీయ, ఆర్థిక వ్యవస్థగా చైనా తన లోపాలను సవరించుకుంటూ మరింత సమన్వయంతో అసమానతలను అధిగమిస్తూ మరింతగా ముందుకు సాగిపోయే దిశలో చైనా పయని స్తోంది.



క్లిక్...క్లిక్... : పిప్పల వెంకటేష్

నోటీసులకు భయపడేది లేదు

- నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు వెంకటేష్



నవతెలంగాణ- బంజారాహిల్స్

ఆస్పత్రి యాజమాన్యం నోటీసులకు భయపడేది లేదని నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్ అన్నారు. పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రి ఆవరణలో 1200 మంది కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న "వన్ అవర్ డెమోన్‌స్ట్రేషన్" కార్యక్రమం శుక్రవారం 5వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడారు. నిమ్స్ యాజమాన్యం గతంలో కార్మికులకు చేసిన వాగ్దానం ప్రకారం వేతనాన్ని రూ.21000కు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. తాము చేస్తున్న పోరాటాన్ని అణచి వేయడానికి బెదిరింపులకు పాల్పడుతున్నదన్నారు. నిమ్స్ హాస్పటల్ ఎస్మా పరిధిలో ఉందని చెప్పి నోటీసులు ఇప్పించి కార్మికులను భయభ్రాంతులకు గురి చేయాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. నిమ్స్ యాజమాన్య తాటాకు చప్పుళ్ళకు ఎవరూ భయపడరన్నారు. సమస్యను జటిలం చేయకుండా సామరస్య పూర్వకంగా పరిష్కారించాలని కోరారు. నిమ్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను సీనియార్టీ ప్రకారం పర్మినెంట్ చేయాలని, రిటైరైన కార్మికులకు ఉచితంగా వైద్యం చేయాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని, మెట్రో బస్‌పాస్ ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ పరిశ్రమల కనీస వేతనాల జీవో 73 వెంటనే సవరించి కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని కోరారు. ఈ మధ్యకాలంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా ప్రభుత్వం జీవోలు సవరించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహ, నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కారించాలని లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సీఎం కప్ టోర్నీకి ఏర్పాట్లు

- క్రీడల శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

వచ్చే నెల 15 నుంచి 31 వరకు సీఎం కప్ పేరిట క్రీడలను అన్ని జిల్లాల్లో నిర్వహించాలని క్రీడల శాఖ ముఖ్య కార్యదర్శి ఎమ్‌డీ సందీప్ కుమార్ సుల్తానియా ఆదేశించారు. జూన్2న విజేతలకు బహుమతులు అందజేయనున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో క్రీడాప్రాధికార సంస్థ డిప్యూటీ డైరెక్టర్లు, స్టేడియాల అడ్మినేస్ట్రేటర్లు, ఇతర అధికారులతో ఆయన సమావేశమయ్యారు. రాష్ట్ర క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు వీలుగా ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని తెలిపారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలుగులోకి తేవడానికి సీఎం కప్ క్రీడలు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

బండికి లభించని ఊరట..

పేపర్ లీకేజీ కేసులో స్టేకు హైకోర్టు నో

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తనపై నమోదు చేసిన కేసును కొట్టి వేయాలంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ దాఖలు చేసిన పిటిషన్‌లో మధ్యంతర స్టే ఆదేశాల జారీకి హైకోర్టు నిరాకరించింది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి, కమలాపూర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడికి నోటీసులు జారీ చేసింది. సంజయ్‌పై కఠిన చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలన్న ఆయన తరపు లాయర్ వినతిని కోర్టు తోసిపుచ్చింది. ఆ మేరకు ఉత్తర్వులు ఇవ్వాలన్న అభ్యర్థనను కూడా తిరస్కరించింది. ప్రతివాదుల వాదనల తర్వాతే తగిన ఉత్తర్వులు ఇస్తామని స్పష్టం చేసింది. పదో తరగతి హిందీ ప్రశ్నా పత్రం లీకేజీ కేసు దర్యాప్తుపై స్టే విధించాలంటూ బండి వేసిన పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ శుక్రవారం విచారించారు. బండి తరఫున సీనియర్ న్యాయవాది ఎల్.రవి చందర్ వాదనలు వినిపించారు. సంజయ్‌పై ఎలాంటి బలవంతపు చర్యలు చేపట్టకుండా, పోలీసులు కఠిన చర్యలు తీసుకోకుండా ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఎగ్జామినేషన్ సెంటర్ నుంచి పేపర్లు బయటకు వెళ్లకుండా ప్రధానోపాధ్యాయుడు చర్యలు తీసుకోలేదని తెలిపారు. పిటిషనర్‌పై ఫిర్యాదు



చేయడానికే ఆయన ఎంతో ఆసక్తిని కనబరిచారని చెప్పారు. 41ఏ సీఆర్‌పీసీ కింద నోటీసులు కూడా జారీ చేయకుండా అరెస్టు చేయడం సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌కు వ్యతిరేకమని తెలిపారు. ఇది సుప్రీం కోర్టు ఆదేశాలను ఉల్లంఘించటమేనని చెప్పారు. పభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ స్పందిస్తూ... బండి సంజయ్ ఈ కేసులో ఇతర నిందితులతో కలిసి కుట్ర చేశారని వాదించారు. ఆయన ఫోన్ నుంచి నిందితులకు వాట్సాప్ సందేశాలను పంపారని వివరించారు. బండి అరెస్టు తర్వాత ప్రశ్నపత్రాల లీకేజీ ఆగిపోయిందని గుర్తు చేశారు. ఆయన ఉద్దేశపూర్వకంగానే పేపర్ లీకేజీని ప్రేరేపించారని చెప్పారు.

ఇలాంటి వాటిని ప్రోత్సహించడం చట్ట ప్రకారం తీవ్ర నేరమని అన్నారు. ఇప్పటికీ బండి తన సెల్‌ఫోన్‌ను దర్యాప్తు నిమిత్తం పోలీసులకు ఇవ్వలేదని తెలిపారు. ఈ క్రమంలో ఆయనకు ఏ విధమైన మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దన్న ఏజీ వాదనను హైకోర్టు ఆమోదించింది. ప్రతి వాదులు కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను జూన్ 16కు వాయిదా వేసింది.

షర్మిల నిరాహారదీక్షకు అనుమతి...

పేపర్ లీకేజీలకు నిరసనగా ఇందిరాపార్క్ వద్ద నిరాహారదీక్ష చేసేందుకు వీలుగా వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డికి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి అనుమతినిచ్చారు. ఆమె చేపట్టబోయే నిరాహారదీక్షకు అనుమతి ఇవ్వాలని పోలీసులను ఆదేశించారు. అయితే దీక్ష సందర్భంగా నిర్వహించే సభలో 500 కంటే ఎక్కువ మంది పాల్గొనకూడదనీ, రెచ్చగొట్టేలా, కించపరిచేలా ప్రసంగాలు చేయకూడదని సూచించింది. 48 గంటల్లోగా సంబంధిత పోలీసులకు దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తూ షర్మిలకు షరతులు విధించారు. ఈనెల 17న దీక్ష చేసేందుకు దరఖాస్తు చేసుకుంటే పోలీసులు అనుమతి ఇవ్వలేదంటూ షర్మిల దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం విచారించిన న్యాయమూర్తి పలు షరతులతో ఆమె నిరాహారదీక్షకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

బీఆర్ఎస్ నుంచి డబ్బు తీసుకున్నట్టు నిరూపిస్తావా?

- ఈటలకు రేవంత్ సవాల్
- మునుగోడు ఎన్నికలకు తమ పార్టీ నేతలే ఆర్థిక సాయం

నవతెలంగాణబ్యూరో–హైదరాబాద్

మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ నుంచి రేవంత్‌రెడ్డి రూ 25 కోట్లు తాను తీసుకున్నట్టు బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన ఆరోపణలను టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ తిప్పికొట్టారు. బీఆర్ఎస్ నుంచిగానీ, కేసీఆర్ నుంచిగానీ డబ్బు తీసుకున్నట్టు నిరుపిస్తావా? అని సవాల్ విసిరారు. ఈటల రాజేందర్ రాజకీయంగా దిగజారి మాట్లాడు తున్నారని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో రేవంత్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఒక్క రూపాయి కూడా బీఆర్ఎస్ నుంచి గానీ, కేసీఆర్ నుంచి సాయం పొందలేదని స్పష్టం చేశారు. మునుగోడు ఎన్నికల్లో ఖర్చు పెట్టిన ప్రతీ రూపాయి తమ కార్య కర్తలు ఇచ్చిన చందాలని అన్నారు. కాంగ్రెస్‌లోని బలహీన వర్గాల నాయకులే మునుగోడు ఎన్నికలకు ఆర్థిక సాయం చేశారని తెలిపారు. వారి శ్రమను, ఆర్థిక సాయాన్ని అవమానించేలా ఈటల మాట్లాడటం సమంజసం కాదన్నారు. బీజేపీ నేతలు భాగ్యలక్ష్మి అమ్మవారిని నమ్ముతారనీ, శనివారం సాయంత్రం 6 గంటలకు వాళ్లు నమ్మే భాగ్యలక్ష్మి టెంపుల్‌లో దేవుడిపై ఇదే విషయాన్ని ఒట్టేసి చెబు తానని సవాల్ చేశారు. తనపై చేసిన ఆరోపణలను ఈటల నిరూపిం చేందుకు సిద్ధమా? అని ఈటలను ప్రశ్నించారు.' భాగ్యలక్ష్మి దేవుడిపై నమ్మకం లేకుంటే.. ఏ ఆలయంలో నైనా తడి బట్టలతో ప్రమాణానికి తాను సిద్ధం' అని రేవంత్ రెడ్డి ఈటెల రాజేందర్‌కు సవాల్ విసిరారు. బీజేపీలో చేరిన తర్వాత వ్యక్తిత్వం కోల్పోయి మాట్లాడుతున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లు రవి ఒక ప్రకటనలో విమర్శించారు. ఆ పార్టీలో ఆయనకు విలువ లేకుండా పోవడంతో మతిస్థితం కోల్పోయి పిచ్చిలేసి ఏదేదో మాట్లా డుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈటలకు ధైర్యం ఉంటే కాంగ్రెస్‌పై చేసిన ఆరోపణలను నిరూపించాలని కోరారు. లేకపోతే తాను తప్పుడు ఆరోపణలు చేశానంటూ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించండి

- రెగ్యులర్ లెక్చరర్ల బదిలీలు చేపట్టాలి
- మంత్రులు హరీశ్‌రావు, సబితకు టిప్స్, టీఎస్‌జీసీసీఎల్‌ఏ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి (టిప్స్), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాలేజీల కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం (టీఎస్‌జీసీసీఎల్‌ఏ–475) డిమాండ్ చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, రెగ్యులర్ లెక్చరర్ల బదిలీలు చేపట్టాలని కోరాయి. ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు, విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డితోపాటు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో టిప్స్ కన్వీనర్ మాచర్ల రామకృష్ణగౌడ్, సమన్వయకర్త మైలారం జంగయ్య, టీఎస్‌జీసీసీఎల్‌ఏ అధ్యక్షులు జి రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ కలిసి వినతిపత్రం సమర్పించారు. చాలా రోజుల నుంచి పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్టు అధ్యాపకుల క్రమబద్ధీకరణ ప్రక్రియ గురించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా ఉత్తర్వులు వచ్చేటట్టు చూడాలని కోరారు. అదేవిధంగా గత ఐదేండ్లుగా రెగ్యులర్ అధ్యాపకులు, ప్రిన్సిపాళ్ల బదిలీల్లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బదిలీలు జరిగేటట్టు చర్యలు తీసుకోవాలని పేర్కొ న్నారు. ఈ అంశాల పట్ల మంత్రు లు సానుకూలంగా స్పందిం చారని తెలిపారు. సీఎం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కార మయ్యేలా కృషి చేస్తామన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జీసీసీఎల్‌ఏ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మనోహర్, సైదులు, ముడి శేఖర్, సంగీత తదితరులు పాల్గొన్నారు

ఓయూ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి

ఇండో పసిఫిక్ అధ్యయన కేంద్రం ప్రారంభం

- ఇండో– పసిఫిక్ తీర ప్రాంత దేశాలతో సత్సంబంధాలు అవసరం : రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్
- యుద్ధాలు సమస్యలు పరిష్కరించలేవు.. : కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ఓఎస్డీ, అంబాసిడర్ రాజశేఖర్



నవ తెలంగాణ- ఓయూ

"సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో మైలురాళ్లను అధిగమించిన ఓయూ కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా ఇండో పసిఫిక్ అధ్యయన కేంద్రం చేరింది. సామాజిక శాస్త్రాలు మొదలు.. శాస్త్ర సాంకేతిక రంగాలు, విదేశీ భాషల వరకు విద్యా బోధనలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని" రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. ప్రపంచ స్థాయి సామాజిక, ఆర్థిక, సమకాలీన స్థితిగతులపై అధ్యయనం చేసే ఉద్దేశంతో ఏర్పాటు చేస్తున్న ఇండో–పసిఫిక్ అధ్యయన కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విస్తారమైన ఇండియన్ - పసిఫిక్ మహా సముద్ర తీర దేశాల మధ్య సత్సంబంధాలపై విస్తృత అధ్యయనం జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుత సమాజంలో సేల్స్ మెన్ నుంచి అంబాసిడర్ దాకా అంతర్జాతీయ వ్యవహారాలపై కనీస అవగాహన తప్పనిసరిగా మారిందని వ్యాఖ్యానించారు. ఇండో పసిఫిక్ తీర ప్రాంత దేశాలతో సత్సంబంధాలు, రాజకీయ, చారిత్రక, సాంస్కృతిక మైత్రి అవసరమని, అప్పుడే అభివృద్ధిని కొత్త పుంతలు తొక్కించొచ్చని తెలిపారు. త్వరలోనే హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రపంచ వ్యూహాత్మక కేంద్రంగా మారనుందన్నారు. తూర్పు, పశ్చిమ దేశాలకు మధ్య వారధి అవుతుందని వివరించారు. అందుకే లోతైన, నాణ్యమైన పరిశోధనల ద్వారా ఇండో పసిఫిక్ సంబంధాలను బలోపేతం చేసుకోవచ్చన్నారు. ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ తర్వాత ఇండో పసిఫిక్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం దేశంలో రెండో కేంద్రంగా నిలిచిందని చెప్పారు. ఓయూ ఇప్పుడిప్పుడే తిరిగి పునర్వైభవం దిశగా అడుగులు వేస్తోందన్న ఆయన నూతన అధ్యయన కేంద్రాలు ప్రపంచ గుర్తింపు తెస్తాయనటంలో సందేహం లేదన్నారు.

ఇండో పసిఫిక్ కేంద్రం ప్రారంభించే చారిత్రక కార్యక్రమానికి హాజరు కావటం ఆనందంగా ఉందని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ఓఎస్డీ, అంబాసిడర్ రాజశేఖర్ అన్నారు. దేశ అభివృద్ధిలో విదేశీ వ్యవహారాలు ఎంతో ముఖ్యమని చెప్పారు. మూడు శతాబ్దాలుగా యూరప్, అమెరికా దేశాల పరిణామక్రమాన్ని వివరించిన ఆయన అభివృద్ధి చెందుతున్న దేశాలన్నీ పసిఫిక్ మహా సముద్రం తీర ప్రాంత దేశాలేనని తెలిపారు. అందుకే ఇండో పసిఫిక్ అధ్యయన కేంద్రానికి ప్రాముఖ్యత ఉందని వెల్లడించారు. యుద్ధాలు సమస్యలు పరిష్కరించలేవనే విషయాన్ని సమకాలీన పరిస్థితులను బట్టి అర్థం చేసుకోవచ్చని, వైరుధ్యాలను వదిలి సత్సంబంధాల దిశగా అభివృద్ధి పంథాను ఎంచుకోవాలని అన్నారు. ఉస్మానియా ప్రారంభించిన ఇండో పసిఫిక్ అధ్యయన కేంద్రానికి కేంద్ర ప్రభుత్వ విదేశీ వ్యవహారాల శాఖ అవసరమైన తోడ్పాటు అందించేందుకు సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. నాణ్యమైన పరిశోధనల ద్వారా ఓయూని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

మాజీ ప్రధాని పివి.నరసింహ్మారావు లుక్ ఈస్ట్ పాలసీ ద్వారా భారత్‌కు ఎంతో మేలు కలిగిందని, ప్రస్తుతం భారత్ అభివృద్ధి దిశగా సాగటానికి ఆయన తీసుకున్న విధాన నిర్ణయాలే కారణమని ఓయూ వీసీ ప్రొ.రవీందర్ అన్నారు. గతంలో ఓయూలో ఓషియన్ స్టడీస్ కేంద్రం ఉండేదని, నిధుల నిలుపుదల కారణంగా అది మూతపడిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇండో పసిఫిక్ అధ్యయన కేంద్రం ప్రారంభించటం ద్వారా తిరిగి ఉస్మానియా తన వైభవాన్ని నిలబెట్టుకుంటుందని చెప్పారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక మార్పు, విదేశాంగ విధానం, భద్రత, పర్యావరణ, వాతావరణ మార్పులు సహా వివిధ అంశాలపై అన్వేషణలో భాగంగా ఆయా రంగాలకు చెందిన నిష్ణాతులు, నిపుణులు, విధానకర్తలు, విద్యార్థులు, పరిశోధకులకు ఈ కేంద్రం వేదికగా నిలుస్తుందని వివరించారు.

శాసనమండలి సభ్యులు సురభి వాణీదేవి మాట్లాడుతూ.. నాటి ప్రధాని పీవి నరసింహ్మారావు ఆసియా– పసిఫిక్ దేశాల సంబంధాలను బలోపేతం చేయటానికి ఎంతగానో కృషి చేశారని చెప్పారు. దేశాల మధ్య సత్సంబంధాల ద్వారానే ప్రపంచ శాంతి సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు. ఉస్మానియాలో ప్రారంభించిన ఇండో పసిఫిక్ కేంద్రానికి మంచి భవిష్యత్తు ఉందని ఉన్నత విద్యా మండలి చైర్మెన్ ప్రొ. ఆర్. లింబాద్రి అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. పి.లక్ష్మీనారాయణ, ఇండో పసిఫిక్ అధ్యయన కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ జె.ఎల్.ఎస్ రావు, ప్రజాసంబంధాల అధికారి ప్రొఫెసర్ ప్యాట్రిక్ ప్రిన్సిపాల్స్, ఆయా విభాగాల డైరెక్టర్లు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

సంపాదకీయం

"నేరం" విడుదల!



"న్యాయం గెలుస్తుందన్న మాట నిజమే గానీ గెలిచేదంతా న్యాయం కాదు" అంటాడు శ్రీశ్రీ. ఇప్పుడు గుజరాత్‌లో జరుగుతున్న వరుస పరిణామాలు శ్రీశ్రీ మాటల్లోని సారాన్ని, సత్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. గుజరాత్ మతకలహాల్లో బిల్కిస్ బానో ఉదంతంలో కిరాతకానికి పాల్పడి శిక్ష అనుభవిస్తున్న దోషులందరినీ క్షమాభిక్ష పేరుతో

"రా.. ధర్మయుద్ధం చేద్దాం రా...
నాకు నైతికత ఉంది కానీ అధికారం లేదు...
నీకు అధికారం ఉంది కానీ నైతికత లేదు....
నువ్వు నా పుర్రె పగులగొట్టొచ్చు... నేను పోరాడుతాను
నువ్వు నా ఎముకలు విరగ్గొట్టొచ్చు... నేను పోరాడుతాను
తుది శ్వాస విడిచేదాకా సత్యం అండతో నేను పోరాడుతాను
నీ అబద్ధాల కోట బద్దలు కొట్టేదాకా నేను పోరాడుతాను" అంటున్నారు.
ఆ స్ఫూర్తే కావాలిప్పుడీ దేశానికి. అప్పుడే న్యాయానికి రక్షణ.

విడుదల చేసింది గుజరాత్ ప్రభుత్వం. దీనిపై వెల్లువెత్తిన విమర్శలూ నిరసనలూ ఇంకా సమసిపోనేలేదు. అత్యున్నత న్యాయస్థానం సైతం ఈ విషయమై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తోంది. ఒకవైపు పౌర సమాజంలో, మరోవైపు న్యాయస్థానంలో ఈ వివాదం కొనసాగుతుండగానే నరోదాగామ్‌లో జరిగిన మరో ఘాతుకంలో కూడా దోషులకు తాజాగా క్లీన్‌చిట్ లభించింది. ఈ కేసుతో పాటు 97మందిని ఊచకోత కోసిన నరోడా పాటియా కేసులోనూ దోషిగా తేలి, 28ఏండ్ల జైలుశిక్ష విధించబడిన నాటి గుజరాత్ మంత్రి మాయకొద్నానీతో సహా మరో 68 మందిని అహ్మదాబాద్ ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. బీజేపీ అగ్రనేత అమిత్‌షా కోర్టుకు హాజరై దోషులకు అనుకూలంగా సాక్ష్యమిచ్చారు.

ఈ రెండు ఉదాంతాలూ 2002లో గుజరాత్‌లో చెలరేగిన మత కలహాలలో భాగాలే. అయితే, మొదటి ఉదంతంలో 11మంది దోషుల విడుదలపై గుజరాత్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న సుప్రీంకోర్టు తీర్పు న్యాయవ్యవస్థపై నమ్మకం కలిగిస్తుండగా, రెండవ ఉదంతంలో అహ్మదాబాద్ కోర్టు తీర్పు ఆ నమ్మకాన్ని వమ్ము చేస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కసారి రెండు దశాబ్దాల వెనక్కి వెళ్తే... భారతీయ సహజీవన స్ఫూర్తికే విఘాతం కలిగించిన మానని గాయంగా ఈ మారణ హోమం మనలను వేదనకు గురిచేస్తుంది. రెండు మూడు నెలల పాటు గుజరాత్‌ను అట్టుడికించిన ఈ అరాచక పర్వంలో అధికారిక లెక్కల ప్రకారమే పదకొండు వందల మందికి పైగా హత్య కావించబడ్డారని నానావతి కమిషన్ స్పష్టం చేసింది. కన్సర్న్‌డ్ సిటిజన్ ట్రిబ్యునల్ రిపోర్టు ప్రకారం రెండువేల హత్యలు జరిగాయి. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు, లక్షలాది మంది గుజరాత్‌ను వీడి వెళ్లిపోయారు. సుప్రీంకోర్టు, హైకోర్టు మాజీ న్యాయ మూర్తులతో కూడిన ఈ ట్రిబ్యునల్ తన సుదీర్ఘ విచారణ తరువాత "క్రైమ్ అగెనెస్ట్ హ్యూమానిటీ" పేరుతో తన నివేదికను వెల్లడించింది. గుజరాత్ ప్రభుత్వమే ఈ అల్లర్లకు అవకాశమిచ్చిందా? అనే అనుమానాలనేకం ఇందులో వ్యక్తం చేసింది. శాంతి భద్రతలు కాపాడుతానని ప్రమాణం చేసిన ముఖ్యమంత్రే ఇంతటి అమానవీయ హింసకు సహకరిస్తే, ఆయన క్యాబినెట్ మంత్రులే స్వయంగా హింసను ప్రేరేపించారని ఈ రిపోర్టు పేర్కొంది. ఈ నేరాలను ప్రభుత్వమే అనుమతించిందని ఎందుకు చెప్పాల్సి వచ్చిందో వివరిస్తూ... నివేదిక అనేక ఉదాహరణలిచ్చింది.

ఈ హింసోన్మాదం వెనుక గుజరాత్‌లోనే కాదు, మొత్తం దేశంలోనే ఒక స్పష్టమైన మత సమీకరణను, విభజనను సృష్టించడం ద్వారా అధికారాన్ని స్వంతం చేసుకోవాలనే రాజకీయ కుట్ర ఉందని కూడా అప్పట్లో అనేక విశ్లేషణలు వెలువడ్డాయి. ఇప్పుడు అదే నిజమయ్యాక దోషులందరూ ఒక్కరొక్కరుగా విడుదలవుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందుకు తగ్గట్టుగానే విడుదలవుతున్న దోషులందరూ అధికార పార్టీ వారి సన్మానాలు సత్కారాలు అందుకోవడమే కాదు, నేరుగా పార్టీ, ప్రభుత్వ కార్యకలాపాల్లో ప్రత్యక్షమవుతున్నారు. తాజాగా నిర్దోషులుగా ప్రకటించబడిన వారిలో మాయ కొద్నాని నాటి గుజరాత్ ప్రభుత్వంలో మంత్రికావడం, ఆమె తరపున స్వయంగా అమిత్‌షానే సాక్ష్యమివ్వడం గమనార్హం!

ఒకవైపు ఇలా దోషులందరూ ఒకరి తరువాత ఒకరు విడుదలవుతుండగా వాస్తవాలకు కట్టుబడి ప్రజాపక్షం వహించిన తీస్తా సెత్వాద్ లాంటి హక్కుల కార్యకర్తలు మాత్రం తీవ్ర వేధింపులకు గురవుతున్నారు. మరికొందరు కటకటాల్లో మగ్గుతున్నారు. అలాంటి వారిలో ఒకరు సంజీవ్‌భట్. ఈయన ఎంత నిజాయితీగల పోలీసు అధికారో తన ట్రాక్‌రికార్డు చూస్తే అర్థమవుతుంది. కానీ ఆయన ఇప్పుడు ఓ జైలుపక్షి. రక్తపుటేరులై పారిన గుజరాత్ అల్లర్లపై సుప్రీంకోర్టులో ఆయన ఓ అఫిడవిట్ దాఖలు చేయడమే నేరమైందో ఏమో...! ఆ తరువాత ఆయన అనేక ఆరోపణలకు గురై సర్వీసు నుంచి తొలగించబడటమే గాక, యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్నారు. అయినా ఆయన వెరవట్లేదు...

"రా.. ధర్మయుద్ధం చేద్దాం రా...
నాకు నైతికత ఉంది కానీ అధికారం లేదు...
నీకు అధికారం ఉంది కానీ నైతికత లేదు....
నువ్వు నా పుర్రె పగులగొట్టొచ్చు... నేను పోరాడుతాను
నువ్వు నా ఎముకలు విరగ్గొట్టొచ్చు... నేను పోరాడుతాను
తుది శ్వాస విడిచేదాకా సత్యం అండతో నేను పోరాడుతాను
నీ అబద్ధాల కోట బద్దలు కొట్టేదాకా నేను పోరాడుతాను" అంటున్నారు.

ఆ స్ఫూర్తే కావాలిప్పుడీ దేశానికి. అప్పుడే న్యాయానికి రక్షణ.

చరిత్ర ఆయుధంగా హిందూత్వ మతోన్మాద ప్రాజెక్టు



ఆదిత్య ముఖర్జీ



మృదుల ముఖర్జీ

"హేతుబద్ధీకరణ" ప్రక్రియలో భాగంగానే ఇటీవల కాలంలో ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల నుండి కొన్ని భాగాల్ని తొలగించాల్సి వచ్చిందని ఎన్‌సీఈఆర్టీ డైరెక్టర్ వివరణ ఇచ్చారు. కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి వల్ల విద్యా కార్యక్రమాల్ని కోల్పోయిన పిల్లలపై భారాన్ని తగ్గించడానికే ఈ తొలగింపులని ఆయన అన్నాడు.

చరిత్ర, సామాజిక శాస్త్రం, రాజనీతి శాస్త్రాల పాఠ్యపుస్తకాల నుండి తొలగింపులు, ఆ సందర్భంగా పాలక పార్టీ సభ్యుల రాజకీయ ప్రకటనలు, చరిత్ర వక్రీకరణ కోసం హిందూ మతతత్వవాదులు సుదీర్ఘకాలంగా చేస్తున్న ప్రయత్నాల చరిత్రను విశ్లేషిస్తే మనకు విషయం స్పష్టమవుతుంది. మతోన్మాదులు చారిత్రకంగా ప్రదర్శించిన మోసపూరిత వైఖరి కూడా ఇదే. వీరు అసలు తమ చర్యలకు బాధ్యత వహించరు. తమ చర్యలకు బాధ్యత వహించి, దేశాంతర వాసం, జైలుశిక్ష, మరణ శిక్షలతో సహా అనేక పరిణామాల్ని ధైర్యంగా ఎదుర్కొన్న భగత్ సింగ్, గాంధీజీ, తిలక్ ఇంకా అనేకమంది ఇతరుల వలె కాకుండా, గాంధీజీ

హిందూ మతోన్మాద చారిత్రక దృక్పథాన్ని అంగీకరించని వారిపై దాడి చేసే ధోరణి, ముఖ్యంగా భారత జాతీయవాదానికి స్వీయ నియమిత రక్షకులుగా చెప్పకునే ఒక గ్రూప్ వారు నాటి కేంద్ర విద్యాశాఖ మంత్రి మురళీమనోహర్ జోషి ఇంటి వద్ద చేరి, రొమిల్లా థాపర్, ఆర్ఎస్ శర్మ, అర్జున్ దేవ్ లాంటి చరిత్రకారులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసినప్పుడు స్పష్టం అయింది. ఈ చరిత్ర పండితులు రచించిన చరిత్రను "మేథో తీవ్రవాదం"గా ముద్ర వేయడం ద్వారా వారి ఫాసిస్ట్ ధోరణికి విద్యామంత్రి మరింత ఆజ్యం పోశాడు.

హత్యకు ఏ సంస్థ బాధ్యత వహించలేదనీ (బాధ్యతను నిర్ధారించే కొన్ని పేరాల్ని ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల నుండి తొలగించారు), బాబ్రీ మసీదు కూల్చివేత "నేరపూరిత చర్య" అని పేర్కొన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలకు ఎవరూ కట్టుబడి లేరనీ, గుజరాత్ నరమేధానికి ఎవరూ బాధ్యత వహించలేదని మాకు చెప్పారు. ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల నుండి ఈ భాగాలన్నింటినీ తొలగించారు.

చరిత్రను వక్రీకరించే చారిత్రక వర్ణనలు

మతపరమైన ప్రాజెక్టుకు మతపరమైన భావజాలం చాలా ముఖ్యం అని ఆర్ఎస్ఎస్ చాలా ముందుగానే గుర్తించింది. ఒక నిర్దిష్టమైన చారిత్రక దృక్పథం క్రమంగా ఒక మతపరమైన భావజాలాన్ని రూపొందిస్తుంది. కాబట్టి మహాత్మాగాంధీ హత్య నేపథ్యంలో ఆర్ఎస్ఎస్‌పై నిషేధం విధించారు. రాజకీయాలకు దూరంగా ఉంటూ తమ సంస్థ కేవలం ఒక సాంస్కృతిక సంస్థగానే పని చేస్తుందని ప్రమాణం చేసిన తరువాత మాత్రమే ఆర్ఎస్ఎస్‌పై నిషేధాన్ని తొలగించారు. తరువాత ఆర్ఎస్ఎస్ తన భావజాలాన్ని వ్యాప్తి చేసే పనిలో నిమగ్నమైంది. 1950 నుండి ఆర్ఎస్ఎస్ తన పాఠశాలలు(మొట్టమొదటి సరస్వతీ శిశుమందిర్‌కు నాటి ఆర్ఎస్ఎస్ అధినేత ఎం.ఎస్. గోల్వాల్కర్ ప్రారంభోత్సవం చేశాడు), తన పాఠ్యపుస్తకాల ద్వారా వక్రీకరించబడిన చరిత్రను, పూర్తిగా ఊహాజనితమైన చారిత్రక దృక్పథాన్ని ప్రచారం చేసేందుకు ప్రయత్నించింది. ఈ దృక్పథం ఇతర మతాలకు చెందిన వారిని ప్రమాదకారులుగా కూడా చిత్రించింది.

ఉదాహరణకు... నాల్గవ తరగతి చదివే తొమ్మిది సంవత్సరాల వయస్సు గల పిల్లల లేత మనసులపై ముద్రపడే విధంగా ఇస్లాం గురించి ఇలా బోధిస్తారు: "వారు ఎక్కడికి వెళ్ళినా, వారి చేతిలో ఒక కత్తి ఉంటుంది. వారి మార్గానికి అడ్డొచ్చిన ఏ దేశాన్ని అయినా ధ్వంసం చేస్తారు. ప్రార్థనా మందిరాల్ని, విశ్వవిద్యాలయాల్ని ధ్వంసం చేశారు. గ్రంథాలయాల్ని దగ్ధం చేశారు. మతపరమైన గ్రంథాల్ని ధ్వంసం చేశారు. తల్లులు, అక్కాచెల్లెళ్ళను కూడా అవమానించి, హింసించారు. జాలి, న్యాయం అనే పదాలు వారికి అసలు తెలియదు." ఇంకా "ఢిల్లీలోని ఖుతుబ్ మినార్‌ను వాస్తవానికి సముద్రగుప్తుడు అనే చక్రవర్తి కట్టించాడు. దాని అసలు పేరు విష్ణుస్తంభం. ఖుత్బుద్దీన్ ఐబక్ అనే సుల్తాన్ వాస్తవంగా ఈ విష్ణుస్తంభంలోని కొన్ని భాగాలను కూల్చివేయించాడు. తరువాతే దాని పేరు మార్చబడింది."


భారతదేశం "పితృభూమి"గా, "పవిత్ర భూమి"గా ఉన్న వారు మాత్రమే భారతీయులు అనే సావర్కర్ నిర్వచనాన్ని ఉపయోగించి ముస్లింల వలె క్రైస్తవులు, పార్శీలు కూడా "విదేశీయులే" అని, వారు కూడా పౌరసత్వ హక్కులకు తగిన వారు కాదని, వారిపై కూడా నిందారోపణలు చేస్తున్నారు. ఒకవేళ ఇలాంటి హాస్యాస్పదమైన నిర్వచనాన్ని యూరోప్, అమెరికా, కొరియాలోని క్రైస్తవులకు, లేదా జపాన్‌లోని బౌద్ధులకు అన్వయిస్తే, వారి పవిత్ర స్థలాలు వారు నివసించే దేశంలో లేవు కాబట్టి వారి స్వంత దేశంలోనే వారు విదేశీయులు అవుతారు.

చరిత్ర వక్రీకరణకు ఉపయోగపడుతున్న రాజ్యాధికారం

ఒకవైపు ఆర్ఎస్ఎస్ పాఠశాలల్లో ఇలాంటి చరిత్రను ప్రచారంలోకి తెచ్చే ప్రయత్నంతో పాటు, ఇంతకంటే ప్రమాదకరమైన మరొక అంశం ఏమిటంటే, రాజ్యాధికారాన్ని చేపట్టిన ప్రతీ సందర్భంలో ఇలాంటి చరిత్రను ప్రభుత్వ పాఠశాలల్లోను, కేంద్ర విద్యా సంస్థల్లోను ప్రవేశపెట్టి, లౌకిక వైజ్ఞానిక చరిత్రపై దాడిని ప్రారంభించడానికి ఆరెస్సెస్ తన రాజ్యాధికారాన్ని ఉపయోగించుకునే ప్రయత్నం చేసింది.

1977-79 మధ్య కాలంలో కేంద్రంలో జనతాపార్టీ అధికారం చేపట్టిన సమయంలో మొదటిసారి చరిత్రపై పెద్ద దాడి జరిగింది. అప్పటికే ఆరెస్సెస్ రాజకీయ అనుబంధ సంస్థ జనసంఘ్, జనతాపార్టీలో విలీనమై అధికారంలో భాగస్వామిగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు గడించిన మేధావులైన రొమిల్లా థాపర్, బిపన్ చంద్ర, సతీష్ చంద్ర, ఆర్.ఎస్.శర్మ, అర్జున్ దేవ్ లాంటి వారిచే రచించబడిన ప్రస్తుత ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను నిషేధించాలని కోరారు. కానీ ఆ సమయంలో భారతదేశంలోని సంస్థలు అప్పటికే స్వతంత్రంగా పనిచేస్తున్నాయి. ఆ రచనలపై నిషేధం విధించాలనే ప్రయత్నాన్ని ఎన్‌సీఈఆర్టీ లోపల, మీడియా, విశ్వ విద్యాలయాల్లో దేశ వ్యాప్తంగా ప్రతిఘటించారు. కానీ అవే పాఠ్యపుస్తకాలు ఉనికిలో ఉన్నాయి.

ఆ తరువాత 1999లో కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టింది. ఆరెస్సెస్‌కు ఒకప్పుడు రాజకీయ అంగంగా ఉన్న జనసంఘ్ స్థానంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ ఈ ప్రభుత్వానికి సారథ్యం వహించింది. గతంలోని అనుభవాల్ని దృష్టిలో ఉంచుకొని, (లౌకిక వైజ్ఞానిక చరిత్రకారులపై దాడిని ప్రారంభించడానికి ముందు) సిలబస్



కమిటీలలోని కీలకమైన వ్యక్తుల్ని, ఎన్‌సీఈఆర్టీ, యూజీసీ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ రీసెర్చ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్ సంస్థల్లో ఉన్నత స్థానాల్లోని కీలక వ్యక్తులను తొలగించింది. మతపరమైన భావనలు గాయపడ్డాయనే కారణంగా ఆర్.ఎస్ శర్మ, రొమిల్లా థాపర్, బిపన్ చంద్ర, సతీష్ చంద్ర లాంటి వారిచే రచించబడిన ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల్లోని 41పేరాలను తొలగించాలని కోరారు. ఆ పేరాల్ని ఇప్పటికే తొలగించారు. ఎన్ సీఈఆర్టీకి నూతన డైరెక్టర్‌గా నియమితుడైన జే.ఎస్.రాజ్ పూత్ రచించిన వ్యాసంలో లౌకిక మేధావులు, వారిని సమర్థించిన వారిని (వీరిలో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్, దేశంలో వృత్తిపరమైన చరిత్రకారుల ప్రతినిధి బృందం, నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్, భారత రాష్ట్రపతి కే.ఆర్.నారాయణన్, ప్రధాన వార్తాపత్రికల సంపాదకులు ఉన్నారు) "జాతి వ్యతిరేకులు"గా అభివర్ణించాడు. ఆర్ఎస్ఎస్ ఛీఫ్ కే.ఎస్.సుదర్శన్ వారిని "హిందూ వ్యతిరేక యూరో ఇండియన్లు"గా ముద్ర వేశాడు.

దేశ వ్యాప్తంగా ఉన్న పండిత మేధావుల టీమ్‌ను భాగస్వాముల్ని చేసి కొత్త పాఠ్యపుస్తకాలను తయారు చేయించి, అంతకు ముందు ప్రభుత్వం తీసుకొచ్చిన పాఠ్య పుస్తకాల్ని తొలగించారు. పాఠ్యాంశాల్ని తయారు చేసేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న మేధావుల్ని వారి రాజకీయ సానుభూతినిబట్టి కాక వారి మేధస్సు ఆధారంగా ఎంపిక చేశారు. ఇది స్వాగతించాల్సిన విషయమే కానీ ఆరెస్సెస్ పాఠశాలల్లో లేదా మైనారిటీ మతాలు నడిపే పాఠశాలల్లో బోధించే చరిత్ర పాఠాల ద్వారా వేగవంతమైన మతీకరణను యుద్ధ ప్రాతిపదికన సవాల్ చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవడంలో దురదృష్టవశాత్తు లౌకికశక్తులు విఫలం చెందాయి.

హిందూ మతోన్మాద చారిత్రక దృక్పథాన్ని అంగీకరించని వారిపై దాడి చేసే ధోరణి, ముఖ్యంగా భారత జాతీయవాదానికి స్వీయ నియమిత రక్షకులుగా చెప్పుకునే ఒక గ్రూప్ వారు నాటి కేంద్ర విద్యాశాఖ మంత్రి మురళీమనోహర్ జోషి ఇంటి వద్ద చేరి, రొమిల్లా థాపర్, ఆర్ఎస్ శర్మ, అర్జున్ దేవ్ లాంటి చరిత్రకారులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసినప్పుడు స్పష్టం అయింది. ఈ చరిత్ర పండితులు రచించిన చరిత్రను "మేథో తీవ్రవాదం"గా ముద్ర వేయడం ద్వారా వారి ఫాసిస్ట్ ధోరణికి విద్యామంత్రి మరింత ఆజ్యం పోశాడు. అంతేకాక ఈ "మేథో తీవ్రవాదం సరిహద్దు తీవ్రవాదం కంటే ప్రమాదమైనదనీ", దీనిని సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని కూడా మంత్రి వ్యాఖ్యానించాడు. చివరకు "తీవ్రవాద మేధావులు" రచించిన ప్రస్తుత ఎన్‌సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలు తొలగించి, కొత్త పాఠ్యపుస్తకాలను తెప్పించారు. తిరిగి 2004లో కేంద్రంలో హిందూ మతోన్మాదశక్తులు అధికారం కోల్పోవడంతో మతతత్వవాదుల నుంచి కొంత ఉపశమనం కలిగింది. దేశ వ్యాప్తంగా ఉన్న పండిత మేధావుల టీమ్‌ను భాగస్వాముల్ని చేసి కొత్త పాఠ్యపుస్తకాలను తయారు చేయించి, అంతకు ముందు ప్రభుత్వం తీసుకొచ్చిన పాఠ్య పుస్తకాల్ని తొలగించారు. పాఠ్యాంశాల్ని తయారు చేసేందుకు దేశ వ్యాప్తంగా ఉన్న మేధావుల్ని వారి రాజకీయ సానుభూతినిబట్టి కాక వారి మేధస్సు ఆధారంగా ఎంపిక చేశారు. ఇది స్వాగతించాల్సిన విషయమే కానీ ఆరెస్సెస్ పాఠశాలల్లో లేదా మైనారిటీ మతాలు నడిపే పాఠశాలల్లో బోధించే చరిత్ర పాఠాల ద్వారా వేగవంతమైన మతీకరణను యుద్ధ ప్రాతిపదికన సవాల్ చేసే అవకాశాన్ని ఉపయోగించుకోవడంలో దురదృష్టవశాత్తు లౌకికశక్తులు విఫలం చెందాయి.

(మిగతా రేపటి సంచికలో)

("ద వైర్" సౌజన్యంతో)

అనువాదం:బోడపట్ల రవీందర్, 9848412451

'అధిక ఉష్ణోగ్రతలకు అందరూ బాధ్యులే'



ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి మొదలై రోజు రోజుకూ ఎండ తీవ్రత పెరుగుతోంది. ప్రజలు భయటకెళ్లడానికే భయపడు తున్న పరిస్థితి నెలకొంది. దీనికి కారణం దేశ వ్యాప్తంగా అనేక చోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం. మినిమం 35 డిగ్రీల నుంచి 45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు ఉండటం ఆందోళనకరమైన విషయం.అయితే అధిక ఉష్ణోగ్రతలకు అందరూ బాధ్యులేనని అర్థం చేసుకోవాలి. ముఖ్యంగా పారిశ్రామికీకరణ ప్రభావంతో ప్రపంచ వ్యాప్తంగా అడవులు, కొండలు, గుట్టలు నరికివేత జరుగుతోంది. ప్లాస్టిక్ వినియోగం పెరుగుతోంది. ఎక్కడ చూసినా ఫ్లెక్సీలు, క్యారీ బ్యాగ్స్, వివిధ రకాల ప్లాస్టిక్ వస్తువులు అనకొండలాగా అంతటా వ్యాపించి ఉన్నాయి. మరో వైపు గత మూడు సంవత్స రాలుగా 'కోవిడ్'కారణంగా మాస్కు, శానిటైజర్స్, పిపిఈ కిట్స్ వంటి వినియోగం పెరగడంతో టన్నుల కొలదీ వ్యర్థాలు రూపంలో దేశవ్యాప్తంగా ప్రతీ ఖాళీ స్థలం నిండిపోయింది. డిస్పోజబుల్/ యూజ్ అండ్ త్రో వంటి వస్తు వినియోగం, ఎలక్ట్రానిక్ వస్తువులు పెరగడంతో భూఉపరితలం అంతా నిండిపోతూ, కనీసం వర్షం నీరు కూడా భూగర్భంలోకి పీల్చే పరిస్థితి లేదు. దీంతో ఎన్ని రోజులు, గంటలు వర్షం కురిసినా, కొద్ది గంటల్లో నీరు పల్లపు ప్రాంతాలకు పయనించి, తేమలేని పరిస్థితి నెలకొంది.

ఇక ఇటీవల కాలంలో కాంక్రీటు జంగిల్‌గా నివాసప్రాంతాలు మారిపోతుంది. సిమెంట్ రోడ్లు భవనాలు, పార్కింగ్ పేరుతో టైల్స్ వినియోగం పెరగడంతో భూఉపరితలం అంతా ఒక్క చుక్క నీరు లోనికి ప్రవేశించలేని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా అభివద్ధి పేరుతో అడవులు నరికివేత. పక్రతి విధ్వంసం జరుగుతుంది. అభివద్ధి చెందిన దేశాలు తమ స్వార్థం కోసం అమెజాన్ అడవులు వంటి వాటిని కూడా ధ్వంసం చేస్తున్నారు. మంచు పర్వతాలు కరిగిపోతూ సముద్ర నీటి మట్టాలు పెరుగుతూ పల్లపు ప్రాంతాలు మునుగుట ప్రారంభం అవుతుంది. మనదేశంలో పంట వ్యర్థాలు తరచూ ఢిల్లీ చుట్టు పక్కల రాష్ట్రాల్లో తరచూ కాల్చడం వల్ల మరింతగా కాలుష్యం, వేడి ప్రబలుతున్నది. ఇక పెట్రోల్ డీజిల్ బొగ్గు వినియోగం పెరగడంతో పట్టణాలు, పల్లెల్లో ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయి. రిఫ్రిజిరేటర్స్, ఏసీలు సర్వసాధారణమయ్యాయి. మొక్కలు నరకడం తప్ప, పెంచే పని తగ్గుతుంది. ప్రతీ ఒక్కరూ తమ సౌకర్యాలు, సుఖాలు కోసం ప్రకృతి వనరుల్ని ధ్వంసం చేస్తున్నారు. అనవసరంగా ఇంధన వినియోగం చేస్తున్నారు. కాలినడక, సైకిల్ వాడకం మానేశారు. కానీ, అదేం చిత్రమో... ఆరోగ్యం కోసం మార్నింగ్ వాక్, ఈవినింగ్ వాక్ చేయటం గమనార్హం. అదే పని వారి పని ప్రదేశాలకు నడక, సైకిల్ వాడకం ఎంత మంచిది. ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా ఎంత లాభం... ఆలో చన చేయాలి. మానవుని స్వార్థమే, పర్యావరణ అసమతౌల్యానికి కారణం అని ఇకనైనా గ్రహించాలి. కర్బన ఉద్గారాలు తగ్గించాలి. సోలార్, పవన విద్యుత్తు వాడకం పెంచాలి. ప్రభుత్వాలు వీటిని ప్రోత్స హించాలి. పర్యావరణ శాస్త్ర వేత్తలు సూచనలు సలహాలు పాటించాలి. పాఠశాల విద్య నుంచి విద్యా ర్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచేందుకు పాఠ్యాంశాలు ప్రవేశపెట్టాలి. ప్రభుత్వాలు వివిధ పరిశ్రమలు స్థాపించే క్రమంలో అన్ని నిబంధనలు పాటిస్తూ అనుమతులివ్వాలి. ప్రపంచ వ్యాప్తంగా తరచూ ఏదో ఒకచోట జరుగుతున్న యుద్ధాలు, క్షిపణి ప్రయోగాలు, దాడులు, ఉగ్రవాద కార్య కలాపాలు అరికట్టేందుకు ఐక్యరాజ్యసమితి చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా సమాజంలోని అందరిలో పర్యావరణం, ప్లాస్టిక్ వినియోగం, కాలుష్యాలపై అవగాహన కల్పించాలి.స్వచ్ఛంధ సంస్థలు, మీడియా, ప్రభుత్వాలు ఈ అధిక ఉష్ణోగ్రతలకు కారణం మన చేతలే అని తెలియపరచాలి. నష్టనివారణకు మనం అందరం ఇకనైనా ప్రకృతిని కాపాడే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. లేనిపక్షంలో భవిష్యత్తులో జీవరాశి, ప్రాణికోటి ఈ భూమ్మీద మనజాలవు అనే వాస్తవాన్ని అందరూ గ్రహించాలి..

- ఐపీ రావు, 6305682733

నిత్యనూతన మార్గదర్శకుడు లెనిన్



దోపిడీ, పీడనల నుండి మానవ జాతిని విముక్తి చేసేందుకు ఈ భూమండలంపై ఆవిష్కరించబడిన గొప్ప శాస్త్రీయ సిద్ధాంతం మార్క్సిజం. అన్ని సంపదలకు మూలం శ్రమ అని, చరిత్ర పురోగతికి పరస్పర విరుద్ధ శక్తుల ఘర్షణే కారణమని, చరిత్రను నిర్మించేది ప్రజలేనని, ప్రస్తుత దశలో కార్మికవర్గ ప్రత్యేకత, దాని నాయకత్వ శక్తిని ప్రకటించి, రానున్న సమసమాజ నిర్మాణానికి మార్క్స్, ఎంగెల్స్‌లు సిద్ధాంత పునాది వేశారు. ఆ అత్యున్నత మేధో సిద్ధాంతాన్ని ఆచరణ సాధ్యం చేసిన విప్లవ సారథి లెనిన్. నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అంచనా వేసి, సరైన ఎత్తుగడలు రూపొందించి రష్యాలో విప్లవాన్ని జయప్రదం చేసిన విప్లవ యోధుడు లెనిన్. ఆయన 153వ జయంతి నేడు.

లెనిన్ అసలు పేరు వ్లదిమిర్ ఇల్యిచ్ ఉల్యనోవ్. 1870 ఏప్రిల్ 22న జన్మించిన ఆయన 54ఏండ్ల వయసులో అస్తమించారు. జీవించింది తక్కువ కాలమే అయినా, ఆయన అనుసరించిన అనేక ఆచరణాత్మక మార్గాలు, రూపొందించిన బోధనలు నేటికీ నిత్యనూతనమే, ఆచరణీయమే. నేడు భారతదేశంలో మితవాద శక్తులు రాజ్యాధికారాన్ని స్వాధీనం చేసుకొని పెట్టుబడిదారీ ప్రజాస్వామ్య వ్యవస్థలను, విలువలను ధ్వంసం చేస్తున్నాయి. ఈ ఆధునిక కాలంలో ప్రాచీన కాలం నాటి మత విశ్వాసాలను, మూఢాచారాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. దేశ చరిత్రను వక్రీకరిస్తున్నాయి. ఒకవైపు కార్మిక వర్గ హక్కులను కాలరాసి, వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించి, నిరుద్యోగం, దారిద్ర్యం, ఆకలిని పెంచి పోషిస్తున్నాయి. మరోవైపు దేశ సంపదను, సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు, వ్యక్తులకు అప్పగించేస్తున్నాయి. రాజకీయ పక్షాలన్నింటిని తమ గుప్పిట్లోకి తెచ్చుకొని దేశాధిపత్యం సాధించాలని చూస్తున్నాయి. భారతదేశంలోని భిన్న సంస్కృతులు, ఆచారాలు, భాషలు, జాతులన్నింటిని మతం ఆధారంగా ఏకీకృతం చేయడానికి సిద్ధమయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ సైద్ధాంతిక, రాజకీయ శక్తిగా ప్రజల ముందు నిలిచి, ప్రజలను సమీకరించి, పోరాడాల్సిన చారిత్రక కర్తవ్యం నేటి కమ్యూనిస్టు ఉద్యమంపై ఉంది. ఆ కృషిని కొనసాగించేందుకు లెనిన్ బోధనలు ఎంతో అవసరం. రష్యాలో విప్లవానికి ముందున్న రాజకీయ, ఆర్థిక,



వి. రాంభూపాల్

ఇప్పటి వరకు జరిగిన చరిత్రను మార్చింది, భవిష్యత్తులో మార్చేది వర్గ పోరాటాలే. ప్రస్తుత బీజేపీ పాలనా దుష్ఫలితాలు వర్గ పోరాటాలకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయి. దేశంలోని ఈ దోపిడీ వ్యవస్థకు నాయకత్వ స్థానంలో వుంటూ, ప్రభుత్వాలను తమ అదుపాజ్ఞల్లో పెట్టుకొని ప్రజల సంపదను, శ్రమను దోచుకొని లాభపడిన పెద్ద పెట్టుబడిదారులు నేటి ఆధునిక కార్పొరేట్ సంస్థల నగ్నస్వరూపం ఎప్పటి కంటే బీజేపీ పాలనలో మరింత బట్టబయలవుతుంది. కొద్దిమంది దగ్గర సంపద ఎలా పోగుపడుతుందో, దానికి రాజ్యం ఎలా తోడ్పడుతుందో అదానీ వ్యవహారం ప్రత్యక్ష సాక్ష్యంగా ఉంది.

సామాజిక, సాంస్కృతిక పరిస్థితులను లెనిన్ ఎప్పటికప్పుడు మార్క్సిజం వెలుగులో పరిశీలించి అనేక రచనలు చేశారు. ఆ రచనలు నాటి రష్యా పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాసినవే అయినప్పటికీ అందులోని సూత్రీకరణలు నేటికి మనకు ఆచరణీయంగానే ఉన్నాయి. ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా వర్గ పోరాటాలను, మతోన్మాద విధానాల ఫలితంగా సామాజిక ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం మరింతగా పెరిగింది. భూస్వామ్య వ్యవస్థను సమూలంగా నిర్మూలించకుండా, పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మించడం, అది పురోగమించడం సాధ్యం కాదు. అయితే ఆధునిక పెట్టుబడిదారీవర్గం తన గత అనుభవాలను, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని భూస్వామ్య వ్యవస్థతో రాజీ పడింది. మన దేశంలో ఇది మరింత స్పష్టంగా కనిపిస్తుంది. ప్రజలు ఒకవైపు ఆధునిక శాస్త్రవిజ్ఞాన ఫలితంగా సృష్టించబడిన పరికరాలను, సరుకులను ఉపయోగిస్తూనే, మరొకవైపు ఆదిమ, ప్రాచీన కాలం నాటి ఆచారాలు, సాంప్రదాయాలను ఆచరిస్తుండటాన్ని రోజూ చూస్తునే ఉన్నాం. కులం, మతం, లింగ వివక్షలు నేటికీ కొనసాగుతున్నాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ పూర్తిచేయాల్సిన ప్రజాస్వామిక కర్తవ్యాలను అది పూర్తిచేయకుండా వదలి వేయడం నేటి ఆర్ఎస్ఎస్, బీజేపీ భావజాలం సులభంగా ప్రజల్లోకి చొరబడడానికి, అది రాజకీయంగా బలపడడానికి పునాదిగా తోడ్పడుతుంది. ఈ పరిస్థితులను మార్చాలి. అందుకు నాడు లెనిన్ సోషల్ డెమొక్రాట్లకు చేసిన బోధనలు మనకు మార్గదర్శకంగా ఉన్నాయి. కమ్యూనిస్టుల ఆచరణాత్మక కార్యకలాపాల లక్ష్యం ఏమిటని లెనిన్ ప్రశ్నించి అందుకు జవాబుగా రెండు ముఖ్యమైన కార్యకలాపాల గురించి వివరించాడు. ఒకటి కార్మిక వర్గ పోరాటానికి నాయకత్వం వహించడం, ఆ వర్గ పోరాటాన్ని కర్షక, పీడిత వర్గాల వరకు విస్తరించి వర్గపోరాటాలను ఉధృతం చేయడం, ప్రస్తుత దోపిడీ, పీడనలకు కారణమైన పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చివేసి, సోషలిస్టు వ్యవస్థ ఔన్నత్యాన్ని ప్రచారం చేయడం పెంచాలి. రెండు ప్రజాస్వామిక ప్రచార, ఆందోళన కార్యకలాపాలు చేపట్టడం. రాజకీయ, సామాజిక వ్యవస్థలను పురోగామి భావాల వైపు మళ్లించడం ఉధృతం చేయాలి.

వర్గ పోరాటాలు - కమ్యూనిస్టుల కృషి

ఇప్పటి వరకు జరిగిన చరిత్రను మార్చింది, భవిష్యత్తులో మార్చేది వర్గ పోరాటాలే. ప్రస్తుత బీజేపీ పాలనా దుష్ఫలితాలు వర్గ పోరాటాలకు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నాయి. దేశంలోని ఈ దోపిడీ వ్యవస్థకు నాయకత్వ స్థానంలో వుంటూ, ప్రభుత్వాలను తమ అదుపాజ్ఞల్లో పెట్టుకొని ప్రజల సంపదను, శ్రమను దోచుకొని లాభపడిన పెద్ద పెట్టుబడిదారులు నేటి ఆధునిక కార్పొరేట్ సంస్థల నగ్నస్వరూపం ఎప్పటి కంటే బీజేపీ పాలనలో మరింత బట్టబయలవుతుంది. కొద్దిమంది దగ్గర సంపద ఎలా పోగుపడుతుందో, దానికి రాజ్యం ఎలా తోడ్పడుతుందో అదానీ వ్యవహారం ప్రత్యక్ష సాక్ష్యంగా ఉంది. దేశ ప్రజలు సృష్టించిన సంపద, ప్రకృతి సహజ వనరులు ఎలా వీరి కబంధ హస్తాల్లోకి పోతున్నాయో కళ్ళ ముందే కనిపిస్తున్నాయి. శ్రమజీవుల హక్కులను కాలరాస్తూ ఆధునిక వెట్టి బానిసలుగా మారుస్తున్న తీరు, వ్యవసాయాన్ని కార్పొరేటైజ్ చేసి గ్రామాల నుండి ప్రజలను తరిమికొడుతున్న విధానాలు, కొందరు ఐ.టి ఉద్యోగుల కృత్రిమ ఆదాయాలు ఐసు ముక్కల్లా రోజురోజుకు కరిగిపోతున్న పరిస్థితులు వర్గపోరాటాల అవసరాన్ని పెంచుతున్నాయి. అనేక ఆటంకాలు, పరిమితులున్న నేటి పరిస్థితుల్లో కమ్యూనిస్టులు చేసిన చొరవ, కృషి ఫలితంగా మన కళ్ళ ముందే జరిగిన చారిత్రాత్మక ఐక్య రైతాంగ ఉద్యమం, కార్మిక వర్గ సమ్మెలు, ఆ సమ్మెలకు మద్దతుగా రైతాంగం, వ్యవసాయ కార్మికులు నిలవడం, ఈ నెలలో దేశ రాజధానిలో కార్మిక, కర్షకులు సమీకరణ శక్తి, దేశంలో పెరుగుతున్న వర్గ పోరాటాల ఉధృతికి నిదర్శనాలు. ఈ వర్గ పోరాటాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో కమ్యూనిస్టులు ఎలా పని చేయాలో లెనిన్ బోధించాడు. కమ్యూనిస్టులు కేవలం పోరాటాలు చేయడమే కాదు, పోరాడుతున్న ప్రజల్లో శాస్త్రీయ సోషలిస్టు బోధనలను ప్రచారం చేయడం, సమాజంలోని వివిధ వర్గాల గురించి, వాటి మధ్య ఐక్యత అవసరం గురించి, ఆ వర్గ పోరాటాల్లో కార్మికవర్గ పాత్ర గురించి, సరైన అవగాహన వ్యాప్తి చేయడం, ఉమ్మడి ప్రయోజనాల పట్ల చైతన్యవంతం చేయడం, అనుభవజ్ఞులైన ఆందోళనకారులకు శిక్షణ ఇవ్వడం చేయాలన్నారు. తప్పుడు భావాల నుండి, అస్పష్టమైన వాగాబంబర సిద్ధాంతాల నుండి కార్మిక, కష్టజీవులను రక్షించేందుకు కమ్యూనిస్టులు నిరంతరం కృషి చేయాలన్నారు.

ప్రచార, ఆందోళనలు

ఈ రెండింటిలో ఏది ముందు, ఏది వెనుక అని కాకుండా రెండు ప్రధానమైనవేనని, రెండింటిని మేళవించి అమలు చేయాలని లెనిన్ చెప్పారు. సామాజిక మార్పు కోరే భావజాలానికి, సమాజాన్ని తిరోగమన దిశకు మళ్లించాలనే ఆలోచనలకు మధ్య నిరంతరం పోరాటం జరుగుతూ ఉంటుంది. మానవ జీవితంలో ఆర్థిక వ్యవస్థ ఎంత ప్రాధాన్యత వహిస్తుందో, దానికి ఏ మాత్రం తీసిపోకుండా సాంస్కృతిక అంశాలు కూడా అంతే పాత్ర నిర్వహిస్తాయి. అందుకని ఈ రెండు రంగాల ప్రాధాన్యత, వాటిల్లో కమ్యూనిస్టుల పని ఎలా చేయాలో లెనిన్ రచనల్లో సమాధానం ఉంది. ఆర్థిక పోరాటాల్లో భూస్వాములకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఒక్కటే నిలబడుతుంది. కాని ప్రజాతంత్ర కార్యక్రమాల్లో అనేక మంది మిత్రులు దొరుకుతారు. వివిధ ప్రతిపక్షాలకు చెందిన వ్యక్తులు, బృందాలు, మేధావుల్లోని ఒక భాగం ప్రజాస్వామ్య హక్కులను సాధించుకునేందుకు, ఉన్న హక్కులను నిలుపుకునేందుకు, సమాజంలో ప్రజాస్వామ్య విలువలను బలపర్చేందుకు ముందుకు వస్తారు. ఇందుకు కలిసి వచ్చే శక్తులతో విశాల ప్రాతిపదికన బహుముఖాలుగా కృషి చేయాలి. అనేక సమూహాలతో ఇచ్చి పుచ్చుకునే పద్ధతుల్లో పనిచేయాలి. ఇలాంటి వారితో కలిసి పనిచేసేటప్పుడు ఎలా వ్యవహరించాలో లెనిన్ బోధించాడు. దేశంలో చిన్న పిల్లల్లో మతోన్మాద విషబీజాలు నాటుతూ, యువతను పెడదారి పట్టిస్తూ, దళితులను, మహిళలను సనాతన సంప్రదాయాల పేరుతో సామాజికంగా అణచివేస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పెద్దఎతున కృషి చేయాల్సిన అవసరముంది. అనేక శక్తులు ఈ కృషిలో భాగస్వాములు కావాలి. అలాంటివారికి వేదికలు కల్పించడం, వారి భావాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకవెళ్లడం కమ్యూనిస్టుల కర్తవ్యం. అదే లెనిన్‌కు మనమిచ్చే నిజమైన నివాళి.

(నేడు లెనిన్ 153వ జయంతి)





స్మార్ట్ ఫోన్ తెచ్చిన తిప్పలు

ఈ రోజుల్లో ఫోన్ మనందరి జీవితాల్లో ఒక భాగం అయిపోయింది. ఫోన్ లేకపోతే ఏదో కోల్పోయామనే ఫీలింగ్. మన కుటుంబంలోనే కాదు మన శరీరంలోనే ఒక భాగంగా మారిపోయింది. చివరకు నిత్యావసర వస్తువుగా కూడా మారిపోయింది. మనతో ఎవరూ లేరు అనే బాధ లేకుండా చేస్తుంది. ఎప్పుడు మన చుట్టూ నలుగురు వుండాలి అనుకునే వాళ్ళను సైతం ఫోన్ వుంటే చాలు అనుకునేలా మార్చివేసింది. చిన్నా పెద్దా తేడా లేకుండా ఇప్పుడు అందరూ తమకు కావల్సిన సమాచారాన్ని ఫోన్లోనే వెదుక్కుంటున్నారు. గంటలు గంటలు దాంతోనే గడిపేస్తున్నారు. అయితే ఇది ఒక వ్యసనంగా మారిపోయి మన కుటుంబాల్లో అఘాధాలను కూడా సృష్టిస్తుంది. అలాంటి సమస్యతోనే ఇటీవల ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చింది సుజాత. ఆ వివరాలేంటో ఈ వారం ఐద్వా అదాలత్ ద్వారా తెలుసుకుందాం...

ఇంట్లో సుజాతతో పాటు భర్త వివేక్, పాప, బాబు, అత్తయ్య ఉంటారు. ఇంట్లో ఇతర సమస్యలేమీ లేవు. భర్తకు మంచి ఉద్యోగం. పిల్లలు కాలేజీకి వెళతారు. ఆమె కూడా ఉద్యోగం చేస్తుంది. అత్తయ్య వృద్ధాప్యం వల్ల ఇంట్లోనే ఉంటుంది. వాళ్ళను చూసిన వారంతా భార్యాభర్తలిద్దరూ ఎలాంటి సమస్యలూ లేకుండా ఉద్యోగం చేసుకుంటున్నారు అనుకుంటారు. కానీ ప్రతి మనిషికి ఏదో ఒక సమస్య ఉంటుంది. ఇక్కడ సమస్య ఫోన్.

సుజాతకు ఫోన్ చూడడం పెద్దగా ఇష్టం ఉండదు. ఎంత వరకు అవసరమో అంత వరకే దాన్ని ఉపయోగిస్తుంది. ఆమె దృష్టిలో ఫోన్ అంటే ఒక కమ్యూనికేషన్. ఇప్పుడు ఆమె సమస్య ఏమిటంటే వివేక్ తనతో ఒకే గదిలో ఉంటాడు కానీ అతను ఎప్పుడూ ఫోన్‌తోనే గడుపుతుంటాడు. అది ఎంతగా అంటే అందరూ కలిసి భోజనం చేస్తుంటే అతను మాత్రం తొందరగా తినేసి మళ్ళీ చేతిలో ఆ ఫోన్ పట్టుకదొని కూర్చుంటాడు. ఇక వేరే విషయాలేమీ పట్టించుకోడు.

ఎవరైనా బంధువులు, స్నేహితులు ఇంటికి వచ్చినా, వాళ్ళు తనతో మాట్లాడుతున్నా పట్టించుకోడు. ఇంట్లో ఎవరికైనా ఏదైనా సమస్య వచ్చి చెప్పుకోవాలనుకుంటే వాళ్ళ గురించి కూడా పట్టించుకోడు. ఎప్పుడూ ఫోన్ చూస్తూనే ఉంటాడు. ఉదయం నిద్ర లేచింది మొదలు ఆఫీస్‌కు వెళ్ళే వరకు ఇదే పని. తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత నిద్రపోయే వరకు ఇదే వరస. ఇంట్లో వాళ్ళతో సరదాగా మాట్లాడాలి, వాళ్ళకు కాస్త సమయం కేటాయించాలనే ఆలోచనే అస్సలు ఉండదు.

ఒక సారి సుజాతకు ఆరోగ్యం బాగోక ఆస్పత్రిలో చేర్పించారు. చివరికి ఆస్పత్రికి వెళ్ళినా బెడ్‌పై ఉన్న భార్యను పట్టించుకోకుండా ఫోన్ చూస్తూ కూర్చున్నాడు. ఈ విధంగా వివేక్ భార్యా పిల్లలను పట్టించుకోకుండా ఫోన్‌కు బానిసైపోయాడు. ఆమె ఎప్పుడైనా ప్రేమతో పలకరించినా తెగ చిరాకు పడిపోతుంటాడు. అతను ఫోన్ చూసేటపుడు ఆమె ఏం మాట్లాడినా గట్టిగా కేకలు వేస్తాడు. 'ఫోన్ చూస్తుంటే ఎందుకు డిస్ట్రబ్ చేస్తావు' అంటూ రంకెలు వేస్తాడు.

చివరకు ఒక రోజు సుజాత బాధ భరించలేక తెలిసిన వారు చెబితే ఐద్వా అదాలత్ వద్దకు వచ్చి 'మేమిద్దరం ప్రేమగా ఐదు నిమిషాలు మాట్లాడుకొని కొన్ని ఏండ్లు గడిచిపోయింది. నాకు నేను ఒంటరిగా మిగిలిపోయాననే బాధ కలుగుతుంది. నేను పడుకున్నా ఆయన మాత్రం ఫోన్ చూస్తూనే ఉంటాడు. నాకన్నా ఆయనకు ఫోనే ఎక్కువైపోయింది. ఇంట్లో పిల్లలతో కూడా సరిగా మాట్లాడడు. ఇక నేను అతని జీవితంలో ఉంటే ఏంటి, పోతే ఏంటి. అందుకే నా భర్తతో విడాకులు తీసుకోవాలనుకుంటున్నాను. నాకు కాస్త సాయం చేయండి" అంటూ తన కష్టమంతా చెప్పుకుంటూ కన్నీరు కార్చింది.


ఇటువంటి చిన్న చిన్న విషయాలకు అంత పెద్ద నిర్ణయాలు తీసుకోవడం సరికాదని మేము అతని భర్తను పిలిచి 'మీ భార్య మీ నుండి విడాకులు తీసుకోవాలనుకుంటుంది' అన్నాము. కంగారు పడ్డ అతను 'అసలు ఏం జరిగింది, నేనేం చేశాను' అంటూ ఆత్రంగా అడిగాడు. 'మీకు ఫోన్ తప్ప మరో లోకం లేదు. ఇంట్లో భార్యను, పిల్లను పట్టించుకోవడం లేదు. అందుకే ఆమె ఒంటరిగా ఫీలవుతుంది. మీ నుండి విడిపోవాలనుకుంటుంది" అన్నారు.

"నేను ఫోన్ చూడడం వల్ల నా భార్య ఇంతగా బాధ పడుతుందనే విషయం నాకు తెలియదు. నిజంగా నేను ఇప్పటి వరకు తన ఫీలింగ్స్ తెలుసుకునే ప్రయత్నం కూడా చేయలేదు. అయినా నేను ఇంట్లో ఉన్నప్పుడే ఫోన్ చూస్తాను. ఆఫీసుకు వెళితే ఫోన్ చూసే సమయమే ఉండదు. అందుకే ఇంట్లో చూస్తాను. అయితే దీని వల్ల నా భార్య ఇంతగా ఇబ్బంది పడుతుందని మీరు చెప్పిన తర్వాత తెలుసుకున్నాను. నిజంగానే ఫోన్ నాకు ఓ వ్యసనంగా మారిపోయింది.

పెండ్లి అయిన 25 ఏండ్ల తర్వాత నా భార్య నా నుండి విడాకులు అడుగుతుంది. అంటే నేను తనను ఎంతగా నిర్లక్ష్యం చేశానో అర్థమయింది. ఇన్నేండ్ల మా సంసారంలో నేను నా భార్యను ఒక్క మాట కూడా అనలేదు. తను కూడా నన్ను ఏమీ అనలేదు. ఇప్పటి వరకు మా మధ్య చిన్న గొడవ కూడా లేదు. అందరూ మమ్మల్ని చూసి భార్యాభర్తలంటే వీళ్ళలా అన్యోన్యంగా వుండాలి అనేవారు. అలాంటిది నా భార్య ఇప్పుడు ఇంత పెద్ద నిర్ణయం తీసుకుంది. అది కూడా నాతో చెప్పకుండా ఇక్కడి వరకు వచ్చి మీతో చెప్పుకుంది. అంటే ఆమెను నేను ఎంతగా బాధపెట్టానో. ఎప్పుడూ నవ్వుతూ గలగలా మాట్లాడే ఆమె ఈ మధ్య కాలంలో కాస్త డల్‌గా ఉంటుంది. దానికి కారణం నేనే అని అర్థం చేసుకోలేకపోయాను. తను అలా మూడీగా ఉంటే మూడ్‌స్వింగ్ అనుకున్నాను.

నా తప్పును నేను సరి చేసుకుంటాను. ఎప్పుడూ పిల్లలకు చెబుతుండేవాడిని రోజుకు రెండు గంటలు మాత్రమే ఫోన్ చూడాలని. ఇప్పుడు నేను కూడా అదే ఫాలో అవుతాను. నాకు నా భార్య కంటే ఏదీ ఎక్కువ కాదు. ఆమె తర్వాతనే మిగిలినవి. ఇకపై సుజాతను ప్రేమగా చూసుకుంటాను. ఫోన్‌కు దూరంగా ఉంటాను. అవసరమైనప్పుడు మాత్రమే ఉపయోగిస్తాను' అని చెప్పాడు.

నేను ఫోన్ చూడడం వల్ల నా భార్య ఇంతగా బాధ పడుతుందనే విషయం నాకు తెలియదు. నిజంగా నేను ఇప్పటి వరకు తన ఫీలింగ్స్ తెలుసుకునే ప్రయత్నం కూడా చేయలేదు. అయినా నేను ఇంట్లో ఉన్నప్పుడే ఫోన్ చూస్తాను. ఆఫీసుకు వెళితే ఫోన్ చూసే సమయమే ఉండదు. అందుకే ఇంట్లో చూస్తాను. అయితే దీని వల్ల నా భార్య ఇంతగా ఇబ్బంది పడుతుందని మీరు చెప్పిన తర్వాత తెలుసుకున్నాను.



భర్తలో వచ్చిన ఈ మార్పుకు సుజాత కూడా సంతోషించింది. ఇద్దరూ కలిసి సంతోషంగా ఇంటికి వెళ్ళారు. అప్పటి నుండి ఇద్దరూ ఆనందగా ఉంటున్నారు. ఏదైనా ఫోన్లో ముఖ్యమైనవి చూడాలి అనుకుంటే ఇద్దరూ కలిసి చూస్తున్నారు.

ఒక్క సుజాత జీవితంలోనే కాదు ఇటీవల కాలంలో ఎందరి జీవితాల్లోనే ఫోన్ ఒక శత్రువుగా మారిపోయింది. వ్యాసనం ఏదైనా సరే మనిషిని సర్వనాశనం చేస్తుంది. గతంలో వివాహేతన సంబంధాలు, జూదం, మద్యం మాత్రమ వ్యసనాలుగా ఉండేవి. ఆధునిక కాలంలో ఫోన్ కూడా ఓ వ్యసనంగా మారిపోయింది. ఈ వ్యసనాలకు దూరంగా ఉండాలి. వీటిని ఎవరికి వారే స్వయంగా నియంత్రించుకోవాలి. అప్పుడు జీవితం సంతోషంగా ఉంటుంది.

– వరలక్ష్మి, 9948794051



ఒత్తిడి దరి చేరకుండా...

ప్రస్తుత సమాజంలో మహిళలు ఇంటా, బయటా కొన్నిసార్లు మల్టీటాస్కింగ్ చేస్తున్నారు. అయితే ఇలా విశ్రాంతి లేకుండా నిరంతరాయంగా పనిచేస్తే ఒత్తిడి బారిన పడే ప్రమాదం ఉందంటారు నిపుణులు. అందుకే కొన్ని జాగ్రత్తలు పాటించమంటున్నారు.

- చేసే పని ఏదైనా ఇష్టంగా చేస్తే పెద్ద కష్టంగా అనిపించదు. అయితే ఒకే తరహా పని పదే పదే చేయాల్సి వచ్చినప్పుడో, అందులో కొత్తదనం లోపించినప్పుడో మాత్రం విసుగ్గా ఉంటుంది. తరచూ ఇదే పరిస్థితి ఎదురవుతుంటే అందులో నాణ్యతా దెబ్బతింటుంది. ఎప్పుడైనా ఇలాంటి పరిస్థితి మీకు ఎదురైతే దాన్ని కొనసాగించకండి. కొంత విరామం తీసుకోండి లేదా మీ దృష్టిని వేరే వ్యాపకం మీదకు మళ్లించండి. దీనివల్ల ఒత్తిడి దరిచేరదు. పనిని పునఃప్రారంభించాల్సి వచ్చినప్పుడు మునుపటి ఉత్సాహంతో అడుగులేయగలరు.
- ఇంటా, బయటా పనుల ఒత్తిడి పెరిగిపోయిందా? ఏవీ సకాలంలో పూర్తికావడం లేదా? అయినా సరే హైరానా పడిపోవద్దు. కాస్త నిదానంగా ఆలోచించండి. ముందు చేయాల్సిన పనులన్నీ ప్రాధాన్యతా క్రమంలో విభజించుకోండి. దేనికి ఎంత సమయం పడుతుందో అవగాహన తెచ్చుకోండి. అప్పుడు కష్టంగా ఉన్నవాటిని ముందూ, సులువైన వాటిని తర్వాతా చేస్తే మీ శ్రమ వృథాకాదు. అలసటా ఎదురుకాదు. ప్రణాళికతో చేస్తే సులువుగా ఎలాంటి పనులైనా పూర్తయిపోతాయి.
- అన్ని విషయాలూ అందరికీ తెలిసి ఉండాలనేం లేదు. నాకే అన్నీ తెలుసు, నేనైతేనే కరెక్ట్‌గా చేయగలను అని మీకు మీరు అనుకోవడం, ప్రతి పనినీ నెత్తిన వేసుకోవడం వల్ల అధికభారం, ఒత్తిడితప్ప పెద్దగా ప్రయోజనం ఏమీ ఉండదు. పైగా ఇలా చేసే పనుల్లో కొన్నిసార్లు కొత్తదనమూ లోపించొచ్చు. అందుకే ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవ్వండి. మీకంటే చిన్నవారు చెప్పినా తెలుసుకొని ప్రయోగాలూ చేయండి. అప్పుడు ఒత్తిడిని దాటి ఉత్సాహంగా ఉండగలరు. అలాగే ఇతరులకూ బాధ్యతల్ని అప్పగించి వారికీ పని నేర్పించగలిగితే సరి. స్ట్రెస్ ఉండదు. జీవితం సానుకూలంగా సాగిపోతుంది.

మోసం చేస్తే ఊరుకోం

నవతెలంగాణ-జనగామ



ఇందిరమ్మ మూడో విడత ఇండ్ల స్థలాల లబ్దిదారులను మోసం చేస్తే ఊరుకునేది లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. జనగామ జిల్లా బాణాపురంలోని మూడవ విడత ఇందిరమ్మ ఇండ్ల స్థలాల లబ్దిదారులకు నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద చేస్తున్న ఆందోళనకు శుక్రవారం తమ్మినేని వీరభద్రం సంఘీభావం తెలిపారు. సీపీఐ(ఎం) జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కాలనీ మొత్తం కాలినడకన తిరిగి సందర్శించడం, లబ్దిదారుల ఇబ్బందులను తమ్మినేని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో తమ్మినేని మాట్లాడారు. 2012 - 13 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం షామీర్‌పేట శివారు ప్రస్తుతం జనగామ పట్టణంలో 1144 మందికి పట్టాలిచ్చారని, ప్రస్తుతం వారిని సర్వేల పేరుతో మోసం చేసే కుట్ర జరుగుతున్నదని అన్నారు. పేదల సమస్యలను, త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి లబ్దిదారులకు న్యాయం జరిగే విధంగా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. పేద లబ్దిదారులకు సీపీఐ(ఎం) ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు 2018 సంవత్సరం నుంచి మూడవ విడత ఇందిరమ్మ లబ్దిదారులతో జరిపిన చర్చల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని తెలిపారు. ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తనట్టు ప్రవర్తించడంతో పార్టీ నాయకత్వం లబ్దిదారులకు అండగా నిలబడి పోరాటం చేస్తోందని తెలిపారు. లబ్దిదారుల విషయంలో హైకోర్టులో కేసు వేశారని, హైకోర్టు కూడా లబ్దిదారులకు ఇండ్లు ఇవ్వాలని చెప్పిందన్నారు. కానీ ప్రభుత్వ అధికారులు సర్వేల పేరుతో ఇండ్ల స్థలాల లబ్దిదారులను మోసం చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. పట్టాలు ఉన్న వారికి కాకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇస్తామని చెప్పడం దుర్మార్గం అన్నారు. ఒకరి పట్టా తీసుకొని ఇంకొకరికి ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. అ విషయంలో వారికి న్యాయం జరగకుంటే మళ్ళీ న్యాయస్థానాన్ని ఆశ్రయించటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కాగా, ఈ వారంలో సీఎంని కలిసే అవకాశం ఉందని, ఈ విషయాన్ని తప్పనిసరిగా ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేటట్టుగా కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్‌తో స్నేహం రాజకీయంగా బీజేపీతో వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రాతిపదికమీదే ఉందన్నారు. ఎన్నికల్లో స్నేహం ఉండే అవకాశం ఉన్నా సమస్యలపై పోరాటం పోరాటంగానే ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ.అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, ఇర్రి అహల్య, రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, బోట్ల శేఖర్, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్, బోడ నరేందర్, పి. ఉపేందర్, బి. చందు నాయక్, ఆఫీస్ ఇన్‌చార్జి బిట్ల గణేష్, మూడవ విడత లబ్దిదారుల సంఘం అధ్యక్షులు కళ్యాణం లింగం, పట్టణ కమిటీ బాల్నే వెంకటమల్లయ్య, పందిళ్ళ కళ్యాణి పల్లెర్ల లలిత, చిర్ర రజిత, పల్లెర్ల శంకర్, విష్ణు, ఏ. సురేష్, వినోద్, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ పటిష్టతకు సర్కారు చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

సెక్యూరిటీ ఆఫీసర్, జూనియర్ నెట్‌వర్క్ అడ్మినిస్ట్రేటర్, సీనియర్ ప్రోగ్రామర్, జూనియర్ ప్రోగ్రామర్, జూనియర్ సివిల్ జడ్జి క్యాడర్‌లో లా ఆఫీసర్ పోస్టులను మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జీవో నెంబర్ 37ను శుక్రవారం విడుదల చేశారు. టీఎస్‌పీఎస్సీని పటిష్టం చేసేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. నియామకాల ప్రక్రియ పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించేందుకు ఈ చర్యలు ఉపయోగపడతాయని వివరించారు.


పరీక్షల కంట్రోలర్‌గా బీఎం సంతోష్

టీఎస్‌పీఎస్సీ అదనపు కార్యదర్శిగా ఐఏఎస్ అధికారి బీఎం సంతోష్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. టీఎస్‌పీఎస్సీ పరీక్షల కంట్రోలర్‌గా బీఎం సంతోష్‌ను నియమిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆయన హెచ్‌జీసీఎల్ ఎండీగా, ఔటర్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టు డైరెక్టర్, ప్రత్యేక అధికారిగా బాధ్యతల్లో ఉన్నారు. ఆయన్ను ఆ బాధ్యతల నుంచి బదిలీ చేస్తున్నట్టు హెచ్‌ఎండీఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్ ఉత్తర్వులు విడుదల చేశారు.

డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని తిరిగి చేర్చాలి

- ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌లో కొన్ని భాగాల తొలగింపుపై శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తల డిమాండ్
- పాఠశాల విద్యకు 'ప్రమాదకరమైన మార్పు'గా అభివర్ణన
- 1,800 మంది సంతకాలతో లేఖ

న్యూఢిల్లీ : సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) పదో తరగతి పాఠ్యాంశాల్లోని సైన్స్ సిలబస్ నుంచి జీవ పరిణామ సిద్ధాంతాన్ని ఉపసంహరించాలని ఎన్‌సీఈఆర్‌టీ తీసుకున్న నిర్ణయంపై శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తలు ఆందోళన వ్యక్తంచేశారు. సైంటిఫిక్ టెంపర్‌ను అభివృద్ధి చేసుకోవడం కోసం పరిణామ ప్రక్రియను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. దీని గురించి విద్యార్థులకు తెలియజేయకపోవడాన్ని తప్పుబట్టారు. సెకండరీ ఎడ్యుకేషన్‌లో డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా సభ్యులుగల స్వచ్ఛంద సంస్థ బ్రేక్‌త్రూ సైన్స్ సొసైటికి చెందిన ఈ శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తలుంతా ఈ మేరకు ఎన్‌సీఈఆర్‌టీకి బహిరంగ లేఖ రాశారు. పదో తరగతి సిలబస్ నుంచి బయోలాజికల్ ఎవల్యూషన్ థియరీని తొలగించాలని కేంద్రం ఉన్నత పాఠశాల పాఠ్యప్రణాళిక బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని విమర్శించారు. ఇది పాఠశాల సైన్స్ విద్యకు 'ప్రమాదకరమైన మార్పు' అని పేర్కొన్నారు.ఈ లేఖపై దాదాపు 1,800 మంది సైంటిస్టులు, సైన్స్ టీచర్లు, విద్యావేత్తలు సంతకాలు చేశారు. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్), ఐఐటీలు వంటి ప్రముఖ సంస్థలకు చెందినవారంతా ఇందులో ఉన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నుంచి భౌతిక శాస్త్రవేత్త సౌమిత్రో బెనర్జీ, బెంగుళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ నుంచి జీవశాస్త్రవేత్త రాఘవేంద్ర గడగ్కర్, బెంగళూరు నేషనల్ సెంటర్ ఫర్ బయోలాజికల్ సైన్సెస్ డైరెక్టర్, జీవశాస్త్రవేత్త ఎల్.ఎస్ శశిధర, ముంబయి హెూమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ నుంచి ఖగోళ భౌతిక శాస్త్రవేత్త అనికేత్ సూలే, ఐఐఎస్ఈఆర్ పూణే నుంచి జీవశాస్త్రవేత్త సుధా రాజమణి తదితరులు ఉన్నారు. ఎన్‌సిఇఆర్‌టి డైరెక్టర్‌కు ఇమెయిల్ పంపారు.



సైన్స్ ప్రాథమిక ఆవిష్కరణ గురించి విద్యార్థులకు తెలియకపోతే, వారి ఆలోచనా ధోరణి కుంటుపడుతుందని తెలిపారు. పరిణామ జీవ శాస్త్రాన్ని అర్థం చేసుకోవడం, దానిపై పట్టు సంపాదించడం జీవ శాస్త్రంలోని ఉప శాఖలకు చాలా ముఖ్యమనీ, అంతేకాకుండా, మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికీ చాలా కీలకమని తెలిపారు. సమాజాలుగా, దేశాలుగా మనం ఎదుర్కొంటున్న అనేక సమస్యలతో మనం ఏ విధంగా వ్యవహరించాలనే అంశాన్ని అత్యధికంగా ప్రభావితం చేసే శాస్త్ర విభాగం పరిణామ జీవ శాస్త్రమని పేర్కొన్నారు. ఔషధాలు, వైద్య రంగం నుంచి ఎపిడమియాలజీ, ఎకాలజీ, పర్యావరణం వంటివాటి నుంచి మానసిక ఆరోగ్య శాస్త్రం వరకు అన్నింటిలోనూ ఏ విధంగా వ్యవహరించాలో నిర్ణయించుకోవడంపై అత్యధిక ప్రభావం చూపే శాస్త్ర విభాగం జీవ పరిణామ శాస్త్రమని తెలిపారు. తోటి మానవులను మనం ఏవిధంగా అర్థం చేసుకోవాలి? జీవితంలో వారి స్థానం ఏమిటి? అనే అంశాలకు కూడా దీనితో సంబంధం ఉందన్నారు. మనలో చాలా మంది బాహాటంగా తెలుసుకోకపోయినప్పటికీ, ఏదైనా మహమ్మారి ఏ విధంగా వృద్ధి చెందుతుంది? కొన్ని జీవులు ఎందుకు అంతరించిపోతున్నాయి? వంటి అనేక ఇతర ముఖ్యమైన అంశాల గురించి మనం అర్థం చేసుకోవడానికి సహజ ఎంపిక సిద్ధాంతాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఎన్‌సీఈఆర్‌టీ ఇటీవల విడుదల చేసిన డాక్యుమెంట్‌లో పదో తరగతి పాఠ్య పుస్తకాల్లో సైన్స్ సబ్జెక్టులో చాప్టర్-9ని కేవలం 'హెరెడిటీ'గా మాత్రమే ఉంచినట్టు తెలిపింది. అంతకుముందు ఈ చాప్టర్ 'హెరెడిటీ అండ్ ఇవల్యూషన్'గా ఉండేది. ఈ చాప్టర్ నుంచి తొలగించిన భాగాల్లో, చార్లెస్ రాబర్ట్ డార్విన్, ఆరిజిన్ ఆఫ్ లైఫ్ ఆన్ ఎర్త్, మాలెక్యులార్ ఫైలోజెనీ, ఇవల్యూషన్, ట్రేసింగ్ ఇవల్యూషనరీ రిలేషన్‌షిప్స్ వంటివి ఉన్నాయి.

సత్యపాల్ మాలిక్‌కు సీబీఐ నోటీసులు

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీసర్కారుపై ఆరోపణలు చేస్తున్న జమ్మూకాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఇన్సూరెన్స్ స్కామ్ కేసులో దర్యాప్తు జరుపుతున్న సీబీఐ.. ఈ కేసులో సత్యపాల్ మాలిక్‌కు ఉన్న సంబంధంపై తాజా చర్యకు దిగింది. అయితే, సీబీఐ నోటీసులపై సత్యపాల్ మాలిక్ స్పందించారు. కొన్ని వివరణల కోసం అక్బర్ రోడ్‌లోని సంస్థ గెస్ట్ హౌజ్‌కు రావాల్సిందిగా సీబీఐ తనను అడిగిందని ఆయన చెప్పారు. అయితే, తాను రాజస్థాన్‌కు వెళు న్నందునన తాను అందుబాటులో ఉండే 27, 29 తేదీలను వారికి (సీబీఐ) ఇచ్చానని తెలిపారు. ఆరెస్సెస్ నేతకు చెందిన ఫైల్‌తో పాటు 'అంబానీ'కి చెందిన ఫైల్.. మొత్తం రెండు ఫైల్‌లు క్లియర్ చేయడానికి తనకు రూ. 300 కోట్లు ఆఫర్ చేశారని 2021లో అక్టోబర్‌లో సత్యపాల్ మాలిక్ ఆరోపించారు. అయితే, ఆ ఫైల్‌లు ఏమిటనేది మాత్రం ఆయన వెల్లడించలేదు.

ఈ ఆరోపణల ఆధారంగా ఏప్రిల్‌లో సీబీఐ రెండు కేసులను నమోదు చేసి 14 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించింది. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ (ఆర్‌జీఐసీ), చీనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్ట్ ప్రయివేటు లిమిటెడ్ (సీవీపీపీపీఎల్)కు చెందిన అధికారులపై సీబీఐ కేసు నమోదు చేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగులకు ఆరోగ్య బీమాను కల్పించే ఆర్‌జీఐసీ డీల్‌ను 2018లో సత్యపాల్ మాలిక్ రద్దు చేశారు. అయితే, ఈ ముడుపుల కేసుకు సంబంధించి సత్యపాల్ మాలిక్‌ను సీబీఐ గతేడాది ప్రశ్నించిన విషయం తెలిసిందే. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు జమ్మూకాశ్మీర్‌లోని పుల్వామాలో చోటు చేసుకున్న ఉగ్రదాడి విషయంలో మోడీ సర్కారు తీరును, కొన్ని సంచలన విషయాలను సత్యపాల్ మాలిక్ కొన్ని రోజుల క్రితం వెల్లడించిన విషయం తెలిసిందే.

లౌకికవాదాన్ని కాపాడేందుకు కట్టుబడి ఉన్నాం..

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గంగా జమునా సంస్కృతికి తెలంగాణ నేల ఆలవాలమని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఈ క్రమంలో లౌకికవాదాన్ని, మత సామరస్యాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం ఈ మేరకు సందేశాన్ని విడుదల చేశారు. ఉపవాస దీక్షల ద్వారా పరిఢవిల్లిన క్రమశిక్షణ, సహోదరత్వం, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన స్ఫూర్తితో 'ఈద్ ఉల్ ఫితర్...' పర్వదిన వేడుకలను కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని సీఎం ఆకాంక్షించారు.

రహదార్ల చెంతనే అత్యవసర వైద్యం

- మూడుస్థాయిల్లో ఆరు రకాల వైద్య సేవలు
- ట్రామా, గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్స్, మాతాశిశు చికిత్స
- రాష్ట్రవ్యాప్తంగా 55 కేంద్రాల ఏర్పాటు
- తెలంగాణ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఇనిషియేషన్ (టెరి)కి ప్రభుత్వ శ్రీకారం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ముఖ్యమంత్రి కేసీఆర్ మార్గనిర్దేశనంలో అమలు చేస్తున్న విప్లవాత్మకమైన విధానాల వల్ల వైద్యారోగ్య రంగంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానానికి చేరింది. ఇతర రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా నిలిచే మరో నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. అత్యవసర వైద్య సేవలు మరింత చేరువ చేసేందుకు తెలంగాణ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఇనిషియేషన్ (టెరి)ని ఏర్పాటు చేస్తున్నది. రాష్ట్ర వైద్యాధికారులు, తమిళనాడు తరహా విధానంపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, ఇక్కడి అవసరాలకు అనుగుణంగా, రూపొందించిన నూతన నివేదికపై మంత్రి హరీశ్ రావు ఇటీవల సమీక్షించారు. ప్రకృతి విపత్తులు, రోడ్డు ప్రమాదాలు, పని ప్రదేశాల్లో ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు సహా గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, మాతా శిశు అత్యవసర సేవలు, మెడికల్, సర్జికల్ ఎమర్జెన్సీ వంటి ఆరు రకాల ప్రమాద బాధితులకు అవసరమైన వైద్యాన్ని తక్షణం అందించాలని నిర్ణయించింది. తద్వారా ప్రాణ నష్టాన్ని సాధ్యమైనంతవరకు నివారించడమే దీని ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించింది. ఎమర్జెన్సీ విభాగానికి వచ్చే కేసుల్లో అత్యధికంగా 24 శాతం ట్రామా, రోడ్డు ప్రమాద బాధితులుంటున్నారు. ఆస్పత్రిలో చేరకముందు జరుగుతున్న 35 శాతం మరణాలకు, చేరిన 24 గంటల్లోపు జరిగే 40 శాతం ట్రామా మరణాలకు రక్తస్రావం కారణమవుతున్నది. ప్రీ హాస్పిటల్, ఎమర్జెన్సీ సర్వీసెస్, రిహాబిలిటేషన్, సర్జరీ, స్పెషలిస్ట్, ఇన్వెస్టిగేషన్ ఫెసిలిటీస్ మధ్య సమన్వయం లోపం కారణంగా మరణాల రేటు ఎక్కువగా ఉన్నట్టు గుర్తించింది. సకాలంలో స్పందించడం ద్వారా 30 నుంచి 40 శాతం హాస్పిటల్ మరణాలను నివారించొచ్చని పలు అధ్యయనాలు చెప్తున్నాయి. ఈ క్రమంలో అన్ని జిల్లాల్లోని ప్రధాన రహదార్లను కలుపుకునేలా 55 ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అవి ఏర్పాటు చేసే 55 ఆస్పత్రుల్లో నిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, 17 టీచింగ్ ఆస్పత్రులు, 21 జిల్లా ఆస్పత్రులు, 16 ఏరియా ఆస్పత్రులున్నాయి. రాష్ట్రంలోని అన్ని రహదార్లు కవరయ్యేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. రోడ్డు, ఇతర ప్రమాదాల్లో గాయపడిన వారికి, గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్స్‌కు గురైన వారికి, మాతా శిశు అత్యవసర సేవలు, మెడికల్, సర్జికల్ ఎమర్జెన్సీ సేవలు ఈ ట్రామా కేర్ సెంటర్ల ద్వారా అందిస్తారు. ప్రీ హాస్పిటల్, ఇంట్రా హాస్పిటల్ సేవలుగా విభజించి ఈ సేవలను అందిస్తారు.

ప్రీ హాస్పిటల్ సేవలు..

ప్రీ హాస్పిటల్‌లో భాగంగా ప్రమాద బాధితులను సురక్షితంగా ఆస్పత్రికి చేర్చుతారు. ఇందులో భాగంగా ప్రమాద ఘటన స్థలికి వేగంగా 108 అంబులెన్స్ చేరేలా అత్యాధునిక టెక్నాలజీని వినియోగిస్తారు. అత్యవసర సేవలు అందించే శిక్షణ పొందిన పారామెడికల్ సిబ్బంది, సీపీఆర్, ఏఈడీ చేసేందుకు వీలుగా వైద్య పరికరాలుంటాయి. ప్రస్తుతం 426 అంబులెన్సులుండగా, 292 వాహనాల్లో ఏఈడీలున్నాయి. మిగతా 133 వాహనాలను త్వరలో ఏర్పాటు చేస్తారు. 108 వాహనంలోకి బాధితుడిని తీసుకోగానే అతడి ఆరోగ్య పరిస్థితిని వెంటనే ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈ వివరాలు సమీపంలోని ఆస్పత్రికి చేరగానే అత్యవసర విభాగం వైద్యులు అవసరమైన చికిత్సను అందించేందుకు ఏర్పాట్లు చేసుకుని సిద్ధంగా ఉంటారు.

ఇంట్రా హాస్పిటల్ కేర్

ట్రామా కేర్ ఏర్పాటు చేయనున్న ఆస్పత్రుల్లో నూతన మార్పులు చేయనున్నారు. అంబులెన్స్ సులభంగా వచ్చి పోయేలా ఏర్పాటు చేయడంతోపాటు, దిగగానే ఎమర్జెన్సీ సేవలు అందేలా సదుపాయం కల్పిస్తారు. ఎమర్జెన్సీ విభాగం సులువుగా గుర్తించేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేస్తారు. ప్రత్యేక ఓపీ సేవలను కొనసాగిస్తారు. కుర్చీలు, స్ట్రెచర్లు, ట్రాలీలు, వీల్ చైర్లు వంటివి ఎమర్జెన్సీ వద్ద అందుబాటులో ఉంచుతారు. క్యాజువాలిటీ డిపార్ట్‌మెంట్లను ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్లుగా మార్చుతారు. ఎమర్జెన్సీ విభాగంలో డెడికేటెడ్ ట్రయాజ్‌లో నాలుగు క్లినికల్ మేనేజ్‌మెంట్ జోన్లను ఏర్పాటు చేస్తారు. ఎరుపు, పసుపు, ఆకుపచ్చ, నలుపు రంగుల సూచీలతో విభజిస్తారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితి తీవ్రత ఆధారంగా అవసరమైన చికిత్సను అందించేందుకు దోహదపడుతుంది. ట్రయాజ్‌లో మల్టీ పారామీటర్ మానిటర్లు, మెడికల్ గ్యాస్ ఔట్ లెట్లు, ఇతర వైద్య సదుపాయాలుంటాయి. ఐపీహెచ్‌ఎస్-ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ ప్రకారం, 5000 చదరపు అడుగుల్లో 10 పడకల ఈఎండీ ఏర్పాటు చేస్తారు. ల్యాబ్‌లు, సర్జికల్ థియేటర్లు కూడా ఇందులో ఉంటాయి. ఎమర్జెన్సీ విభాగంలో టీచింగ్ ఆస్పత్రుల్లో 30 బెడ్లు, టీవీవీపీ ఆస్పత్రుల్లో పడకల సామర్థ్యాన్ని బట్టి 5,10,15,20 బెడ్లను ఎమర్జెన్సీకి కేటాయిస్తారు. ఆటోక్లేవ్ మిషన్, మొబైల్ ఎక్స్‌రే, ఈ ఫాస్ట్, సక్షన్ ఆపరేటర్స్, డిఫ్రిబ్రిలేటర్స్, సీ ఆర్మ్, అల్ట్రాసోనోగ్రఫీ, అల్ట్రా సౌండ్, సీటీ స్కాన్, వెంటిలేటర్లు, ఓటీ ఎక్విప్‌మెంట్ వంటి అవసరమైన, అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకుంటారు. మొత్తం 7 విభాగాలకు చెందిన స్పెషాలిటీ వైద్యులు, 7 విభాగాల నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది ఒక్కో ట్రామా కేర్ సెంటర్‌లో ఉంటారు. మొదటి స్థాయిలో 237 మంది, రెండోస్థాయిలో 101 మంది, మూడోస్థాయిలో 73 మంది ఉండి సేవలందిస్తారు. వారికి జిల్లా స్థాయిలోనే ప్రత్యేక శిక్షణ ఇచ్చి, సర్టిఫికేట్లను అందజేస్తారు.కాగా ట్రామా కేంద్రాల ద్వారా ఎమర్జెన్సీ వైద్య సేవలు అందించనున్నట్టు మంత్రి హరీశ్ రావు తెలిపారు.

CYIENT

CYIENT LIMITED

Regd. Office: 4th Floor, 'A' Wing, Plot No. 11, Software Units Layout, Infocity, Madhapur, Hyderabad – 500 081. Telangana, India.
Ph: 040- 67641322, Fax: 040 – 66624368. Email: company.secretary@cyient.com; Website: www.cyient.com
CIN: L72200TG1991PLC013134

Statement of Audited Consolidated and Standalone Financial Results for the Quarter and Year Ended March 31, 2023 (₹ in Millions)

Sl. No.	Particulars	Consolidated results					Standalone results				
		Quarter Ended			Year Ended		Quarter Ended			Year Ended	
		31-Mar-23	31-Dec-22	31-Mar-22	31-Mar-23	31-Mar-22	31-Mar-23	31-Dec-22	31-Mar-22	31-Mar-23	31-Mar-22
		Audited (refer note 8)	Unaudited	Audited (refer note 8)	Audited	Audited	Audited (refer note 8)	Unaudited	Audited (refer note 8)	Audited	Audited
1	**Income**										
	(a) Revenue from operations	17,514	16,182	11,812	60,159	45,344	5,972	6,053	4,768	22,279	17,505
	(b) Other income (refer note 3)	5	275	494	814	1,121	176	215	2,074	822	2,753
	Total income	**17,519**	**16,457**	**12,306**	**60,973**	**46,465**	**6,148**	**6,268**	**6,842**	**23,101**	**20,258**
2	**Expenses**										
	(a) Employee benefits expense	8,414	8,251	5,772	30,260	22,665	3,080	3,119	2,476	11,964	8,954
	(b) Cost of materials consumed	2,278	1,662	1,402	6,839	5,881	-	-	-	-	-
	(c) Changes in inventories of finished goods, stock-in-trade and work-in-progress	31	113	(18)	125	(175)	-	-	-	-	-
	(d) Finance costs	262	263	104	1,000	393	50	44	27	166	104
	(e) Depreciation and amortisation expense	726	699	429	2,566	1,922	283	271	230	1,135	967
	(f) Other expenses	3,571	3,323	2,532	12,904	8,795	1,341	1,360	990	5,213	3,423
	Total expenses	**15,282**	**14,311**	**10,221**	**53,694**	**39,481**	**4,754**	**4,794**	**3,723**	**18,478**	**13,448**
3	**Profit before share of profit/ (loss) from joint venture, exceptional items and tax (1-2)**	2,237	2,146	2,085	7,279	6,984	1,394	1,474	3,119	4,623	6,810
4	Share of profit/loss from joint venture	-	-	-	-	-	-	-	-	-	-
5	**Profit before exceptional items and tax (3+4)**	**2,237**	**2,146**	**2,085**	**7,279**	**6,984**	**1,394**	**1,474**	**3,119**	**4,623**	**6,810**
6	Exceptional items (refer note 4)	162	89	-	467	-	-	-	-	-	-
7	**Profit before tax (5-6)**	**2,075**	**2,057**	**2,085**	**6,812**	**6,984**	**1,394**	**1,474**	**3,119**	**4,623**	**6,810**
8	**Tax expense**										
	(a) Current tax	503	565	465	2,016	1,692	246	380	266	1,099	1,162
	(b) Deferred tax	(60)	(68)	78	(348)	69	29	(19)	(21)	(24)	(43)
	Total tax expense	**443**	**497**	**543**	**1,668**	**1,761**	**275**	**361**	**245**	**1,075**	**1,119**
9	**Net Profit for the period/year (7-8)**	**1,632**	**1,560**	**1,542**	**5,144**	**5,223**	**1,119**	**1,113**	**2,874**	**3,548**	**5,691**
	Attributable to:										
	Shareholders of the Company	**1,632**	**1,560**	**1,542**	**5,144**	**5,223**	**1,119**	**1,113**	**2,874**	**3,548**	**5,691**
	Non-Controlling interest	-	-	-	-	-	-	-	-	-	-
10	**Other comprehensive income**										
	Items that will not be reclassified subsequently to statement of profit and loss										
	(a) Remeasurements of the net defined benefit liability	(46)	1	5	(56)	(52)	(55)	1	5	(64)	(47)
	(b) Equity instruments through other comprehensive income	(1)	-	(1)	(1)	(1)	(1)	-	(1)	(1)	(1)
	(C) Income tax relating to items that will not be reclassified to statement of profit and loss	11	-	(1)	14	11	14	(1)	(1)	16	10
	Items that will be reclassified subsequently to statement of profit and loss										
	(a) Exchange differences in translating the financial statements of foreign operations	296	522	152	854	57	-	-	-	-	-
	(b) Effective portion of gain/(loss) on designated portion of hedging instruments in a cash flow hedge	156	(443)	(193)	(305)	6	156	(443)	(193)	(305)	6
	(c) Income tax relating to items that will be reclassified to statement of profit and loss	(33)	105	67	96	(2)	(33)	105	67	96	(2)
		383	**185**	**29**	**602**	**19**	**81**	**(338)**	**(123)**	**(258)**	**(34)**
	Attributable to:										
	Shareholders of the Company	**383**	**185**	**29**	**602**	**19**	**81**	**(338)**	**(123)**	**(258)**	**(34)**
	Non-controlling interests	-	-	-	-	-	-	-	-	-	-
11	**Total comprehensive income (9+10)**	**2,015**	**1,745**	**1,571**	**5,746**	**5,242**	**1,200**	**775**	**2,751**	**3,290**	**5,657**
	Attributable to:										
	Shareholders of the Company	**2,015**	**1,745**	**1,571**	**5,746**	**5,242**	**1,200**	**775**	**2,751**	**3,290**	**5,657**
	Non-controlling interests	-	-	-	-	-	-	-	-	-	-
12	**Paid up equity share capital [Face Value of ₹ 5 per share]**				**553**	**552**				**553**	**552**
13	**Other equity**				**34,114**	**30,614**				**26,476**	**25,435**
14	Earnings Per Share [Face Value of ₹ 5 per share]*										
	(a) Basic (in ₹)	14.91	14.26	14.12	47.03	47.75	10.22	10.17	26.32	32.44	52.03
	(b) Diluted (in ₹)	14.79	14.17	14.03	46.71	47.54	10.14	10.11	26.16	32.22	51.80

* EPS for the quarterly periods are not annualised.

Balance Sheet: (₹ in Millions)

Particulars	Consolidated As at		Standalone As at	
	31-Mar-23	31-Mar-22	31-Mar-23	31-Mar-22
	Audited	Audited	Audited	Audited
ASSETS				
Non-current assets				
Property, plant and equipment	4,481	4,540	2,453	2,561
Right of use assets	2,770	2,247	1,405	1,064
Capital work-in-progress	27	134	2	70
Goodwill	16,363	6,185	110	-
Other intangible assets	4,632	477	775	148
Intangible assets under development	418	-	-	-
Financial assets				
(a) Investments	3,463	3,582	13,376	8,047
(b) Loans	-	-	1,196	1,111
(c) Other financial assets	249	257	177	179
Deferred tax assets (net)	482	248	339	203
Income tax assets (net)	321	876	238	763
Other non-current assets	362	355	153	207
Total non-current assets	**33,568**	**18,901**	**20,224**	**14,353**
Current assets				
Inventories	4,358	2,790	-	-
Financial assets				
(a) Investments	1,718	866	1,718	866
(b) Trade receivables	11,271	7,333	7,075	4,589
(c) Cash and cash equivalents	6,215	12,157	1,152	8,748
(d) Other bank balances	979	509	1	1
(e) Loans	-	-	543	540
(f) Other financial assets	4,527	3,476	2,146	1,744
Other current assets	2,845	1,841	1,120	1,021
Total current assets	**31,913**	**28,972**	**13,755**	**17,509**
Total assets	**65,481**	**47,873**	**33,979**	**31,862**
EQUITY AND LIABILITIES				
Equity				
Equity share capital	553	552	553	552
Other equity	34,114	30,614	26,476	25,435
Equity attributable to Shareholders of the Company	**34,667**	**31,166**	**27,029**	**25,987**
Non-controlling interests	(32)	(32)	-	-
Total equity	**34,635**	**31,134**	**27,029**	**25,987**
Non-current liabilities				
Financial Liabilities				
(a) Borrowings	4,939	23	-	-
(b) Trade payables				
(i) total outstanding dues of micro enterprises and small enterprises	-	-	-	-
(ii) total outstanding dues of creditors other than micro enterprises and small enterprises	-	63	-	63
	63	-	63	-
(c) Lease liabilities	1,960	1,732	1,026	798
(d) Other financial liabilities	1,270	345	2	28
Provisions	1,616	1,347	1,004	1,052
Deferred tax liabilities (net)	830	345	-	-
Other non-current liabilities	-	261	-	-
Total non-current liabilities	**10,615**	**4,116**	**2,032**	**1,941**
Current liabilities				
Financial liabilities				
(a) Borrowings	4,397	3,241	-	-
(b) Trade payables				
(i) total outstanding dues of micro enterprises and small enterprises	89	53	8	21
(ii) total outstanding dues of creditors other than micro enterprises and small enterprises	7,053	5,206	3,114	2,577
	5,206	4,460	2,577	2,741
(c) Lease liabilities	882	738	337	358
(d) Other financial liabilities	2,038	425	253	136
Income tax liabilities (net)	570	350	134	114
Provisions	1,137	414	409	210
Other current liabilities	4,065	2,196	663	518
Total current liabilities	**20,231**	**12,623**	**4,918**	**3,934**
Total liabilities	**30,846**	**16,739**	**6,950**	**5,875**
Total equity and liabilities	**65,481**	**47,873**	**33,979**	**31,862**

NOTES:

1. The above statement of audited consolidated and standalone financial results of Cyient Limited ("the Company"), which have been prepared in accordance with the Indian Accounting Standards ('Ind AS') prescribed under Section 133 of the Companies Act, 2013 ("the Act") read with relevant rules issued thereunder, other accounting principles generally accepted in India and guidelines issued by the Securities and Exchange Board of India ("SEBI") were reviewed and recommended by the Audit Committee and approved by the Board of Directors at their meetings held on April 19, 2023 and April 20, 2023 respectively. The Statutory Auditors have expressed an unmodified opinion on the consolidated and standalone financial results.

   Consolidated and standalone audited statement of cash flows are attached in Annexure - 1(A) and Annexure - 1(B) respectively.

2. (i) Pursuant to Share Purchase Agreement ('SPA') dated April 26, 2022 and its amendment, the Company through its wholly owned subsidiary, Cyient Singapore Private Limited, Singapore has acquired 100% of the issued capital of Grit Consulting Pte Ltd, Singapore ('Grit') for an upfront cash consideration of ₹ 1,380 Mn and earn out payments based on future performance over the next two years. Consequent to this acquisition, Grit became a wholly-owned step-down subsidiary of the Company with effect from April 29, 2022 upon satisfactory completion of the closing conditions under the SPA and has been consolidated with effect from April 29, 2022. The Group has completed the purchase price allocation and recognised ₹ 826 Mn towards the fair value of net assets acquired and ₹ 1,697 Mn towards Goodwill. The acquisition pertains to the Company's Services Segment.

   (ii) Pursuant to Share Purchase Agreement ('SPA') dated June 6, 2022, the Company through its wholly owned subsidiary, Cyient Europe Limited, United Kingdom ('Cyient UK') has acquired 100% of the issued capital of Celfinet - Consultoria EM Telecomunicacoes, S.A, Portugal ('Celfinet') for an upfront cash consideration of ₹ 1,977 Mn and earn out payments based on future performance over the next two years. Consequent to this acquisition, Celfinet became a wholly-owned step-down subsidiary of the Company with effect from June 30, 2022 upon satisfactory completion of the closing conditions under the SPA and has been consolidated with effect from that date. The Group has completed the purchase price allocation and recognised ₹ 1,158 Mn towards the fair value of net assets acquired and ₹ 2,368 Mn towards Goodwill. The acquisition pertains to the Company's Services Segment.

   (iii) In the quarter ended June 30, 2022, the Company entered into a business purchase agreement with Klaus IT Solutions Private Limited which also entailed the movement of manpower to the Company at a consideration of ₹ 850 Mn.

   (iv) Pursuant to Share Purchase Agreement ('SPA') dated April 22, 2022, the Company through its wholly owned subsidiary, Cyient UK has acquired 100% of the issued capital of Sentiec Oyj, Finland (Citec) for an upfront cash consideration of ₹ 5,667 Mn. Consequent to this acquisition, Citec along with its subsidiaries became wholly-owned step-down subsidiaries of the Company with effect from September 1, 2022 upon satisfactory completion of the closing conditions under the SPA and has been consolidated with effect from that date. The Group has completed the purchase price allocation and recognised ₹ 1,428 Mn towards the fair value of net assets acquired and ₹ 5,168 Mn towards Goodwill. The acquisition pertains to the Company's Services Segment.

3. Other income includes: (₹ in Millions)

Particulars	Quarter ended			Year ended	
i. Net foreign exchange gain/(loss)	31-Mar-23	31-Dec-22	31-Mar-22	31-Mar-23	31-Mar-22
Standalone results	(21)	128	181	223	378
Consolidated results	(184)	176	209	229	416

   ii. During the quarter and year ended March 31, 2022, the Company received a dividend of ₹ 1,711 Mn from Cyient Inc, its wholly owned subsidiary and the same is recognised as 'Other income' in the standalone financial results.

4. Exceptional items:

   In the earlier period, a consolidated civil class action antitrust lawsuit was filed in a U.S. District Court, against one of the Company's US subsidiaries, among various other companies. It is alleged in the suit that the defendants agreed to restrict the employment of individuals. The Company's US subsidiary has incurred legal costs of ₹ 162 Mn ($ 2 Mn) and ₹ 467 Mn ($ 5.8 Mn) on the antitrust lawsuit for the quarter and year ended March 31, 2023 respectively. Based on the information available to date, we do not believe that the aforesaid matter will have any material adverse effect on the Company's operations, financial condition, or liquidity."

5. During the quarter and year ended March 31, 2023, the Company has allotted 56,308 and 257,590 equity shares of ₹ 5 each respectively, consequent to the exercise of the stock options by the associates of the Company under the Associate Stock Option Plan.

6. The Board of Directors at their meeting held on October 13, 2022 declared an interim dividend of ₹ 10 per share on face value of ₹ 5 each, total aggregating to ₹ 1,105 Mn and at their meeting held on April 20, 2023 recommended final dividend of ₹ 16 per share on face value of ₹ 5 each, aggregating to ₹ 1,769 Mn.

7. Segment Reporting: (₹ in Millions)

Particulars	Quarter Ended			Year Ended	
	31-Mar-23	31-Dec-22	31-Mar-22	31-Mar-23	31-Mar-22
	Audited (refer note 8)	Unaudited	Audited (refer note 8)	Audited	Audited
Segment revenue					
Services	14,482	13,798	9,836	50,963	37,541
Design Led Manufacturing	3,033	2,384	1,976	9,209	7,815
Total	**17,515**	**16,182**	**11,812**	**60,172**	**45,356**
Less : Inter segment revenue	1	-	-	13	12
Revenue from operations	**17,514**	**16,182**	**11,812**	**60,159**	**45,344**
Segment results					
Services	2,180	1,988	1,590	6,780	5,753
Design Led Manufacturing	300	181	243	724	646
Total	**2,480**	**2,169**	**1,833**	**7,504**	**6,399**
Less :					
Finance costs	262	263	104	1,000	393
Exceptional items (refer note 4)	162	89	-	467	-
Add:					
Other unallocable income (net of unallocable expenditure)	19	240	356	775	978
Share of profit/ (loss) from joint venture	-	-	-	-	-
Profit before tax	**2,075**	**2,057**	**2,085**	**6,812**	**6,984**

Particulars	As at		
	31-Mar-23	31-Dec-22	31-Mar-22
	Audited	Unaudited	Audited
Capital employed (Segment assets - Segment liabilities)			
Segment assets			
Services	40,451	39,366	19,417
Design Led Manufacturing	11,708	11,458	9,802
Unallocable	13,322	11,310	18,654
Total Segment Assets	**65,481**	**62,134**	**47,873**
Segment liabilities			
Services	12,207	11,329	7,004
Design Led Manufacturing	4,802	4,332	3,172
Unallocable	13,837	13,956	6,563
Total Segment Liabilities	**30,846**	**29,617**	**16,739**

NOTES:

Segment information is presented for the "consolidated financial results" as permitted under the Ind AS 108 - 'Operating Segments'. The Chief Operating Decision Maker (CODM) reviews the business as two operating segments - 'Services' and 'Design led Manufacturing' (DLM).

Effective April 1, 2022, the Group has re-organised its business units within the services segment into ARC (Aero, Rail & Communication), MEU (Mining Energy & Utilities) and NGA (New Growth Areas such as HiTech, Automotive, Semicon and Medical Technologies) while the Digital, Embedded Solutions are across all the Business Units. The DLM (Design Led Manufacturing) segment is engaged in providing electronic manufacturing solutions predominantly in the fields of ARC, Energy and Medical Technologies as well as Digital Services & Solutions.

The DLM segment includes Cyient DLM Limited (formerly Cyient DLM Private Limited), Cyient Solutions and Systems Private Limited and Aerospace Tooling and Parts division of Cyient Defense Services Inc, USA.

8. The figures for the quarter ended March 31, 2023 and quarter ended March 31, 2022 are the balancing figures between the audited figures in respect of the full financial year ended March 31, 2023 and March 31, 2022, respectively and published year to date figures upto third quarter December 31, 2022 and December 31, 2021, respectively which were subjected to a limited review.

   Previous period/year figures have been regrouped/reclassified, where necessary, to confirm to the current period/year classification. Current quarter/year numbers may not be strictly comparable with comparative numbers due to the acquisitions in the year ended March 31, 2023 (refer note 2).

Place: Hyderabad
Date : April 20, 2023

for CYIENT LIMITED
Sd/-
KRISHNA BODANAPU
Excecutive Vice Chairman and
Managing Director

For a detailed investor update please visit our website: **www.cyient.com** or mail to **company.secretary@cyient.com**

పసిడి డిమాండ్‌కు దెబ్బ

- అధిక ధరల ప్రభావం
- అక్షయ తృతీయ అమ్మకాల్లో పతనమే..!
- **10 గ్రాముల ధర రూ.60,550**

హైదరాబాద్: బంగారం ధర రికార్డ్ స్థాయిలో పెరగడంతో డిమాండ్ పై ప్రతికూల ప్రభావం పడుతోంది. 10 గ్రాముల పసిడి ధర రూ.60 వేలు దాటిన నేప థ్యంలో సామాన్యులు కొనలేక పోతున్నారు. హెచ్చు ధరలతో ఈ ఏడాది అక్షయ తృతీయ అమ్మకాలు తగ్గొచ్చని బులియన్ వర్గాలు, వ్యాపారు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈసారి అమ్మకాలు కనీసం 20 శాతం పడిపోవచ్చని ఆభరణాల వర్తకులు అభిప్రాయపడుతున్నారు. ఏప్రిల్ 22న అక్షయ తృతీయ రోజున రిటైలర్లకు నిరాశనే ఎదురుకానుందని భావిస్తు న్నారు. గతేడాదితో పోల్చితే 20-30 శాతం అమ్మకాలు తగ్గొచ్చని ఆ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 2022 అక్టోబర్‌లో రూ.50,600గా ఉన్న బంగారం ధర తాజాగా రూ.61వేల చేరువలో ఉంది. శుక్రవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.430 తగ్గి రూ.60,550గా పలికిందని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ తెలిపింది. కిలో వెండి ధర రూ.670 తగ్గి రూ.75,080గా నమోదయ్యింది.

"ఇటీవల 10 గ్రాముల బంగారం ధర రూ.60,000 దాటింది. దీంతో పసిడి కొనుగోళ్ల విషయంలో వినియోగదారులు అచీతూచీ వ్యవహ రిస్తున్నారు. ఈ పరిస్థితి అక్షయ తృతీయ అమ్మకాలను ప్రభావితం చేయ నుంది. ఈ దఫా అమ్మకాల్లో 20 శాతం మేర తగ్గుదల చోటు చేసుకోవచ్చు. అధిక ద్రవ్యోల్బణం ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీస్తుంది. దీంతో బంగారం, వజ్రాల లాంటి అనవసర కొనుగోళ్లకు దూరంగా ఉంటున్నారు." అని మెటల్ ఫోకస్ కన్సల్టెంట్ చిరాగ్ సేత్ పేర్కొన్నారు.

ఈ దఫా అక్షయ తృతీయ అమ్మకాలపై అధిక ధరల ప్రభావం ఉండొచ్చని ఆల్ ఇండియా జెమ్స్ అండ్ జ్యువెల్లరీ కౌన్సిల్ (జిజెసి) ఛైర్మన్ శ్యామ్ మెహ్రా విశ్లేషించారు. ఇదే తరహా అభిప్రాయాన్ని చెన్నయ్‌లోని ఎన్ఎసి జ్యువెల్లర్స్ ఎండి అనంత పద్మనాభన్ వ్యక్తం చేశారు. బంగారం ధరల్లో ఈ ఆకస్మిక పెరుగుదల ప్రభావం ఇప్పటికే మార్కెట్‌లో కనిపిస్తుందన్నారు. గతేడాదితో పోల్చితే ఈ ఏడాది అక్షయ తతీయ రోజున అమ్మకాల విలువ 10 శాతం, డిమాండ్ 20 శాతం క్షీణించవచ్చన్నారు. ఇప్పటి వరకు ఏ అక్షయ తృతీయ రోజున కూడా ఈ స్థాయిలో బంగారం ధరలు లేవని వాల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యుజిసి) ఇండియా సిఇఒ సోమ సుందరం పిఆర్ అన్నారు. ఈ సమయంలో కనీసం పెళ్లిళ్ల లేకపోవడం కూడా డిమాండ్‌ను ప్రభావితం చేస్తోందని ఇండియన్ బులియన్ అండ్ జ్యువెల్లర్స్ నేషనల్ సెక్రటరీ సురేంద్ర మెహాతా పేర్కొన్నారు. అధిక పసిడి ధరల వల్ల స్టోర్‌లకు రావడానికి జనాలు వెనకాడుతున్నారని తెలిపారు.



వయోవృద్ధులకు ఇంటి వద్దే సర్వీస్

- షావోమి వెల్లడి

న్యూఢిల్లీ : స్మార్ట్‌ఫోన్, స్మార్ట్ టివి బ్రాండ్ షావోమి తమ ఉత్పత్తులకు సంబంధించి వయోవృద్ధులకు ఇంటి వద్దనే సర్వీసు మద్దతును అందించనున్నట్లు తెలిపింది. వారి కోసం ప్రత్యేకమైన ఎట్-హోమ్ ఫోన్ సపోర్ట్ సేవలను ప్రవేశపెట్టినట్లు పేర్కొంది. వినియోగదారులు 1800 103 6286 నెంబర్‌కు ఫోన్ చేయడం లేదా 8861826286 వాట్సాప్ ద్వారా తమను సంప్రదించవచ్చని పేర్కొంది. తమ సమీప సర్వీస్ సెంటర్‌కు 20 కిలోమీటర్ల లోపున నివసిస్తున్న సీనియర్ సిటిజన్లకు మాత్రమే ఈ అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించింది. తొలుత హైదరాబాద్ సహా 15 నగరాల్లో ఈ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపింది.

రిలయన్స్‌కు రూ.19,299 కోట్ల లాభాలు

ముంబయి: గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రిలయన్స్ ఇండిస్ట్రీస్ నికర లాభాలు 19.1శాతం పెరిగి రూ.19,299 కోట్లకు చేరాయి. ఇదేసమ యంలో కంపెనీ రెవెన్యూ 2.1శాతం పెరిగి రూ.2.16 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది. గడిచిన క్యూ4లో రిలయన్స్ జియో నికర లాభాలు1.7శాతం పెరిగి రూ.4,716కోట్లుగా నమోదయ్యింది.గడిచిన ఆరు మాసాల్లో 2300 పైగా నగరాలకు జియో 5జి సేవలు విస్తరించినట్లు తెలిపింది.

27 నుంచి పంబ్లింగ్ ఎగ్జిబిషన్ : ఐపిఎ

బెంగళూరు : ఇండియన్ ప్లంబింగ్ అసోసియేషన్ (ఐపిఎ) ఏప్రిల్ 27 నుంచి 29వ తేది వరకు బెంగళూరులో అతిపెద్ద నీరు, పారిశుద్ధ్యం, ప్లంబింగ్‌కు సంబంధించి ప్లంబెక్స్ ఇండియా 2023 ప్రదర్శనను నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇక్కడ నీరు, పారిశుద్ధ్య, ప్లంబింగ్ ఉత్పత్తులలో తాజా ఆవిష్కరణలు, వినూత్నమైన పరిష్కారాలు, ఆ రంగం ఉత్పత్తులను ప్రదర్శించనున్నట్లు పేర్కొంది. దాదాపు 10వేల మంది వ్యాపార, వాణిజ్య సందర్శకులు హాజరు కావొచ్చని ఐపిఎ తెలిపింది.

ప్రయాణికులతో మర్యాదగా మెలగండి !

- కండక్టర్లకు టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనర్ హితవు
- రాష్ట్రవ్యాప్తంగా కండక్టర్లకు టాక్ట్ శిక్షణ ప్రారంభం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రయాణికులతో మర్యాదగా మెలగాలని కండక్టర్లకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) ఎండీ వీసీ సజ్జనర్ సూచించారు. సంస్థకు కండక్టర్లు, డ్రైవర్లే బ్రాండ్ అంబాసిడర్లని, క్షేత్రస్థాయిలో జాగ్రత్తగా విధులు నిర్వహించాలని హితవు పలికారు. చిన్న, చిన్న పొరపాట్లతో టీఎస్ఆర్టీసీ విశ్వసనీయత దెబ్బతినే ప్రమాదముందని హెచ్చరించారు. టీఎస్ఆర్టీసీ బ్రాండ్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి.. సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న డిపోల్లో కండక్టర్లకు టీఎస్ఆర్టీసీ ఏప్రిల్ ఛాలెంజ్ ఫర్ ట్రైనింగ్(టాక్ట్) శుక్రవారం ప్రారంభమైంది. హైదరాబాద్ బస్ భవన్ నుంచి వర్చ్‌వల్‌గా ఈ శిక్షణ జరుగుతున్న తీరును సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ పరిశీలించారు. శిక్షణలో పాల్గొన్న కండక్టర్లతో ముచ్చటించారు. శిక్షణ జరుగుతున్న తీరు, శిక్షణలో చెబుతున్న విషయాల ఉపయోగం, తదితర అంశాలపై వారిని అడిగి తెలుసుకున్నారు. "మనం ప్రయాణికుల కేంద్రంగానే పనిచేయాలి. ప్రయాణికులతో ఎట్టి పరిస్థితుల్లోనూ దురుసుగా ప్రవర్తించొద్దు. బస్సులోకి రాగానే వారిని నమస్తే అంటూ చిరునవ్వుతో పలకరించాలి. కొత్త ప్రయాణ కులను మన సంస్థ వైపు మొగ్గుచూపేలా వ్యవహారించాలి. ప్రయాణికులకు ప్రత్యామ్నాయాలు చాలా ఉన్నాయనే విషయాన్ని దష్టిలో పెట్టుకుని విధులు నిర్వహించాలి. విధి నిర్వహణలో స్వీయ క్రమశిక్షణను కలిగి ఉండాలి." అని కండక్టర్లకు సంస్థ ఎండీ సజ్జనర్ హితవు పలికారు.

సెట్, నెట్ అర్హత ఉన్న వారికి గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్టులకు అవకాశమివ్వాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నూతనంగా సెట్, నెట్ అర్హత సాధించిన వారికి గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మెన్ మల్లయ్య భట్టును శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, సహాయ కార్యదర్శి గ్యార నరేష్, నాయకులు ఉదయ్, రఘు, అభ్యర్థులు వీరస్వామి, రాజేంద్ర కలిసి వినతిపత్రం సమర్పించారు. నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థులు సెట్, నెట్ పరీక్షలు రాసి ఉన్నారని తెలిపారు. వాటి ఫలితాలు కూడా ముందే వచ్చాయని పేర్కొన్నారు.

23న రాష్ట్రానికి అమిత్‌షా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా 23న మధ్యాహ్నం 3.30 గం.కు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. సాయంత్రం నాలుగు గంటలకు శంషాబాద్‌లోని నోవాటెల్‌లో ఆస్కార్ అవార్డు సాధించిన ఆర్ఆర్ఆర్ మూవీ చిత్ర బృందంతో తేనీటి విందులో పాల్గొంటారు.

వైద్య బీమాపై అవగాహన పెరగాలి

- గవర్నర్ తమిళిసై

హైదరాబాద్ : వైద్య బీమాపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఎఫ్‌టిసిసిఐ ఏర్పాటు చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ విజన్ 2030లో గవర్నర్ మాట్లాడుతూ.. విద్యా వంతుల్లోనూ ఇప్పటికీ వైద్య బీమాపై అవగాహన కొరవడిందన్నారు. 2030 నాటికి అందరికీ ఇది అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. రోగం వచ్చి నప్పుడు వైద్య బీమా ఉంటే ఆర్థిక రక్షణ పొందవచ్చన్నారు. ఎఫ్‌టిసిసిఐ దీనిపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని గవర్నర్ సూచించారు. మెరుగైన వైద్యం పొందడం కూడా ఒక హక్కు అని పేర్కొన్నారు. బీమా అమలు సమయంలో ఏవైనా చిన్న పొరపాటు ఉన్నప్పటికీ రోగులకు సాయం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎఫ్‌టిసిసిఐ ప్రతినిధులు, పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు.

ట్రైడ్‌లోకి 50వేల ఎస్ఎంఇలు

హైదరాబాద్:భారత్‌లో 2022 డిసెంబర్‌లో కార్యకలాపాలు ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు 50వేలకు పైగా ఎస్ఎంఇలను తమ బోర్డుపై చేర్చుకున్నట్లు ఆర్థిక సేవల వేదిక ట్రైడ్ తెలిపింది. 2024 ముగింపు నాటికి 10 లక్షల యూనిట్లకు చేరాలని లక్ష్యంగా చేసుకున్నామని ట్రైడ్ ఇండియా సిఇఒ గుర్జోద్‌పాయ్ సింగ్ తెలిపారు. బ్రిటన్ కేంద్రంగా పని చేస్తున్న ఈ సంస్థ ప్రధానంగా ఫిన్‌టెక్ సేవలను అందిస్తుంది. వీటిలో బ్యాంక్‌ల భాగస్వామ్యంతో సేవింగ్స్, కరెంట్ ఖాతాలు, చెల్లింపుల కోసం క్యుఆర్ కోడ్, బ్యాంక్ బదిలీ, జిఎస్‌టి, క్రెడిట్ సర్వీసు తదితర సేవలున్నాయి.

భారత వృద్ధి తగ్గొచ్చు : అక్యూట్ రేటింగ్స్

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు తగ్గొచ్చని అక్యూట్ రేటింగ్స్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. ఎగుమతుల రంగంలో నెలకొన్న బలహీనతలు, గ్రామీణ డిమాండ్‌లో లేమి జిడిపి తగ్గుదలకు కారణం కానుందని పేర్కొంది. "2022-23లో స్థూల జిడిపి 7 శాతంగా నమోదు కావొచ్చు.. మార్చి త్రైమాసికంలో 4.0-4.5 శాతంగా చోటు చేసుకోవచ్చు. 2023-24లో 6 శాతానికి పరిమితం కావొచ్చు." అని అక్యూట్ రేటింగ్స్ చీఫ్ అనలిటికల్ ఆఫీసర్ సుమన్ చౌదరీ పేర్కొన్నారు.

88 మంది జలమండలి ఉద్యోగులకు పదోన్నతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో వివిధ విభాగాల్లో జనరల్ పర్పస్ ఎంప్లాయిస్ (జీపీఈ)గా పని చేస్తున్న 88 మంది ఉద్యోగులకు పదోన్నతి లభించింది. 58 మందికి ఎస్‌పీఈలుగా (యుటిలిటీ బ్రాంచ్), 25 మందికి ఎస్‌పీఈలుగా (ఎలక్ట్రికల్ బ్రాంచ్), ముగ్గురికి ఆఫీసర్లుగా (పీఅండ్‌ఏ), మరో ఇద్దరికి ఆఫీసర్లుగా (ఎఫ్అండ్‌ఏ) పదోన్నతి కల్పించారు. వీరికి గోషామహల్‌లోని జలమండలి కార్యాలయంలో సీజీఎంలు వినోద్ భార్గవ, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ నియామక పత్రాలను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీజీఎం ఆనంద్ నాయక్, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెండ్లు అక్తర్, లక్ష్మినారాయణ, జనరల్ సెక్రటరీ జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని తులసి రామ్‌నగర్ (లంక) లో కార్పొరేటర్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించి బస్తీల్లో ఉన్న సమస్యల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. క్లీన్ అండ్ గ్రీన్, స్ట్రీట్ లైట్స్, కలుషిత నీరు, డ్రైనేజ్ సమస్యలు తన దృష్టి తీసుకువచ్చారు, ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహర్, మలేరియా డిపార్ట్మెంట్ భాస్కర్, వాటర్ మేనేజర్ రోహిత్, ఎలక్ట్రిసిటీ లైన్ మెన్ సతీష్, పాండు, కృష్ణ, రమేష్, మల్లికార్జున్, మల్లేష్ గౌడ్, రమేష్, సుమతి, రాజు, అరవింద్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసికోల్లాసం

- ప్రతి విద్యార్థి క్రీడలకు సమయం కేటాయించాలి
- సాట్స్ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయగౌడ్
- టెక్నాలజీ కాలేజీలో వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

క్రీడల ద్వారా ప్రతి ఒక్కరికీ శారీరక, మానసికోల్లాసం లభిస్తుందని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ (సాట్స్) డాక్టర్ ఇ.ఆంజనేయగౌడ్ అన్నారు. ఆనందమయ, పరిపూర్ణ జీవితం గడపడం కోసమే ఆటలను కనిపెట్టారనీ, మనిషి మానసిక, శారీరక ఆరోగ్యం క్రీడల ద్వారానే సాధ్యమని అభిప్రాయపడ్డారు. క్రీడలు జీవితంలో భాగస్వామ్యమైతేనే ఆరోగ్యంగా ఉండటం సులవవుతుందని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ టెక్నాలజీ కళాశాల వార్షిక క్రీడా దినోత్సవ వేడుకల్లో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ఎంతగానో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రంలో 17వేలకు పైగా క్రీడా ప్రాంగణాలను నిర్మించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వంద నియోజకవర్గాల్లో అన్ని వసతులతో స్టేడియాలను సైతం నిర్మించిందని గుర్తు చేశారు. ఇటీవలి కాలంలో తెలంగాణకు చెందిన నిఖత్ జరీన్, త్రిష, ఇషాసింగ్ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో తమ సత్తాను చాటి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేశారని ప్రశంసించారు. ఈ స్ఫూర్తిని తెలంగాణలోని ప్రతి విద్యార్థి అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. జీవితంలో ప్రతి రోజూ క్రీడలు, వ్యాయామానికి సమయం కేటాయించాలనీ, లేని పక్షంలో జీవితం నిస్సారంగా మారుతుందని చెప్పారు. క్రీడల ద్వారా మానసిక ఆరోగ్యం పొందడంతోపాటు కుటుంబ సభ్యులతో కూడా సఖ్యతగా ఉండే అవకాశం ఉంటుందని వివరించారు. వివిధ పోటీల్లో పాల్గొని బహుమతులు పొందిన కళాశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.చింత సాయిలు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ.హయవదన, ప్రొ.వి.సత్యనారాయణ, డాక్టర్ డి.అర్జున్, సర్దార్ జస్పాల్ సింగ్, డాక్టర్ ఎ.పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

ధనవంతుల బంధుగా 'దళితబంధు'



- నాలుగు అంతస్తుల ఇల్లు ఉన్న వారికి దళితబంధు
- నెలకు రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల వరకు ఇంటి కిరాయిలు వచ్చే వారికీ దళితబంధు
- సీఎం క్యాంప్ ఆఫీసులో అర్హులైన దళితుల ఫిర్యాదు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

'జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎస్‌పీఆర్‌హిల్స్, రాజీవ్‌గాంధీనగర్, రహమత్‌నగర్ బస్తీల్లో దళిత బంధును పూర్తిగా ధనవంతులకే ఇస్తున్నారు. మతం మార్చుకున్నోళ్లకు ఇస్తున్నారు. బస్తీల్లోని నాయకులు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తప్పుడు సమాచారాలు ఇస్తూ, అసలైన లబ్దిదారులను ఎమ్మెల్యేతో కలవకుండా అడ్డుకుంటున్నారు. అర్హులైన లబ్దిదారుల, పేద దళితుల అప్లికేషన్లు, రహమత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు మన్సూర్, ఎమ్మెల్యే గోపీనాథ్ పీఏ సుబ్బరాజు ఎమ్మెల్యే వద్దకు తీసుకెళ్లకుండా పక్కన పడేస్తున్నారు" అని సుమారు 50 మంది పేద దళితులు సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ఈ నెల 20వ తేదీన సీఎం క్యాంప్ ఆఫీసులో అందజేశారు. సీఎం క్యాంప్ ఆఫీస్ వారు వేసిన స్టాంపుతో సహా క్యాంప్ ఆఫీస్ ఫోన్ నెంబర్‌తో తోపాటు అర్జీపై ఉండగా, ఆ కాపీని నవతెలంగాణకు అందించారు. ఈ సందర్భంగా బాధితులు పాండు, వసంత్, లోకేష్‌ను నవతెలంగాణ రిపోర్టర్ సంప్రదించగా, సుమారు 30 దళిత కుటుంబాలు, బీసీలు, రెండేండ్ల క్రితం అప్పటి బీజేపీ నాయకులు శ్రీధర్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్‌లోకి మారామనీ, అప్పటి నుంచి బీఆర్ఎస్ జెండాలే పట్టుకుని తిరుగుతున్నామని తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించామనీ, ఇప్పుడు కూడా బీఆర్ఎస్‌లోనే ఉన్నామనీ, అయినా స్థానిక నాయకులు తమను గుర్తించుట లేదనీ, మాకు ప్రాధాన్యత ఇవ్వటం లేదనీ, దళితబంధు కూడా రాకుండా తమ అర్జీలను ఎమ్మెల్యే వద్దకు చేర్చకపోవడం తమకు అనుమానంగా ఉందని ఆవేదన వెలిబుచ్చారు. అప్పటి బీజేపీ నాయకుడు శ్రీధర్‌రెడ్డిని నమ్మి బీఆర్ఎస్‌లో చేరామనీ, ఆయన మమ్మల్ని పట్టించుకోకుండా వెళ్లిపోయాడని తెలిపారు. అప్పటి శ్రీధర్ రెడ్డి వెంటనే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో తిరిగి తమను ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ వద్దకు తీసుకెళ్లి, అర్హులైన పేద దళితులకు, దళితబంధు వచ్చేలా చేయాలని శ్రీధర్ రెడ్డిని కోరుతున్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తమకు ప్రాధాన్యత ఇవ్వటం లేదనీ, అందుకే తమకు దళితబంధు రాకుండా స్థానిక నాయకులు అడ్డుకుంటున్నారనీ, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దళితబంధులో జరుగుతున్న అవకతవకలు, అక్రమ నిర్మాణాల వద్ద వసూలు చేస్తున్న నాయకులపై, డబుల్ బెడ్ రూమ్ ప్లాట్లు ఇస్తామని కొంతమంది వద్ద స్థానిక నాయకులు లక్షల్లో డబ్బులు వసూలు చేశారనీ, ఇవన్నీ ఎమ్మెల్యేకు తెలుసో, లేదో తమకు తెలియదని తెలిపారు. అన్ని ఆధారాలతో తాము చేసిన ఫిర్యాదులపై విచారణ జరిపించి, సీఎం కేసీఆర్ న్యాయం చేయాలని వేడుకుంటూ వినతిపత్రం సీఎం క్యాంప్ ఆఫీసులో ఇచ్చామని తెలిపారు.

రంజాన్ పండుగ.. భారీ బందోబస్తు



- నగరంలో మతసామరస్యం బాగుంది
- హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్
- ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రంజాన్ పండుగ నేపథ్యంలో పోలీస్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని చర్యలు చేపట్టారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. మసీదులు, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. మసీదులు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలతోపాటు ఆయా ప్రాంతాల్లో అదనంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. రంజాన్ మాసం చివరి శుక్రవారమైన జమాత్ అల్ విదా ప్రత్యేక ప్రార్థనల నేపథ్యంలో పాతబస్తీలో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ స్వయంగా పర్యటించారు. భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. శనివారం రంజాన్ నేపథ్యంలో అదనపు బలగాలను రంగంలోకి దించారు. ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. చాలా ఏండ్ల తర్వాత జమాత్ అల్ విదా, రంజాన్ రెండు కలిసి వచ్చాయని తెలిపారు. ముస్లీం సోదరులు నెల రోజులపాటు భక్తిశ్రద్ధలతో రోజా నిర్వహిస్తారనీ, పేదవాళ్ల కోసం, కష్టాల్లో వున్నవారితోపాటు ప్రజలకు ఆశీర్వాదం ఇవ్వాలని ఎంతో నిష్ఠతో అల్లాకు ప్రార్థనలు చేస్తారని తెలిపారు. ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సీపీ నగరంలో రంజాన్ పర్వదినోత్సవాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తిచేయాలని కోరారు. నెల రోజుల కాలంలో శ్రీరామనవమి, హన్మాన్ జయంతీ ర్యాలీలు శాంతియుతంగా జరిగాయని తెలిపారు. నగరంలో మతసామరస్యం బాగుందనీ, శాంతియుతంగా పండుగలు పూర్తి చేసుకుంటున్నామని గుర్తు చేశారు. ప్రశాంత వాతావరణంలో రంజాన్ పూర్తిచేసుకునే విధంగా భద్రతను కట్టుదిట్టం చేశామని తెలిపారు.

ఉగ్రవాదం సమస్యపై మోడీవి అబద్ధాలే..

- ఆమ్ ఆద్మీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-అడిక్‌మెట్/హిమాయత్‌నగర్

దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆనాడు దేశంలో నోట్ల రద్దుతో ఉగ్రవాద సమస్య సమసి పోతుందన్నది అబద్ధమేనని నిరూపణ అయిందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో ఉగ్రదాడికి అమరులైన ఐదుగురు జవాన్లకు ఆమ్ ఆద్మీ పార్టీ తరపున నివాళులర్పించారు. శుక్రవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. పట్టపగలు, జనావాసాలు తక్కువ ఉన్న చోట కూడా నిఘావర్గాలు ఉగ్రవాదుల ఉనికిని కనిపెట్టడంలో విఫలమయ్యాయని పేర్కొన్నారు. పుల్వామా దాడి పూర్తిగా నిఘా వర్గాల వైఫల్యం, ప్రభుత్వం తప్పుడు విధానాలే కారణమని జమ్మూకాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్, రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ శంకర్ రాయి చౌదరీ చెప్పారని గుర్తుచేశారు. దీనిపై దృష్టి మళ్లించేందుకు మరో ప్రయత్నమా అన్న అనుమానం కలుగుతుందని పేర్కొన్నారు. దీనిమీద న్యాయ విచారణ జరగాల్సిందే అన్నారు. ఇటువంటి దాడుల వల్ల మన సైనికుల ఆత్మస్థైర్యం దెబ్బతినే పరిస్థితి వస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి నిఘావర్గాలని బలోపేతం చేస్తూ చనిపోయిన జవాన్ల కుటుంబాలకు కోటి రూపాయల నగదు చొప్పున ఇవ్వాలన్నారు. ఆ కుటుంబాలకు ఉద్యోగం, ఇల్లు ఇచ్చి మిగతా సైనికులకి, వారి కుటుంబాలకి ధైర్యాన్ని కల్పించాలని పేర్కొన్నారు.



మంచి సమాజ నిర్మాణం కోసం న్యాయవాదులు కృషి చేయాలి

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్

నవతెలంగాణ-ముషీరాబాద్

సమాజంలో అనేక సమస్యలు ఉన్నాయనీ, సమాజం న్యాయవాదుల నుంచి ఎంతో ఆశిస్తుందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లక్ష్మణ్ తెలిపారు. అవసరమైన పేదలు, గ్రామీణ ప్రజలకు సేవలందించాలని కోరారు. తెలంగాణ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన పల్లె నాగేశ్వర్‌రావు అభినందన సభను బాగ్ లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు చలకాని వెంకట్ యాదవ్ సమన్వయకర్తగా వ్యవహరించగా రాష్ట్ర హైకోర్టు న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సభకు హాజరైన జస్టిస్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ మనిషి అసమానలతో జన్మిస్తున్నారని అభిప్రాయపడ్డారు. యువ న్యాయవాదులు ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలనీ, నిజాయితీగా కష్టపడితే న్యాయ రంగంలో రాణించవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తున్న కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలనీ, సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకోవాలని సూచించారు. పేదలను పీడించవద్దని న్యాయవాదులకు సూచించారు. ప్రపంచంలో గొప్ప గొప్ప నాయకులు న్యాయవాద రంగం నుంచి వచ్చారని చెబుతూ న్యాయవాద రంగంలో రాణించేందుకు అవసరమైన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పల్లె నాగేశ్వర్ రావును అభినందించారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజీ ప్రియదర్శిని మాట్లాడుతూ బెంచ్, బార్‌కు మధ్య సమన్వయం అవసరమని చెప్పారు. ఏదైనా తప్పు జరిగితే న్యాయమూర్తులను దూషించడం గానీ, చెడుగా మాట్లాడటం సమంజసం కాదన్నారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కుల, మత, లింగ వివక్ష ప్రదర్శించడం రాజ్యాంగానికి విరుద్ధం అనీ, అన్నీ రాష్ట్రాల్లో అన్ని రంగాల్లో సమ న్యాయం జరగడం లేదని అభిప్రాయపడ్డారు. అనేక ఏండ్ల తర్వాత పల్లె నాగేశ్వర్ రావు ఎన్నిక దీనికి నిదర్శనం అనీ, కష్టపడితే తప్పకుండా విజయం వరిస్తుందని తెలిపారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక మాట్లాడుతూ వసుదైవ కుటుంబంలో దళిత బిడ్డను హైకోర్టు న్యాయవాదుల సంఘానికి అధ్యక్షుడిగా గెలిపించడం పట్ల అభినందించారు. గతాన్ని తవ్వుకుని బాద పడవద్దనీ, బలం గురించి ఆలోచించాలని కోరారు. పక్క వారిని ద్వేశించవద్దనీ, నలుగురి కోసం పని చేయాలని సూచించారు. విద్య ద్వారా సమాజంలో అన్నీ సమస్యలు పరిష్కారం అవుతాయనీ, దీని దృష్ట్యా ఇష్టపడి చదవాలని తెలిపారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం డీన్ ప్రొఫెసర్ వి.కృష్ణ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ తీవ్ర ఒత్తిడిలో ఉందనీ, నాగేశ్వర్‌రావు గెలుపు కారు చీకటిలో కాంతి రేఖ మాదిరిగా కనిపిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్, గండ్ర మోహన్ రావు, సోమ భరత్ కుమార్, నిమ్మ నారాయణ, ఇతర న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

ఓలా, ఉబెర్‌లో రాష్ట్రయేతర వాహనాలను నిషేధించండి

- ఏఐటీయూసీ తెలంగాణ సెక్యూర్ డ్రైవర్స్ అసోసియేషన్ డిమాండ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

హైదరాబాద్, ఐటీ కారిడార్ నగరంలో ఓలా, ఉబెర్ సంస్థలు అక్రమంగా వినియోగిస్తున్న రాష్ట్రయేతర వాహనాలను తక్షణమే నిషేధించాలని ఏఐటీయూసీ తెలంగాణ సెక్యూర్ డ్రైవర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఖైరతాబాద్ ట్రాన్స్‌ఫోర్ట్ భవన్‌లో రాష్ట్ర ట్రాన్స్‌ఫోర్ట్ కమిషనర్ బుద్ధప్రకాష్ జ్యోతిని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బైరగోని రాజుగౌడ్, నేతలు కృష్ణయ్య, భరత్ ముదిరాజ్, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బైరగోని రాజుగౌడ్ మాట్లాడుతూ.. ఓలా, ఉబెర్ సంస్థలు అనధికారంగా వినియోగిస్తున్న రాష్ట్రయేతర వాహనాల వల్ల తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఆ వాహనాలు ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓలా, ఉబెర్ సంస్థలు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రాలకు చెందిన ద్విచక్ర, ఆటో, క్యాబ్ వాహనాలకు టెంపరరీ పర్మిట్లు తీసుకొని పర్మినెంట్‌గా ఐటీ కంపెనీలలో పెట్టి అక్రమంగా ఆర్జిస్తున్నాయని చెప్పారు. తెలంగాణ డ్రైవర్ల పొట్టలు కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగాలు దొరక్క, కుటుంబాలను పోషించడానికి ఫైనాన్స్ కంపెనీల ద్వారా వాహనాలు కొనుగోలు చేసి రోడ్డుపైకొస్తే బేరాలు లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రాష్ట్రయేతర వాహనాలను నిషేధించాలని ఇంతకుముందు అనేకసార్లు ఆర్టీఏ అధికారులకు విన్నవించామని, ఇప్పటివరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రయేతర వాహనాలను నిషేధించి తమకు న్యాయం చేయాలని రాజుగౌడ్ కోరారు.

బీసీలకు బీసీబంధు పథకం ప్రవేశపెట్టాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ-అడిక్‌మెట్

బీసీబంధు పథకం ప్రవేశపెట్టి ప్రతి బీసీ కుటుంబానికీ రూ.10 లక్షలు మంజూరు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ వేముల రామకృష్ణ నాయకత్వంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. ఏడాది కిందట బీసీలు ఉద్యమించినప్పుడు.. ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి బీసీబంధు పథకం ప్రవేశపెడతామని ప్రకటించారని తెలిపారు. ఇచ్చిన వాగ్దానం ప్రకారం బీసీబంధు పథకం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బీసీ కార్పోరేషన్, ఎంబీసీ కార్పొరేషన్, 12 బీసీ కులాల ఫెడరేషన్‌లు నామ మాత్రంగా తయారయ్యాయన్నారు. ఫెడరేషన్ల సిబ్బందికి పని లేకుండా పోయిందని, వాటిని నిర్వీర్యంగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి బడ్జెట్ విడుదల చేసి సబ్సిడీ రుణాలు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్ యూనివర్సిటీలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఎత్తివేసారని, అలాగే 294 బీసీ కాలేజీ హాస్టళ్ళకు, 290 బీసీ గురుకుల విద్యాసంస్థల్లో ఒక్కదానికి కూడా సొంత భవనం నిర్మించలేదని చెప్పారు. ఈ ముట్టడిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, కిషోర్, హరీష్, సుధాకర్, మణికంఠ, మోడి రాందేవ్, భాస్కర్ ప్రజాపతి, నాని ముదిరాజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

న్యూస్ కన్నా వ్యూస్ ఎక్కువ ప్రచారం

- బీబీసీ న్యూస్ ఎడిటర్ జీఎస్.రామ్‌మోహన్
- ఓయూలో సామాజిక - సాంస్కృతిక ప్రకృతి దృశ్యంపై సెమినార్



నవతెలంగాణ-ఓయూ

నేడు న్యూస్ కన్నా వ్యూస్ ఎక్కువగా ప్రచారంలో ఉంటున్నాయని ప్రముఖ ఆంగ్ల న్యూస్ ఛానల్ అనుబంధ తెలుగు బీబీసీ న్యూస్ ఎడిటర్ జీఎస్. రామ్ మోహన్ అన్నారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ చంద్రు ఆధ్వర్యంలో శుక్రవారం "భారతదేశంలో మారుతున్న సామాజిక – సాంస్కృతిక ప్రకృతి దృశ్యం" అంశంపై నిర్వహించిన చర్చా కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రస్తుత కాలంలో రాజకీయ డైమెన్షన్స్, సామాజిక సమస్యలను ఏ విధంగా రాజకీయ అంశాలతో ముడిపెట్టి పాలన సాగిస్తున్నారో వివరించారు. ప్రస్తుత కాలంలో వార్తలనేవి స్వేచ్ఛాయుతంగా ప్రసారమవుతూ గందరగోళ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. నేడు న్యూస్ కన్నా వ్యూస్ ఎక్కువగా ప్రచారంలో కనిపిస్తుందని, అలాగే సామాజిక మాధ్యమాలను విరివిగా ఉపయోగిస్తూ ప్రధాన సమస్యలపై చర్చలు, వాదనలు వినకుండా అప్రధానమైన, కేవలం వ్యక్తిగత గర్వకారణమైన విషయాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. అట్ట కత్తితో సోషల్ మీడియాలో సింగిల్ లైన్ హెడ్‌లైన్ పెట్టి యుద్ధాలు చేయడం నేటి పోరాటానికి పర్యాయపదంగా మారిందన్నారు. ఈ పరిస్థితుల్లో తమ హక్కుల కోసం పోరాడే సమయం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముగింపులో డాక్టర్ చంద్రు మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలు తమ హక్కుల కోసం పోరాడే తత్వం మర్చిపోతే బానిసత్వం అధికమై సమస్యలు అధికమై, కష్టాలు, నష్టాలు అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ప్రతి వ్యక్తీ చైతన్యవంతంగా జీవించడమే అన్ని సమస్యలకూ పరిష్కారం చూపుతుందని వివరించారు. స్కాలర్స్, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

తాగునీటి కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు



- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-అడిక్‌మెట్

ముషీరాబాద్ నియోజకవర్గంలో ప్రతి బస్తీల్లో తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. శుక్రవారం నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్ సౌమ్య హాస్పిటల్ గల్లీలో తాగునీటి పైపులైన్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థ శిథిలావస్థకు చేరడం వల్ల మురుగునీరు లీకేజీ అయి తాగునీటితో కలుస్తుందన్నారు. ప్రతి బస్తీలోనూ సమస్యను గుర్తించి ఎప్పటికప్పుడూ చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ముఠా జైసింహ, డివిజన్ అధ్యక్షులు బల్లా శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సురేందర్, సీతారామాంజనేయ స్వామి దేవాలయం చైర్మెన్ రవి యాదవ్, నేతా శీను, మల్లికార్జున్ రెడ్డి, టైలర్ శీను, నాగులు, జ్ఞాని, కాశి, గోరక్, జలమండలి అధికారి డీజీఎం మోహన్ రాజ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వేసవికాలంలో ప్రజలు, చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలని బేగంబజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరవింద్ అన్నారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓఆర్ఎస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. చిన్నపిల్లలు, వృద్ధులు ఎండలో బయటకు వెళ్లొద్దని సూచించారు. ఓఆర్ఎస్, జింకు తీసుకోవాలన్నారు. ఎక్కువగా పండ్ల రసాలు, కొబ్బరి నీళ్ల తాగడం ఆరోగ్యానికి మంచిదని చెప్పారు. రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తీసుకోవాలన్నారు. శరీరంలో నీరు, పోషక విలువలు ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. చిన్న పిల్లలు డీ–హైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉందన్నారు. తలనొప్పి, జ్వరం, ఒక్కోసారి ముక్కు నుంచి రక్తం కారవొచ్చన్నారు. దాహం వేస్తే ఎక్కడపడితే అక్కడ ఏదో ఒక నీరు తాగితే రోగాలు వస్తాయని సూచించారు. బయట సీతలపానీయాలు తాగకూడదన్నారు. సీజన్లో దొరికే పండ్లు, కీరదోస, ఆపిల్, పెరుగు, ఓఆర్ఎస్ నీళ్ల, జింక్ తీసుకోవాలని సూచించారు. వడదెబ్బకు గురైతే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ ఎన్.నాగేశ్వరమ్మ, ఉదయ నాగశ్రీ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్టులకు అవకాశం కల్పించాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నూతనంగా సెట్, నెట్ అర్హత సాధించిన వారికి గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్టులకు అవకాశం కల్పించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గురుకుల రిక్రూట్‌మెంట్ బోర్డ్ చైర్మెన్ మల్లయ్య భట్టును కలిసి వినతిపత్రం అందజేశారు. సెట్, నెట్ అర్హత సాధించిన వారికి గురుకుల డిగ్రీ లెక్చరర్ పోస్టులకు అవకాశం కల్పించాలని కోరారు. నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థులు పరీక్షలు రాసి ఉన్నారని, ఫలితాలు నోటిఫికేషన్ కంటే ముందే వచ్చాయి కాబట్టి వారికీ అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, సహాయ కార్యదర్శి గ్యార నరేష్, రాష్ట్ర నాయకులు ఉదయ్, రఘు, అభ్యర్థులు వీరస్వామి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై జోనల్ కమిషనర్‌కు కార్పొరేటర్ వినతి



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ సమస్యలపై కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ శుక్రవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, ఎస్ఈ అశోక్‌ని కలిసి వినతిపత్రం ఇచ్చారు. రామంతపూర్ పెద్ద చెరువు సుందరీకరణ, సాయిచిత్ర నగర్ యుజీడీ అవుట్ లైట్ పనులు, హబ్సిగూడ డివిజన్‌లోని హరిజన బస్తి, రవీంద్ర నగర్, గోకలేనగర్, గణేష్ నగర్, కామాక్షిపురం తదితర చోట్ల రోడ్లు పాడై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రోడ్ల మరమ్మతులు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్.. త్వరలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు. అనంతరం ఈఈ పున్నా నాయక్‌ని కలిసి డివిజన్లోని జంక్షన్లు, పార్కులలో ఐమాక్స్ లైట్లు వేయాలని వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ వెంట బీజేపీ సీనియర్ నాయకులు సుమన్‌రావు ఉన్నారు.



పేదల వైద్యానికి పెద్దపీట : ఎమ్మెల్యే కాలేరు

నవతెలంగాణ-అంబర్‌పేట

పేదల వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న గోల్నాకకు చెందిన సయ్యద్ జహంగీర్‌కి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.2,50,000 చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దోర్నాల భరత్ ముదిరాజ్, రామకృష్ణ, రాము, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో అమలు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం : తుంగబాలు

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రభుత్వం 9 ఏండ్లుగా అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లల్లో అమలు చేస్తూ దేశానికి దిక్సూచి లాగా ముందుకెళ్తుందని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు అన్నారు. ఎన్నడూ లేని విధం గా రాష్ట్ర పరిపాలన భవనమైన సెక్రటేరియట్‌కి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టారన్నారు. దేశంలోనే అత్యంత పెద్దదైన అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని హైదరాబాద్ నగర నడిబొడ్డున ఏర్పాటు చేయడం తమకెంతో గర్వకారణం అన్నారు. విద్యార్థి నాయకులుగా మేధావులుగా భవిష్యత్తు బాగు కోసం సీఎం కేసీఆర్‌కి అండగా ఉండి రాష్ట్ర అభివృద్ధిలో భాగం కావాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే మే రెండో వారంలో తెలంగాణ భవనం వేదికగా విద్యార్థి ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఆస్పత్రికని వెళ్లిన తల్లి, కొడుకు అదృశ్యం



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఆస్పత్రికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లిన తల్లీకొడుకు అదృశ్యమయ్యారు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం హకీంపేట్ పరిధిలోని నీసాగేట్ 2లో మహేష్ రుయిడాస్ భార్య లతా రుయిడాస్, 12 సంవత్సరాల కొడుకుతో కలిసి నివాసముంటున్నారు. శుక్రవారం లతా రుయిడాస్ తన కొడుకుతో కలిసి ఆస్పత్రికి వెళ్తున్నాననిచెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకి కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు భర్త పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

పేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం రాంపల్లి గ్రామానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారుడు చొక్కాపురం మధుకు రూ ,1,25,000 చెక్కును మంత్రి అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు . ఈ కార్యక్రమంలో రాంపల్లి దాయర వార్డు సభ్యులు కందాడి శ్రీకాంత్ రెడ్డి , ముక్క మహేందర్ , రామిడి రాజిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి , భాను తేజ రెడ్డి , మామిడి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా రంజాన్ వేడుకలు జరుపుకోవాలి

- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రంజాన్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. ముస్లీం సోదరు లకు వారు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా చేపట్టవలసిన భద్రతా ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై రాచకొండ జోనల్ డీసీపీలు, ఏసీపీలతోపాటు ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ సమావేశంలో అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో సున్నితమైన ప్రదేశాలలో రంజాన్ వేడుకల సమయంలో ప్రత్యేక నిఘావేయాలన్నారు. ముఖ్యంగా శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులతో సమన్వ యం చేసుకుంటూ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ఆయా ప్రాంతాల్లో సీసీటీవీల పనితీరును పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. ట్రాఫిక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సామూహిక ప్రార్థనల సమయంలో రోడ్ల మీద ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా, ఇతర సాధారణ ప్రజలు ఇబ్బం దులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు శాంతియుతంగా, సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ సత్యనారాయణ, ఏసీపీలు జావేద్, జగదీష్ చందర్, ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి సహకరించని కేంద్ర ప్రభుత్వం

- మంత్రులు శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి
- బోయిన్‌పల్లిలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-కంటోన్మెంట్

రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం సహకరిం చడం లేదనిమంత్రులు తలసాని శ్రీనివాస యాదవ్ మల్లారెడ్డి అన్నారు. బోయిన్‌పల్లి మల్లారెడ్డి గార్డెన్‌లో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న కృషి అమోఘమైనదన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టి పేదలను ఆదుకుంటున్నారని చెప్పారు. రానున్న ఎన్నికలలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఖనిజ సంపద కార్పొరేషన్ చైర్మెన్ క్రిశాంక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు అదేవిధంగా కేంద్ర ప్రాంతంలో ఉన్న మంచినీటి కరెంటు ధరలతో పాటు వద్దులకు ఇస్తున్న పెన్షన్ తేడాలను కార్యకర్తలకు క్షుణ్ణంగా తెలిసే విధానంగా వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర ఇన్‌చార్జ్ దాసోజు శ్రావణ్ కంటోన్మెంట్ ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి, తెలంగాణ కార్పొరేషన్ సంస్థ చైర్మెన్ గజ్జల నగేష్, మాజీ సభ్యులు లోకనాథం, పాండు యాదవ్, నళిని భాగ్యశ్రీతో పాటు స్థానిక నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వైకోమ్ సత్యాగ్రహ పోరాటం శత వార్షికోత్సవం



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో వైకోమ్ సత్యాగ్రహ పోరాటం శత వార్షికోత్సవం సందర్భంగా చర్చ కార్యక్రమం నిర్వహించారు. పి.బి చారి, ఉన్ని కృష్ణన్, శ్రీమన్నారాయణ మాట్లాడారు. ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు ఉన్ని కృష్ణన్ మాట్లాడుతూ 1923లో కేరళలోని ట్రావెన్కోర్ సంస్థానంలో వైకోమ్ ప్రాంతంలోని శివాలయం వెళ్లే నాలుగు మార్గాలలో దళితులు ప్రవేశం నిషేధిస్తూ అక్కడి ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు వ్యతిరేకంగా ఆ ఏడాది మార్చి 30వ తేదీన ప్రారంభించిన సత్యాగ్రహం 603 రోజులపాటు జరిగిందన్నారు. ప్రతీరోజు ముగ్గురు, ముగ్గురు వివిధ సామాజిక తరగతులకు చెందినవారు దళంగా మారి ప్రవేశానికి పూనుకోగా వారిని అరెస్టు చేసేవారన్నారు. ఫలితంగా జైలు నిండిపోయాయన్నారు. దానితో అక్కడి ప్రభుత్వం నిర్బంధాన్ని గురిచేసినా తట్టుకొని నిలబడ్డారని చెప్పారు. పంజాబీలు, క్రిస్టియన్లు తదితర వర్గాల వారు వీరికి సహకారంగా నిలిచారని, అక్కడ ఉద్యమకారులకు భోజన వసతులు కల్పించారని అన్నారు. వైకోం సత్యాగ్రహ పోరాటం రాజకీయాలతో కలగలిసిన పోరాటమని అన్నారు. కాకినాడ కాంగ్రెస్ మహాసభలో తీసుకున్న నిర్ణయం ప్రకారం ఇది జరిగిందని చెప్పారు. ప్రముఖ రచయిత పిబి చారి మాట్లాడుతూ వైకోం ఉద్యమం అంబేద్కర్‌ను కూడా ఉత్తేజపరిచిందన్నారు. తమిళనాడు నుండి పెరియార్ నారాయణ గురు లాంటి సంఘసంస్కర్తలు పాల్గొన్నారని.. మహాత్మా గాంధీ కూడా దీంట్లో భాగస్వామ్యం అయ్యారని చెప్పారు. ఈ ఉద్యమ ఫలితంగా తర్వాత కాలంలో అనేక పోరాటాలు ఏర్పడి చివరకు ఆ సంస్థానంలో అన్ని దేవాలయాలలో ప్రజలందరికీ ప్రవేశాన్ని సాధించిందని చెప్పారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ సామాజిక ఉద్యమాలకు ఆ పోరాటం స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఈ కార్యక్రమం గొడుగు యాదగిరిరావు అధ్యక్షతన జరిగింది. అనంతరం వైకోం సత్యాగ్రహం సమయంలోను, ఆ తర్వాత కాలంలో సామాజిక ఉద్యమంలో అసువులు బాసిన వారందరికీ నివాళులర్పిస్తూ ప్రతిజ్ఞ చేశారు. కోమటి రవి, వెంకట్, బంగారు నర్సింగరావు, శ్రీనివాస్, బసవపున్నయ్య, రాజమల్లు,జి శివరామకృష్ణ, ఆర్ఎస్ ఆర్ ప్రసాద్, శోభా, నవతెలంగాణ రవి, తదితరులు పాల్గొన్నారు.

రేపు జేవీకే ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

నవతెలంగాణ-కాప్రా

జన విజ్ఞాన వేదిక కాప్రా, మల్కాజిగిరి, కీసర మండల కమిటీల ఆధ్వర్యంలో బీపీ షుగర్ పేషెంట్స్ కోసం మెడికల్ క్యాంపును చక్రిపురం శ్రీ చక్రి విద్యానికేతన్ హై స్కూల్ లో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు నిర్వహిస్తు న్నామని జన విజ్ఞాన వేదిక కాప్రా మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ సిహెచ్ ప్రభాకర్ తెలియజేశారు. ఈ మెడికల్ క్యాంపులో బీపీ షుగర్ పేషెంట్‌లకు పరీక్షలు నిర్వహించి డాక్టర్ల సూచనల మేరకు మందుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని, ఈ అవకాశాన్ని చక్రిపురం, కుషాయిగూడ, చర్లపల్లి, నాగారం, దమ్మాయిగూడ, రాంపల్లి తదితర ప్రాంతాల వారు ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఇతర వివరాల కోసం 9989925997, 9700616679, 9959536083 ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

నేరేడ్‌మెట్ డివిజన్‌లోని యాప్రాల్ జెజె నగర్‌కు చెందిన శాంతకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.48 వేల విలువైన చెక్కును శుక్రవారం అందజేశారు. నేరేడ్‌మెట్ డివిజన్ పార్టీ ఆఫీసులో జరిగిన ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ వైస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, శివ, డొమినిక్, తదితరులు పాల్గొన్నారు.

సర్కారు భూముల పరిరక్షణే ధ్యేయం

- రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్



నవతెలంగాణ-జవహర్‌నగర్

సర్కారు భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని, ప్రభుత్వ భూముల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం కార్పొరేషన్‌లోని సర్వే నెం. 810లో అక్రమంగా నిర్మించిన ఇంటికి కూల్చివేసి ప్రభుత్వ సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ భూకబ్జాలాకు పాల్పడే వారిని వదిలిపెట్టేదిలేదని క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నాలుగో రోజు ముఖాముఖి



నవతెలంగాణ-కంటోన్మెంట్

డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ పాదయాత్ర కార్పొరేటర్ ముద్దం నరసింహ శుక్రవారం నాలుగో రోజు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి నాగిరెడ్డి కాలనీ, ఆనంద్ కాలనీ, ఆర్ఆర్ టౌన్‌షిప్, తిరుమల కాలనీ, కళింగ ఎంక్లేవ్, బాలాజీ ఎంక్లేవ్ తిరుగుతూ ప్రజలను కలిశారు ముఖాముఖిగా సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా నీటి సరఫరా సమస్య స్పీడ్ బ్రేకర్స్ డ్రయినేజీ క్లీనింగ్, స్ట్రీట్ లైట్స్, వీధి కుక్కల బెడద, లోవోల్టేజ్, అంతర్గత రోడ్ల సమస్య, ఎంఎంఆర్ గార్డెన్ నుండి భవాని నగర్ వరకు హై టెన్షన్ పోల్స్ విషయాలను స్థానికులు చెప్పారు. ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముత్యం నరసింహ యాదవ్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్థానికులు సత్తిరెడ్డి శర్మ స్వామి రాజగోపాల్, హరి కృష్ణ, రాయి వీరేందర్ రెడ్డి, అశోక్, క్రాంతి బాబు, చౌదరి బాబు.అధికారులు.. డీఈ బాలకృష్ణ, ఏఈ అరవింద్ కుమార్, డబ్ల్యూఐ శ్రీకాంత్, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ, టీపీఎస్ జస్వంత్‌చ ఏఎస్ఐ సతీష్ కుమార్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ డీఎల్ కే రెడ్డి, జీహెచ్ఎంసీ ఎలక్ట్రిక్ సూపర్వైజర్ కృష్ణ, స్వామి, నవీన్ కుమార్, అరుణ, ప్రకాష్, రమేష్. పాల్గొన్నారు..

ఈసీఐఎల్‌లో కండక్టర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఈసీఐఎల్ బస్టాండ్‌లో ఆర్టీసీ చైర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్ , ఆర్టీసీ సంస్థ ఎండీ విసి సజ్జనర్ ఆదేశానుసారంగా నిర్వహిస్తున్న కండక్టర్ శిక్షణ కార్యక్రమాలను గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఈ యాదగిరి ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమాల వల్ల కండక్టర్లు ఆర్టీసీ బస్సులో ఆక్యూపెన్సీ రేషియో గణనీయంగా పెంచే విధంగా ఆర్టీసీకి లాభాలు వచ్చే విధంగా పనిచేయాలని కోరారు. ప్రత్యేక శిక్షకుడు సూరజ్ పిల్లాయిని శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. ఈసీఎల్ బస్ స్టేషన్‌లో వివిధ షాపింగ్ స్టాల్స్, టాయిలెట్ల శుభ్రత, చలివేంద్రం, వాటర్ కూలర్, ప్రయాణికుల కోసం ఫ్యాన్లు ఏర్పాటు చేయడం చూసి సంతోషం వ్యక్తం చేశారు. ఇదే విధంగా ప్రయాణికులకు ఇంకా సకల సౌకర్యాలు చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ పీ చంద్రకాంత్‌కు ఆదేశించారు.

సేవా కార్యక్రమాల్లో మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్





నవతెలంగాణ-జవహర్ నగర్

రంజాన్ పండుగ సేవా కార్యక్రమాలలో జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్ అనేక సేవలు అందజేస్తున్నారు. తాజాగా ముస్లిం సోదరులకు రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలం గాణ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు తగిన న్యాయం జరుగుతుందన్నారు. మంత్రి మల్లారెడ్డి ఆదేశాల మేరకు రంజాన్ కానుకలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ప్రతీ పేద ముస్లింలు కూడా సంతోషంగా పండుగ జరుపుకోవాలని 25 కిలోల బియ్యం, పప్పు, ఉప్పు, నూనె ఇంటింటికి వెళ్లి వారికి అందజేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా వితంతువులకు వృద్ధులకు ఒక వెయ్యి రూపాయలు నగదు ఇవ్వడం జరుగుతున్నదని చెప్పారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మదర్సాలలో కొత్త బట్టలను ముస్లిం మైనారిటీల పిల్లలకు అందజేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని 25 ఏండ్ల కిందట రూ. 5000తో మొదలు పెట్టి ఈరోజు మూడు లక్షల రూపాయల వెచ్చించి పేద ముస్లింలను ఆదుకోవడం జరుగుతున్నదని తెలిపారు.

ఇచ్చిన మాట ప్రకారం ఈద్గాలో వజూ ఖానా నిర్మాణం

- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ పరిధిలోని ఎర్రకుంట ఈద్గాలో మైనారిటీ సోదరులకు ఇచ్చిన మాట ప్రకారం వజూ ఖానా, వాటర్ ట్యాంక్ సొంత ఖర్చులతో నిర్మించినట్టు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. శుక్రవారం వజూ ఖానా పనులను పర్యవేక్షించిన ఆమె మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం నాటికి ఈద్గాలో దశలవారీగా అన్ని పనులను పూర్తి చేస్తానని మైనారిటీ సోదరులకు ఇచ్చిన హామీ మేరకు మాట తప్పకుండా అమలు చేశానని అన్నారు. ఈద్గాలో వజూ ఖానా ఒకేసారి ఆరుగురు వాడుకునేటట్టు ఏర్పాటు చేసి అందుకు తగినట్టుగా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. ప్రజ లకు ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజల అభివద్ధికి పాటుపడుతున్నట్టు పేర్కొ న్నారు. ప్రజలు చూపిస్తున్న ఆధార అభిమానాలతో మరింత ఉత్సాహంతో అభివద్ధి కార్యక్రమాలలో ముందుకు దూసుకుపోతున్నానని అన్నారు. బీఆర్ ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, కట్ట బుచ్చి గౌడ్, అంజి, సత్యనారాయణ, శివ ,కృష్ణ, మజీద్ కమిటీ సభ్యులు గఫూర్, ఫారూఖ్, షేక్ రఫీక్ పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాప్రా డివిజన్ పరిధిలోని మసీదుల ప్రెసిడెంట్స్, ప్రధాన కార్యదర్శి, మసీదు ఇమాం,మౌసమ్‌లకు ట్రస్ట్ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి తోఫా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ



స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని మతాలు అన్ని వర్గాల వారికి ప్రాధాన్యతలను కల్పిస్తూ.... మునుపెన్నడు ఎరగని విధంగా అన్ని పండుగలకు కానుకలు పంపిణీ చేయడం జరుగుతున్న దన్నారు.కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్, ఇంద్రయ్య, మచ్చ పాండు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, షకీల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీలో డివిజన్ పరిధిలోని మసీదుల ప్రెసిడెంట్స్, ప్రధాన కార్యదర్శి లకు మసీదు ఇమాం,మౌసమ్ లకు ట్రస్ట్ ప్రతినిధి గుమ్మడి జంపాల్ రెడ్డి తోఫా పంపిణీ చేశారు.కార్యక్రమంలో బోయినీ శంకర్ యాదవ్, దూసరి నవీన్ గౌడ్, పూస రమేష్, నాదెండ్ల నవీన్, కుమార్, మనీశ్ ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఈద్గాలో సీసీ ప్లాట్ ఫామ్, వెయిటింగ్ హాల్‌లకు శంకుస్థాపన



నవతెలంగాణ-నాచారం

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈద్గాలో సీసీ ప్లాట్ ఫామ్, వెయిటింగ్ హాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల కష్టనష్టాలను తీర్చుతున్నామని అన్నారు. కార్పొరేటర్ పన్నాల సారథ్యంలో మల్లాపూర్‌ను ప్రగతి పదంలో అభివృద్ధి బాటలో ముందుకు తీసుకపోవడంలో ప్రభుత్వం కృషి జీహెచ్ఎంసి సహకారం ఎంతో ఉందని అన్నారు. ఇప్పటికే మల్లాపూర్ డివిజన్లో 90 శాతం అభివద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజల సమస్యలు పరిష్కరించడంలో జీహెచ్ఎంసీ మొదటి స్థానంలో మల్లాపూర్ నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ హరి లాల్, డిఈ రూపా, ఏఈ స్రవంతి, ఇన్‌స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పల్లా కిరణ్ కుమార్ రెడ్డి, వాసు దేవ్ గౌడ్, హమాలి శీను, పిఆర్ ప్రవీణ్, ఈద్గా అధ్యక్షులు మొయిన్ పాషా, మైనార్టీ ప్రతినిధులు మసూద్, అల్తాఫ్, మీర్ రెహ్మాన్ అలీ, ఉమర్, బాబు భాయ్ పాల్గొన్నారు.

త్వరలో మరో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్

- జిల్లా జడ్జి శ్రీదేవి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో అయిదు అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్లను ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా జడ్జి శ్రీదేవి తెలిపారు. మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి రైతు వేదిక భవనంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్కుంద, అడ్లూర్ ఎల్లారెడ్డిలో క్లినిక్‌లను ఏర్పాటు చేశామని, రైతులు ఎక్కువగా ఉన్న మరో గ్రామంలో వారం రోజుల్లో మరో క్లినిక్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతుల సమస్యలను ఈ క్లినిక్‌లో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సంద ర్భంగా జడ్జి శ్రీదేవీని సర్పంచ్ జానకి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్ర మంలో పలువురు న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

చెరువులను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ -నేరేడ్‌మెట్

చెరువులను మరింత అభివద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని అల్వాల్ కార్పొరేటర్ విజయశాంతి అన్నారు. శుక్రవారం ఆమె జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కొత్తచెరువు, చిన్నరాయుడు చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుల్లో అభివద్ధి పనులను వేగవంతం చేసేందుకు ఇరిగేషన్ ,ఎస్ఎన్‌డిపి, రెవెన్యూ అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ తాసిల్దార్ నాగమణి, ఎస్ఎన్‌డీపీ అధికారి పవన్ కుమార్, జోనల్ చైర్మెన్ రఘునందన్, నారాయణ, చిన్నారెడ్డి, ఈఈ రాజు,డీఈ మహేష్, స్థానిక నాయకులు కాలనీవాసులు అరవింద్ కుమార్, వెంకటేష్ గౌడ్, హరిబాబు, కవిత, ఉదయ తదితరులు పాల్గొన్నారు.

కుల మతాలకతీతంగా జరుపుకునే పండుగ రంజాన్

- కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ లోని బీఎన్ రెడ్డి నగర్, ఈసీ నగర్, పెద్ద చెర్లపల్లి, చిన్న చెర్లపల్లి ,మోడీ బంగ్లాస్ ,జేఎన్ఎన్ఎం కాలనీ మజీద్‌లల్లో ముస్లిం సోదర సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ కులాలకు, మతాలకు ప్రాంతాలకు అతీతంగా జరుపుకునే పండుగ పవిత్ర రంజాన్ పండుగ అన్నారు. ముస్లిం మైనారిటీ సోదర సోదరిమణులకు సీఎం కేసీఆర్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ముస్లిం మైనారిటీ నాయకులు రియాజ్, సులేమాన్, అలి బాయ్, నజీర్ భాయ్, దస్తూర్, రెహమాన్ , అజ్జు, మెహమూద్, ఇమ్రాన్, రఫిక్, సల్మాన్, సత్తర్ ,ఇంరాజ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు

సనత్‌నగర్‌లో బాలుడు దారుణ హత్య

నవతెలంగాణ-సనత్‌నగర్

హైదరాబాద్‌లోని సనత్‌నగర‌లో 8 ఏండ్ల బాలుడు దారుణ హత్యకు గురయ్యాడు. బాలుడి తండ్రికి ఓ హిజ్రాకు మధ్య చిట్టీ డబ్బుల విషయంలో గొడవ కారణంగా ఈ హత్య జరిగినట్టు తెలిసింది. . స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిజాఖాన్ అనే హిజ్రా స్థానికంగా చిట్టీల వ్యాపారం చేస్తుంటుంది. ఆ హిజ్రా దగ్గర వసీం అనే వ్యక్తి చిట్టీలు వేశాడు. దీనికి సంబంధించి డబ్బుల వ్యవహారంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. దాంతో వసీంపై కోపం పెంచుకుంది హిజ్రా. ఇదిలా ఉండగా వసీం కుమారుడు అబ్దుల్ వహీద్ నాలుగో తరగతి చదువుతున్నాడు. గురువారం సాయంత్రం నమాజ్ చేయడానికి వెళ్లి అతను అదృశ్యమయ్యాడు. దాంతో అతని కుటుంబసభ్యులు చుట్టుపక్కల వెతికి చివరికి సనత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే అదే రోజు రాత్రి సనత్ నగర్‌లోని అల్లావుద్దీన్ కోటి ఏరియాలో బాలుడి మృతదేహం ఓ నాలాలో కనిపించింది. సమా చారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే వహీద్ ఇంటి పక్కనే ఉండే ఓ హిజ్రా బాలుడిని మజీదు నుంచి తనతో వెంటబెట్టుకొని వెళ్లినట్టు స్థానికులు ఆరోపిం చారు. అనంతరం హిజ్రా ఇంటిపై స్థానికులు దాడి చేశారు. పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపు లోకి తీసుకువచ్చారు. అనంతరం విచారణ చేపట్టిన పోలీసులు.. బాలుడి తండ్రి, హిజ్రా మధ్య చిట్టీల విషయంలో ఉన్న గొడవే హత్యకు కారణమని పోలీసులు తెలిపారు. ఈ హత్య కేసులో ఐదుగురిని అరెస్టు చేసినట్టు తెలిపారు.

సనత్ నగర్ సంఘటన చాలా బాధాకరమని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆయన బాలుడిని చంపిన వారిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్షిస్తామని చెప్పారు.బాలుడిని కిడ్నాప్ చేసి హత్య చేసేందుకు ఆ మనుషులకు చేతులు ఎలా వచ్చాయి అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.డబ్బుల విషయంలో హత్య జరిగిందని తెలిపారు.

కనిపించె నెలవంక..రంజాన్ వేడుక

- నేడు రంజాన్ సందర్భంగా ముస్తాబైన మసీదులు
- మార్కెట్లకు పండుగ శోభ
- తెల్లవారుజాము వరకు కొనసాగిన కొనుగోళ్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరం రంజాన్ పండుగ శోభను సంతరించుకుంది. ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాస దీక్షలతో 30రోజులపాటు గడిపిన ముస్లిం సోదరులు నెలవంక దర్శనంతో శనివారం ఈదుల్ ఫితర్‌ను జరుపుకోనున్నారు.

మార్కెట్లలో షాపింగ్ సందడి

రంజాన్ పర్వదినం సందర్భంగా పాతబస్తీతో పాటు నగరంలోని పలు మార్కెట్లలో తెల్లవారుజాము వరకు వ్యాపార కార్యకలాపాలు కొనసాగాయి. మార్కెట్లు కొనుగోలుదారులతో సందడిగా మారాయి. అర్ధరాత్రి వరకూ దీపాల వెలుగులో పండుగ షాపింగ్ చేసుకోవడానికి ముస్లింలు ప్రాధాన్యం ఇస్తారు. దాంతో అర్ధరాత్రి దాటాక నగరంలో మార్కెట్లు జనం రద్దీతో కిటకిటలాడాయి. రంజాన్ కొనుగోళ్లు చివరి దశకు చేరుకోవడంతో క్రయవిక్రయాలు జోరందుకున్నాయి. ముస్లిం సోదరుల కొనుగోళ్లతో చార్మినార్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. అయితే షాపింగ్ కోసం కేవలం నగరవాసులే కాకుండా ఇతర జిల్లాల నుంచి సైతం ప్రజలు తరలివచ్చారు. పాతబస్తీలో చార్మినార్, గుల్జార్‌హౌజ్, లాడ్ బజార్, మదీనా, పత్తర్‌గట్టీ, ఘాన్సీ బజార్, పటేల్ మార్కెట్, షహరాన్ వంటివి ఒకప్పుడు ప్రధాన మార్కెట్లుగా ఉండేవి. క్రమేణా వాటికి పోటీగా వివిధ బస్తీల్లోనూ మార్కెట్లు వెలిశాయి. కొనుగోలుదారులు చార్మినార్‌కు మాత్రమే కాకుండా ప్రత్యామ్నాయ మార్కెట్‌లకూ వెళుతున్నారు. దీంతో ఆయా ప్రాంతాలు కూడా వినియోగదారులతో కిటకిటలాడాయి. ఎండల తీవ్రతకు పగటి సమయంలో జనం కాస్త తక్కువగా ఉన్నప్పటికీ రాత్రి సమయాల్లో భారీగా తరలి వస్తున్నారని షాపుల యజమానులు చెబుతున్నారు.

ముస్తాబైన ఈద్గాలు

హైదరాబాద్ నగరంలోని ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనల నిమిత్తం ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రధాన ఈద్గా మీరాలంతో పాటు కొత్తపేట్, మాదన్నపేట్, లంగర్‌హౌజ్, ఎర్రగడ్డ, సికింద్రాబాద్ ఈద్గాలలో ప్రార్థనలకు ఏర్పాట్లు జరిగాయి. అంతేగాక బస్తీల్లో ఉన్న మసీదుల్లోనూ ఏర్పాట్లు చేసి ముస్తాబు చేసినట్టు మతపెద్దలు తెలిపారు.

ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు : కలెక్టర్ అమోయ్ కుమార్



ముస్లిం సోదరులకు హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ఈద్ ఉల్ ఫితర్ పండుగ శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. ముస్లింలు అందరు రంజాన్ మాసాన్ని అత్యంత పవిత్రమైన మాసంగా పరిగణిస్తారని.. రంజాన్ మాస పవిత్రతతో ప్రతీ వ్యక్తి మానసిక పరివర్తన చెంది ప్రేమమూర్తిగా మార్పు చెందుతారని తెలిపారు. సర్వ మానవాళి సమానత్వాన్ని చాటుతూ, దాతత్వాన్ని అలవరచే రంజాన్ పండుగ వేళ ఇస్లాంను గౌరవించే ప్రతీ కుటుంబంలో ఆనందం వెల్లి విరియాలన్నారు.

రంజాన్‌ను సుఖ సంతోషాలతో జరుపుకోవాలి

- అందరికీ పండుగ శుభాకాంక్షలు
- రాష్ట్ర హెూం మంత్రి మహమ్మద్ అలీ



నవతెలంగాణ-సంతోష్‌నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ రంజాన్‌ను సుఖసంతోషాలతో జరుపుకోవాలని కోరుతూ అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు రాష్ట్ర హెూం మంత్రి మహమ్మద్ అలీ. రంజాన్ పండుగ సందర్భంగా గురువారం నవతెలంగాణ జర్నలిస్టు సింగ్‌తో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎంఐఎం నేత ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, మత పెద్దలు సూచనలతో ప్రజలందరూ రంజాన్‌ను ఎంతో ఆనంద ఉత్సవాలతో జరుపుకోవాలని పేర్కొన్నారు. నెల రోజుల పాటు నియమ, నిష్టలతో కఠిన ఉపవాస వ్రతం ఆచరించే ఈ పుణ్య రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదన్నారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపు మాపేందుకు చేసే కఠోర దీక్షే రంజాన్ ఉపవాస దీక్ష అని చెప్పారు.సీఎం కేసీఆర్ ఆదేశాలతో పండుగలు రంజాన్, బతుకమ్మ, క్రిస్మస్ లకు కానుకలు అందజేస్తున్నట్టు తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో స్వయం సంక్షేమ ఫలాలు ప్రకటించి ప్రతీ నిరుపేదకు ఏదో విధంగా అందించాలని దృక్పథంతో ప్రగతి పథకంలో తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. అన్నివేళల్లో కేసీఆర్ ప్రభు త్వం ప్రతీ నిరుపేదకు అండగా నిలుస్తున్నదని చెప్పారు సాంకేతిక పరిజ్ఞానంలో తెలంగాణ రాష్ట్రాన్ని నిలువెత్తుగా నిలబెట్టామన్నారు. నిరుపేదలకు అండగా నిలిచి డబుల్ బెడ్ రూం ఇండ్లు, నిరుపేద మహిళలకు కుట్టు మిషన్‌లు అందించడమే కేసీఆర్ ఆకాంక్ష అని తెలిపారు.

రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను తీసుకురావాలని సీఎం కేసీఆర్ పేరున ప్రార్థించారు.

బీజేపీతో భవిష్యత్తు లేదు

- సీపీఐ కార్యవర్గ సభ్యులు రాత్లావత్ శంకర్ నాయక్



నవతెలంగాణ-సంతోష్‌నగర్

కేంద్రంలోని నరేంద్ర మోడీని గద్దె దించకపోతే భారత ఆర్థిక వ్యవస్థ, భారత రాజ్యాంగ భవిష్యత్తు అధోగతి పాలవు తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాత్లావత్ శంకర నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేయడంతో పాటు మతోన్మాదాన్ని ముందు తెచ్చి రాజ్యాంగానికి, లౌకిక విలువలకు తూట్లు పొడుస్తున్నారని తెలిపారు. 'మోదీ కో హటావో దేశ్ కో బచావో' అంటూ యాకూత్ పురా నియోజకవర్గం సైదాబాద్ మండలంలోని ఐఎస్ సదన్, సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని సరళ దేవి నగర్‌లో 3వరోజైన శుక్రవారం సీపీఐ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో సీపీఐ హైదరాబాద్ నగర సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, స్థానిక నాయకులతో కలిసి రాత్లావత్ శంకర్ నాయక్ పాల్గొని కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా మనువాదాన్ని తెరమీదకి తెస్తున్నా రన్నారు. కమ్యూనిస్టు పార్టీలు కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వ తీరును నిక్కచ్చిగా ఎండగడుతున్నాయన్నారు. ప్రజలు వాస్తవాలను గ్రహించి కమ్యూనిస్టులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ సహకారం అందించాలని పిలుపునిచ్చారు. తొమ్మిదేండ్ల బీజేపీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తూ కార్మికుల జీవితాలను రోడ్లు పైకి పేదలను మరింత పేదరికంలోకి నెడుతున్నారన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఐఎస్ సాధన్ డివిజన్ కార్యదర్శి షేక్ మహమూద్, హైదరాబాద్ కౌన్సిల్ రూప్ సింగ్ నాయక్, హస్లి బాయి, రాజు, సురేష్, మధు, సల్మాన్, సుజాత బాయ్, స్థానిక ప్రజలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తొంట కృష్ణకు 'దళిత రత్న' అవార్డు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా 'దళితరత్న'అవార్డ్‌ను ప్రభుత్వ ఉపాధ్యాయుడు తొంట కృష్ణ అందుకున్నారు. దళిత రత్న అవార్డును షెడ్యూల్ కులాల అభివద్ధి శాఖ మంత్రి, మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఛైర్మన్ కొప్పుల ఈశ్వర్ శుక్రవారం తొంట కష్ణకు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల వర్కింగ్ ఛైర్మన్ మేడి పాపయ్యతోపాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు. తనకు దళిత రత్న అవార్డ్ రావడం పట్ల కష్ణ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మహనీయుల ఉత్సవ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే 'రమదాన్'

- టీఎన్జీవో అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

'ఈద్ ఉల్ ఫిత్ర' నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు, ఫిత్రా, జకాత్ దానధర్మాలు చేస్తారని, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే 'రమదాన్' మాసం అని టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, రాష్ట్ర మంత్రులు, కేంద్ర సంఘ అధ్యక్షులు మామిళ్ల రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్, కేంద్ర సంఘ నాయకులు, వివిధ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు, ప్రజలకు, కేంద్ర సంఘం ప్రాథమిక సభ్యులు, హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ప్రాథమిక సభ్యులకు టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా, అసాద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ తరపున డాక్టర్ ముజీబ్ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

పీర్జాదిగూడ కార్పొరేషన్ నెంబర్ వన్

- ఆదర్శవంతంగా పీర్జాదిగూడ
- మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పాలకవర్గం పనితీరు బేష్
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి
- పీర్జాదిగూడ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి



నవతెలంగాణ-బోడుప్పల్

అభివద్ధిలో, అవార్డులలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నెంబర్ వన్‌గా ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. రాష్ట్రంలోని మొత్తం 141 మున్సిపాల్టీలలో పీర్జాదిగూడ ఆదర్శవంతంగా నిలుస్తోందన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు రూ.2.03 కోట్లతో చేపట్టిన పలు అభివద్ధి పనులను మేయర్ జక్క వెంకట్ రెడ్డితో కలిసి ప్రారంభించిన మంత్రి పీర్జాదిగూడ మేయర్, పాలకవర్గ సభ్యులపై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశంలోని అనేక మున్సిపాలిటీలలో అమలు కానీ అభివద్ధి కార్యక్రమాలు పీర్జాదిగూడ కార్పోరేషన్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తడి, పొడి చెత్తను100 శాతం వేరు వేరుగా సేకరించడంతో పాటు సేకరించిన తడి చెత్త నుంచి సేంద్రీయ ఎరువును తయారు చేస్తున్నామన్నారు. సమీప భవిష్యత్తులో బయోగ్యాస్‌ను కూడా పీర్జాదిగూడ డంపింగ్ యార్డులో ఉత్పత్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే పొడిచెత్తను రీసైక్లింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఒక డంపింగ్ యార్డులో ఇంత పెద్ద పార్కు ఉండటం అద్భుతం అన్నారు. అలాగే హిందూ, ముస్లిం, క్రిస్టియన్ అనే తేడా లేకుండా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అధునాతన వైకుంఠధామంను పీర్జాదిగూడలో నిర్మించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశి స్సులు, పురపాలక మంత్రి కేటీఆర్ ఆలోచనలను, ఆదేశాలను పీర్జాది గూడ మేయర్, పాలకవర్గ సభ్యులు తూచా తప్పకుండ పాటించడం వలన అద్భుత ఫలి తాలు ఆవిష్కృతం అవుతున్నాయన్నారు.

రూ.2.03 కోట్ల అభివద్ధి పనుల ప్రారంభం...

20వ వార్డులోని శివసాయినగర్‌లో రూ 20.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మున్సిపల్ పార్కును మంత్రి ప్రారంభించారు. అలాగే పర్వతాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రూ.75లక్షల మింట్ కేంద్ర నిధులు, రూ.22 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టి న అదనపు తరగతి గదులను, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, టాయిలెట్స్, కిచెన్, ప్లే ఏరియా, కాంపౌండ్ వాల్‌ను ప్రారంభించారు. రూ.54 లక్షల వ్యయంతో సమీకత వ్యర్థాల శుద్ధీకరణ పార్క్ (డంపింగ్ యార్డ్) లోని ట్రెడెడ్ అండ్ ట్రిక్కెడ్ మిషన్ మంత్రి ప్రారంభించారు. 2వ వార్డులో రూ. 32.00లక్షల వ్యయంతో నిర్మించిన ఎస్సీ వైకుంఠధామంను మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డా.రామకష్ణరావు, కార్పొరేటర్లు కౌడే పోచయ్య, బోడిగే స్వాతి కష్ణ గౌడ్, బైటింటి శారద ఈశ్వర్ రెడ్డి, సుభాష్ నాయక్, ఏంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మద్ది యుగేందర్ రెడ్డి,బచ్చ రాజు,



కొ ఆప్షన్ సభ్యులు బోడిగే రాందాస్ గౌడ్,నాయకులు బోడిగే కష్ణ గౌడ్,ఈశ్వర్ రెడ్డి,బండారి రవీందర్, మాదుగుల చంద్రారెడ్డి, కుర్ర శ్రీకాంత్ గౌడ్, అలవాల దేవేందర్ గౌడ్,యాసారం మహేష్,జావీద్ ఖాన్,రఘువర్ధన్ రెడ్డి, ప్రభు, డీఈఈ శ్రీనివాస్, శానిటేరి ఇన్స్పెక్టర్ జానకి, ఏఈ వినీల్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ పండుగ శుభాకాంక్షలు : మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ సందర్భంగా విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. నెల రోజుల పాటు ఉప వాస దీక్షలు ఉండి, శనివారం నాడు ఈదుల్ ఫితర్ ప్రత్యేక ప్రార్థనలు చేయనున్న ముస్లిం లందరికి శుభాకాంక్షలు తెలిపారు. మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో కఠోర ఉపవాస దీక్షలు ఉండి, ఫిత్రా,జాకాత్ లతో పేదలకు సహా యం చేయటం ఎంతో గొప్ప విషయం అని అన్నారు.ఇస్లాం సమాజానికి అహింస, శాంతి, ప్రేమ, దయ, కరుణ, సౌభ్రాతృత్వాన్ని బోధిస్తుందని అన్నారు. రంజాన్ ఒక మంచి సందేశాన్ని ఇస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ రంజాన్ సందర్భంగా పేద ముస్లింలకు తోఫా లు అందిస్తూ అండగా ఉన్నారన్నారు. రంజాన్ పండుగను ఆనందోత్సా హాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ గెలుపు కోసం అందరు కృషి చేయాలి



నవతెలంగాణ -ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, పీసీసీ జనరల్ సెక్రెటరీ రఘువీరారెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గం ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. వ్యక్తిగత సమస్యలు పక్కనపెట్టి అందరూ కలిసికట్టుగా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. నూతన కమిటీలను త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గంలో మల్‌రెడ్డి రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే 'హాత్ సే హాత్' జోడో యాత్రలో అందరూ పాల్గొని కలిసికట్టుగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా సూచించారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి సంకేపల్లి సుధీర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సదాశివుడు, మల్లారం శ్రీనివాసరావు, కుట్ల నరసింహ యాదవ్, శ్రీపాల్ రెడ్డి, కిషోర్ గౌడ్, మంజుల రెడ్డి, స్వర్ణ మాధవి, రమేష్ నాయక్, రాజశేఖర్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్, బండ సురేందర్ రెడ్డి, పంజాల జైపాల్ రెడ్డి, వేణు యాదవ్, గోవర్ధన్, నారాయణ, సత్యనారాయణ, హేమంత్, కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు

- ఏసీపీ మహమ్మద్ గౌస్



నవతెలంగాణ-సంతోష్ నగర్

తెలంగాణ ప్రజలందరికీ సంతోష్‌నగర్ ఏసిపి మహమ్మద్ గౌస్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరూ సుఖసంతోషాలతో రంజాన్ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలన్నారు. ముస్లిం సోదరులకు, సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తకుండా అధికారులు సహకరించాలన్నారు. శాంతి భద్రత పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

జలమండలి ముందు కార్మికుల ధర్నా



నవతెలంగాణ-సిటీబ్యూరో

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు వెంటనే పెంచాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి.నారాయణ డిమాండ్ చేశారు. ఖైరతాబాద్‌లోని వాటర్‌బోర్డు ప్రధాన కార్యాలయం ఎదుట శుక్రవారం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పరిధిలో పనిచేసే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు జీవో 14, 60 ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న కార్మికులకు సైతం రెండుసార్లు వేతనాలు పెరిగాయని, వాటర్‌బోర్డులో పనిచేస్తున్న వారికి మాత్రం వేతనాలు పెరగలేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జీవో 11ప్రకారం రూ.9వేల నుంచి రూ.11వేల వరకు జీతాలు చెల్లిస్తున్నారన్నారు. దాంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, చాలీచాలని వేతనాలతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఇప్పటికైనా వేతనాలు పెంచి చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేతనాలు పెంచేవరకు వివిధ రూపాల్లో నిరస కార్యక్రమాలను చేపడ్తామని తెలిపారు. ఈ మేరకు డైరెక్టర్ శ్రీధర్‌బాబు, సీజీఎం ఖాదర్ అలీకి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ బీ.కిరణ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డితోపాటు అంజనేయులు, బాలరాజ్, జగన్, సురేష్ బాబు, యాదగిరి, కొండలు, శ్రీనివాస్ రెడ్డి, వాసు, అనిల్, జీ.సురేష్, విగ్నేష్, రమేష్, శ్రీకాంత్, ప్రవీణ్, గిరిబాబు, రవి, బాబు, సాయివర్మతోపాటు వందలాది మంది కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

జ్యూవెలరీ షోరూమ్‌ను ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో మణప్పురం జ్యూవెలరీ షోరూ మ్‌ను స్థానిక కార్పొరేటర్ బాణోత్ సుజాతా నాయక్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, షోరూమ్ సీఈవో నందకుమార్, సుష్మా నందకుమార్, డీసీపీ సాయి, ఏసీపీ పురుషోత్తం రెడ్డి, సీఐ జలంధర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గోపిరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, రామచందర్ నాయక్, కంపెనీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్స్ నిర్మించాలని జోనల్ కమిషనర్‌కు వినతి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ బస్తీలోని ప్రభుత్వ పాఠశాల వద్ద, అంబేద్కర్ విగ్రహం వెనకాల మసీదు వద్ద స్పీడ్ బ్రేకర్స్ వేయాలని సీపీఐ(ఎం) కూకట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి ఎం.శంకర్, బి.శ్రీనివాస్, మహేష్ గౌడ్, సాదా మహేష్, అశోక్ శుక్రవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమతను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పీడ్ బ్రేకర్లు లేనందు వల్ల బైక్‌లపై వచ్చేవారు స్పీడ్‌గా రావడంతో చిన్న పిల్లలు, పెద్దలకు యాక్సిడెంట్లు జరిగి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ప్రమాదాలను నివారించేందుకు స్పీడ్ బ్రేకర్ వేయాలని కోరారు స్పందించిన జోనల్ కమిషనర్ ట్రాఫిక్ అధికారితో మాట్లాడి వెంటనే వేయిస్తామని హామీనిచ్చారు.

నాలాల పూడికతీత పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



నాలాల పూడికతీత పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని 3వ ఫేస్‌లో గల నాలా పూడికతీత పనులను ఆయన పరిశీలించి ఏఈ సాయి ప్రసాద్‌కు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని ఎంత వరద వచ్చినా ఎక్కడా ఇబ్బంది కలగకుండా నాళాల పూడికను ఇప్పటినుంచే తీసే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ఎంత వర్షపాతం నమోదైనా నీరు వెళ్లడానికి అడ్డంకులు తొలుగుతాయని చెప్పారు. రాబోయే వర్షాకాలంను దృష్టిలో పెట్టుకుని ఎక్కడా ఇబ్బంది కలగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్నారు.

అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి
- జగద్గిరిగుట్టలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రింగ్ బస్తీలో శ్రీ శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద రూ.20 లక్షల సీడీపీ నిధులతో నూతనంగా చేపడుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభకార్యాలకు ప్రజలకు ఎంతో ఉపయోగపడేలా కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాపన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు బీసీ కులాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ప్రస్తుతం ఎనిమిదేండ్లలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని కులాల వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించి కోట్ల రూపాయల విలువ చేసే భూములను కేటాయించి ఆత్మ గౌరవ భవనాలు నిర్మిస్తోందని గుర్తు చేశారు. రాజకీయ పరంగా అవకాశాలు కూడా కల్పిస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ మాత సంఘం అధ్యక్షుడు మదన్మోహన్, లాల్‌కోట వెంకటాచారి, శ్రీనివాస్ ఆచారి, హనుమంత్ చారి, భిక్షపతి చారి, నందిపేట రవీంద్ర చారి, రాజశేఖర్ చారి, కిషోర్‌చారి, వెంకటేష్ చారి, బాలరాజ్, విష్ణు చారి, దరువు అంజయ్య కుత్బుల్లాపూర్ విశ్వ కర్మ సంఘం అధ్యక్షులు, వివిధ సంఘాల వారు, స్థానిక డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పబ్లిక్ కాంటాక్ట్ కార్యక్రమానికి ప్రజల నుంచి గొప్ప స్పందన లభిస్తుందని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. పబ్లిక్ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్ని విభాగాల అధికారులతో కలిసి ఆంజనేయనగర్, ప్రగతి నగర్ ప్రజలతో, అసోసియేషన్ సభ్యులతో కలిసి కాలనీలో పర్యటించారు. స్థానిక ప్రజలను స్వయంగా కలసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆంజనేయ నగర్ ప్రగతినగర్ ప్రజలతో మమేకమై పరిశీలించగా సీసీ రోడ్లు, డ్రయినేజీ, ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్, పార్క్ కాం పౌండ్ ఎత్తు పెంచడం, పార్క్ డెవల ప్మెంట్ కోసం, వాటర్ లైన్ల కోసం విజ్ఞ ప్తి చేయగా ఆ సమస్యలను పరిష్కరిం చే విధంగా చర్యలు తీసుకుంటానని ఆమె చెప్పారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ ఆనంద్, ఏఈ శ్రీనివాస్, వాటర్ వర్క్స్ మేనేజర్ సలోమి, వర్క్ ఇన్‌స్పెక్టర్ వినయ్, హార్టికల్చర్ సమత, ఆరోగ్య సంస్థ లింగ స్వామి, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సురేష్, వెంకటేష్..సీనియర్ నాయకులు కృష్ణం రాజు, భూమండ్ల అశోక్, వినోద్ కొడిచెర్ల, పరసు రామ్, కృష్ణ, మనోజ్, మహేందర్, సునీల్, భాస్కర్ రావు, వార్డు కమిటీ సభ్యులు, అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలకే ఉడాసీన్ భూముల వినియోగం

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లిలోని 540 ఎకరాల ఉడాసీన్ భూములను సామాజిక, అభివృద్ధి కార్యక్రమాల కోసం వినియోగిస్తామని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లిలోని మఠం భూములపై శుక్రవారం ఉడాసీన్ మఠాధిపతి శ్రీమహంత్ రఘుమునీజీతో ఎమ్మెల్యే చర్చించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ఐడీఎల్ కంపెనీని ఆనుకొని ఉన్న శ్రీఉడాసీన్ మఠానికి చెందిన 540 ఎకరాల భూమిని, సామాజిక సేవా కార్యక్రమాలకు, సనాతన ధర్మ స్థాపన కార్యక్రమాలకు వినియోగించేందుకు నిర్ణయించడం ప్రజల అదృష్టమని ఎమ్మెల్యే అన్నారు. విలువైన మఠం భూములను ప్రజల సేవా కార్యక్రమాల కోసం కేటాయించిన మఠాధిపతికి కృతజ్ఞతలు తెలిపి ఆశీర్వాదం పొందారు. తెలంగాణ ప్రభుత్వం, దేవాదాయశాఖ సహాయ సహకారాలతో మఠం భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోగలిగామని మునీజీ తెలిపారు. సామాజిక సేవలకు మఠం భూములను వినియోగిస్తామని, సామాజిక సేవలోనే దైవత్వం దాగి ఉందని అన్నారు. మఠం ఆధీనంలోని భూముల అభివృద్ధి కార్యక్రమాల విషయంలో సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యేని కోరారు. సుమారు పదివేల మంది అనాథ పిల్లలకు వసతి, చదువు, వైద్యం తదితర సేవా కార్యక్రమాల నిర్వహణకు అవసరమయ్యే ప్రణాళికలను సిద్ధం చేసి ఇవ్వాలని కోరారు. దేశవ్యాప్తంగా వేలాది ఎకరాల భూములతో ప్రజా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న ఉడాసీన్ మఠానికి తోడ్పాటును అందించే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తామని ఎమ్మెల్యే అన్నారు. అన్ని విభాగాల ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసి పూర్తి సహకారం అందించేలా చూస్తామని తెలిపారు. నగరంలోనీ కేబీఆర్ పార్క్‌ను మించిపోయేలా వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌ల నిర్మాణం, యోగా, మెడిటేషన్ కేంద్రాలు, ప్రతి రోజూ పదివేల మందికి అన్న ప్రసాద వితరణ సత్రాలు, యాగశాలలు, ఉచిత వైద్య కేంద్రాల నిర్మాణం వంటివి చేపట్టడం ద్వారా ప్రతిష్టాత్మకమైన ఉడాసీన్ మఠం సేవలను మరింత విస్తృతం చేయాలని మఠాధిపతి శ్రీ రఘుమునీజీ, ఎమ్మెల్యే కృష్ణారావు, మఠం ప్రతినిధి రామక్రిష్ణ నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ కార్పొరేటర్ మందడీ శ్రీనివాసరావు, మధుసుదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

రాష్ట్ర అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

- టెలి కాన్ఫరెన్స్‌లో బీఆర్ఎస్ శ్రేణులతో ఎమ్మెల్యే మాధవరం

నవతెలంగాణ-కూకట్‌పల్లి



రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. ఈనెల 25వ తేదీన జరగబోయే బహిరంగ సభ నేపథ్యంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌రావు శుక్రవారం నియోజకవర్గ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రధానంగా బహిరంగ సభకు సంబంధించి చర్చించారు. ప్రతి డివిజన్‌లో కార్పొరేటర్లు, కార్యకర్తలు సహా జెండా పండుగ, ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ జరిగే తెలంగాణ గార్డెన్స్‌కు చేరుకోవాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కార్పొరేటర్లు తగిన చర్యలు తీసుకోవాలని, ఎండ వేడిమి అధికంగా ఉండటం కారణంగా దానికి తగినట్టు దారి పొడవునా మంచినీటి సదుపాయం కల్పించాలని చెప్పారు.

ప్రజా సమస్యలన్నింటికీ పరిష్కారం : కార్పొరేటర్

నవతెలంగాణ-బాలానగర్



జీహెచ్ఎంసీ ప్రారంభించిన 'పబ్లిక్ కాంటాక్ట్' కార్యక్రమంతో డివిజన్‌లోని ప్రజాసమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అన్ని విభాగాల అధికారులతో నజీవన్ నగర్, గీతా నగర్, వినాయక్ నగర్ కాలనీల ప్రజలు, అసోసియేషన్ సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ద్వారా 'పబ్లిక్ కాంటాక్ట్' కార్యక్రమాన్ని ప్రారంభిందన్నారు. ఈ కార్యక్రమంపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, అంతే కాక అన్ని విభాగాల అధికారులతో కలసి పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం అనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మహమ్మద్ రషీద్, అశ్విని, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికారులు, వాటర్ వర్క్స్ సిబ్బంది, జీహెచ్ఎంసీ ఎస్ఆర్పీ నాగేశ్వర్ నాయక్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, ఎలక్ట్రికల్ సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు కమిటీ సభ్యులు, అసోసియేషన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట సీఐగా కె.క్రాంతి కుమార్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



బాలానగర్ జోన్ పరిధిలోని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌కు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో అడిషనల్ సీఐగా విధులు నిర్వహిస్తున్న కె.క్రాంతి కుమార్ శుక్రవారం బదిలీపై జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ వచ్చారు. ఇక్కడ పని చేసిన సీఐ పి.సైదులు సైబరాబాద్ కమిషనరేట్ (సిపి) కార్యాలయంలో క్రైమ్ విభాగంలో బదిలీపై వెళ్లారు. ఈ మేరకు సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర బదిలీ చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన క్రాంతి కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే తమ పోలీసుల లక్ష్యమన్నారు. అనంతరం క్రాంతి కుమార్‌కు వివిధ పాఠశాలలకు చెందిన కరస్పాండెంట్లతోపాటు పలు పార్టీలకు చెందిన నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన సీఐ పి.సైదులుకు వీడ్కోలు పలికారు.

దళితులపై దాడులను అరికట్టాలి



నవతెలంగాణ-బాలానగర్

రాష్ట్రవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని జాతీయ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షఉపాధ్యక్షులు బూదాల అమర్ బాబు, బాబూరావు శుక్రవారం హోంమంత్రి మహమూద్ అలీని కలసి విన్నవించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో తరచూ దళితులపై దాడులు జరుగుతున్నాయని, వీటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలపై మేడ్చల్, రంగారెడ్డి, మహబూబ్ నగర్, సంగారెడ్డి, మెదక్ తదితర జిల్లాల్లో దాడులు చేస్తున్నారని, దాడులను అరికట్టేందుకు పోలీసు ఉన్నతాధికారులకు తగు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అనంతరం హోంమంత్రిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, చిన్నా, బి. హరిబాబు, బి.చోటు, ఎస్. శ్రీకాంత్, సువర్ణ, కాయల కుమారి ఉన్నారు.

పబ్లిక్ కాంటాక్ట్ ద్వారా సమస్యల పరిష్కారం

- కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

నవతెలంగాణ-బాలానగర్



పబ్లిక్ కాంటాక్ట్ కార్యక్రమం ద్వారా కాలనీల్లోని సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుందని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్‌లోని నాగిరెడ్డి కాలనీ, ఆనంద్ కాలనీ, ఆర్ఆర్ టౌన్షిప్, తిరుమల కాలనీ, కళింగ ఎంక్లేవ్, బాలాజీ ఎంక్లేవ్‌లో శుక్రవారం అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో వాటర్ సరఫరా, స్పీడ్ బ్రేకర్స్, డ్రైనేజ్ క్లీనింగ్, స్ట్రీట్ లైట్స్, స్ట్రీట్ డాగ్స్, లోవోల్టేజ్, ఇంటర్నల్ రోడ్స్‌లో ఇరువైపులా కార్ పార్కింగ్, పార్క్ ప్లేస్‌లో పెట్రోలింగ్, ఎం ఎం ఆర్ గార్డెన్ నుంచి భవాని నగర్ వరకు హై టెన్షన్ పోల్స్ తదితర సమస్యలపై కాలనీవాసులు వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. సమస్యలను పరిశీలించి అధికారులకు వివరించి పనులు చేయిస్తామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాలనీ వాసులతో కలిసి ప్రతి గల్లీ తిరిగి సమస్యలను త్వరతిగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఇ బాలకృష్ణ, ఏఇ అరవింద్ కుమార్, శ్రీకాంత్ వాటర్‌వర్క్స్ మేనేజర్ తేజ, టిపిఎస్ జస్వంత్, ఏఎస్ఐ సతీష్ కుమార్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ డిఎల్ కే రెడ్డి, జిహెచ్ఎంసి ఎలక్ట్రిక్ సూపర్‌వైజర్ కృష్ణ స్వామి, నవీన్ కుమార్, అరుణ ప్రకాష్, రమేష్, పార్టీ నాయకులు మల్లేష్‌యాదవ్, మన్నే ఉదయ్ యాదవ్ బుర్రి, యాదగిరి మేకల, ఉదయ్‌చందు, యాదవ్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-మేడ్చల్



ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఎస్సై సత్యనారాయణ వివరాల ప్రకారం మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన ఇటబోయిన మహేందర్ యాదవ్ (38) మూడు రోజుల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయి రాజబొల్లారం గ్రామ రెవెన్యూ పరిధిలోని ఓ బావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బావిలో నుంచి మృతదేహానిన బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

'ప్రగతి యాత్ర'కు అపూర్వ ఆదరణ

- 50వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటన



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

"ప్రగతి యాత్ర" పేరిట చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ 50వ రోజు కాలనీల్లో పర్యటించారు. కోట్ల రూపాయలతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను పరిశీలిస్తూ.. ప్రజా సమస్యలను తెలుసుకుంటున్నారు. "ప్రగతి యాత్ర"కు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. శుక్రవారం జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని భద్ర సాయి నగర్, వీరస్వామి నగర్, బీరప్ప నగర్‌లో ప్రజలతో కలిసి ఎమ్మెల్యే పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీల వాసులు యాకయ్య, నాగభూషణం, విష్ణు, మాణిక్యం, సురేష్, జగదీష్, సాయి, విజయ్, అజయ్, శ్రీనివాస్, సమ్మయ్య వార్డ్ నెంబర్ ఇందిరారెడ్డి, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, దుర్గాప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన 'పది' మూల్యాంకనం

- సహకరించిన వారందరికీ ధన్యవాదాలు : డీఈవో రోహిణి

నవతెలంగాణ-సిటీబ్యూరో



పదో తరగతి జవాబు ప్రశ్నా పత్రాల మూల్యాంకనం ముగిసింది. రాంనగర్‌లోని సెయింట్ పౌయిస్ ఉన్నత పాఠ శాలలో (మేజర్ క్యాంపు), ఏసీ గార్డ్‌లోని హెూలీ మేరి ఉన్నత పాఠశాలలో (మైనర్ క్యాంపు) టెన్త్ జవాబు పత్రాల మూల్యాంకనం ఈనెల 13వ తేదీన ప్రారంభమై శుక్రవారంతో ముగిసింది. ఎలాంటి విమర్శలకు తావు లేకుండా జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నిర్ణీత సమయానికి మూల్యా ంకనను పూర్తి చేయించారు. జిల్లాకు కేటాయించిన మొత్తం 3 లక్షలా 66 వేలా 080 జవాబు పత్రాల న్నింటినీ సకాలంలో మూల్యాంకనం చేయించారు. ఏ రోజుకారోజు మూల్యాంకనం చేసిన పత్రాలను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు పంపించారు. మూల్యాంకన సమయంలో ఉపాధ్యాయుల కొరత రానివ్వకుండా డీఈవో చాకచక్యంగా వ్యవహరించారు. మేజర్ క్యాంప్ ఆఫీసర్‌గా వ్యవహరించిన డీఈవో ప్రతిరోజూ మూ ల్యాంకనం జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. నిఘా నీడలో మూల్యాంకనం జరిగింది. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయటంతో ఎప్పటికప్పుడు జరుగుతున్న లోటుపాట్లను తెలుసుకుని వాటిని సరిదిద్దే ప్రయత్నాలు చేశారు. స్ట్రాంగ్ రూమ్ క్యాంప్ ఆఫీసర్‌గా ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్‌గా జూపల్లి నర్సింగరావు, అడ్మినిస్ట్రేషన్ క్యాంప్ ఆఫీసర్లుగా ఖైరతాబాద్, మారేడుపల్లి డిప్యూటీ ఈవోలు సామ్యూల్ రాజ్, బాలు నాయక్ వ్యవహరించారు. మైనర్ క్యాంప్ ఆఫీసర్‌గా ముషీరాబాద్, నాంపల్లి డిప్యూటీ ఈవోలు చిరంజీవి, వెంకటేశ్వర్లు వ్యవహరించగా.. స్ట్రాంగ్ రూమ్ క్యాంప్ ఆఫీసర్‌గా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ శాంతి వ్యవహరించారు. ఈ మూల్యాంకనం ఎలాంటి అవాంఛనీయ ఘటనల్లేకుండా ప్రశాంతంగా ముగిసిందని పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ జూపల్లి నర్సింగరావు వివరించారు.

డీఈవోకు సన్మానం

పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం నగరంలోని సెయింట్ పౌయిస్, హెూలీ మేరీ స్కూల్లో తొమ్మిది రోజుల పాటు ప్రశాంత వాతావరణంలో జరిగిన నేపథ్యంలో శుక్రవారం మేజర్ క్యాంప్ ఆఫీసర్, డీఈవో ఆర్.రోహిణిని విద్యాశాఖ అధికారులు బొకె అందించి శాలువాతో సన్మానించారు. స్ట్రాంగ్ రూమ్ క్యాంప్ ఆఫీసర్‌గా వ్యవహరించిన జిల్లా ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ జూపల్లి నర్సింగరావుతో పాటు అడ్మినిస్ట్రేషన్ క్యాంప్ ఆఫీసర్లుగా వ్యవహరించిన ఖైరతాబాద్, మారేడుపల్లి డిప్యూటీ ఈవోలు సామ్యూల్ రాజ్, బాలు నాయక్‌లకు బొకే శాలువాతో సన్మానించారు.

మూసాపేట్ జామా మసీద్ ఇఫ్తార్ విందులో రాజేశ్వర్‌రావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి



రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్‌లో జామా మసీద్ కమిటీ మెంబర్స్ నిర్వహించిన ఇఫ్తార్ విందులో బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వడ్డేపల్లి మాట్లాడుతూ.. గంగా జమునా తెహజీబ్ సంస్కృతికి ప్రతీక అయిన హైదరాబాద్‌లో రంజాన్ మాసం వేడుకలు అద్భుతంగా జరుగుతున్నాయని చెప్పారు. అల్లా దయతో రంజాన్ పర్వదినాన్ని ఆనందంగా, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, డివిజన్ అధ్యక్షులు మనోహర్, బీజేపీ నాయకులు డాకయ్య, మల్లేష్, వినోద్, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

సత్యవాణి విద్యానికేతన్ హైస్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్‌నగర్ 130వ డివిజన్ పరిధిలోని ఎస్.ఆర్ నాయక్‌నగర్‌లో గల సత్యవాణి విద్యానికేతన్ హై స్కూల్ లో శుక్రవారం యూకేజీ విద్యార్థిని, విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. మేనేజింగ్ డైరెక్టర్ టి.వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. భాషా పితామహులు హిందీ పండిత్ విశ్వనాథ్ తివారి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఎంతగానో అలరించారు. అనంతరం విద్యార్థులకు పట్టాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరై సహకరించిన పేరెంట్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చక్కటి ప్రతిభ కనబరిచిన యూకేజీ చిన్నారులను అభినందించారు.

ఆర్టీఏ కార్యాలయంలో సినీ హీరో అల్లరి నరేష్ సందడి

నవతెలంగాణ-సిటీబ్యూరో



టాలీవుడ్ నటుడు అల్లరి నరేష్ శుక్రవారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హీరో నరేష్ తన కొత్త వాహనం కియా ఈవీ-6 జీటీ కారు రిజిస్ట్రేషన్‌కు అవసరమైన డిజిటల్ సంతకంతో పాటు ఫోటో ప్రక్రియను ఆర్టీవో ఎల్.రాంచందర్ ఆధ్వర్యంలో పూర్తిచేశారు. రూ.64.95లక్షల విలువగల ఈ కారుకు ఆర్టీఏ అధికారులు ఆన్‌లైన్ బిడ్డింగ్ అమౌంట్ రూ.94,899తో టీఎస్09జీబీ 2799 నంబర్‌ను కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు రాజు, శ్రీనుబాబు, సిబ్బంది పాల్గొనారు.



చెలరేగిన చెన్నై బౌలర్లు

చెన్నై: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) సీజన్-16లో సన్‌రైజర్స్ హైదరాబాద్ నిరాశాజనక ప్రదర్శన కొనసాగుతోంది. చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఏడు వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 134పరుగులే చేయగా.. ఛేదనలో చెన్నై జట్టు 18.4ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి 138పరుగులు చేసి గెలిచింది. తొలుత చెన్నై సూపర్ కింగ్స్ కట్టుదిట్టమైన బౌలింగ్, ఫీల్డింగ్ ముందు సన్‌రైజర్స్ బ్యాటర్లు క్రీజ్‌లో నిలవలేకపోయారు. ఓపెనర్ అభిషేక్ శర్మ 34 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. చెన్నై స్పిన్నర్ రవీంద్ర జడేజా 3 వికెట్లు తీసి సన్‌రైజర్స్‌ను దెబ్బకొట్టాడు. అభిషేక్ శర్మ రాహుల్ త్రిపాఠి (21), మయాంక్ అగర్వాల్ (2)లను జడేజా పెవిలియన్ చేర్చాడు. ఓపెనర్ హ్యారీ బ్రూక్ మరోసారి నిరాశపరిచాడు. 18 పరుగులు చేసిన బ్రూక్... ఆకాశ్ సింగ్ బౌలింగ్‌లో అవుటయ్యాడు. కెప్టెన్ మార్‌క్రమ్ 12, వికెట్ కీపర్ హెన్రిచ్ క్లాసెన్ 17 పరుగులు చేశారు. మార్‌క్రమ్‌ను తీక్షణ అవుట్ చేయగా, క్లాసెన్‌ను పథీరణ పెవిలియన్ చేర్చాడు. మార్కో జాన్సెన్ 17 పరుగులతో అజేయంగా క్రీజ్‌లో నిలిచాడు. చెన్నై బౌలర్లలో రవీంద్ర జడేజా మూడు, మథీశ పథిరన, ఆకాశ్ సింగ్, మహీశ్ థీక్షణ తలా ఒక వికెట్ తీశారు.

ఛేదనలో చెన్నైకు శుభారంభం దక్కింది. గైక్వాడ్(35), కాన్వే(77నాటౌట్) కలిసి తొలి వికెట్‌కు 87పరుగులు జతచేశారు. ఆ తర్వాత గైక్వాడ్‌ను ఉమ్రాన్ రనౌట్ చేయగా.. రహానే(9), రాయుడు(9) మరోసారి నిరాశపరిచారు. ఈ క్రమంలో కాన్వే, మొయిన్(6) కలిసి మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. మార్కండేకు రెండు వికెట్లు దక్కాయి. దీంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఈ సీజన్‌లో నాల్గో ఓటమిని చవిచూడగా.. చెన్నై జట్టు 4 విజయాలతో మూడోస్థానానికి ఎగబాకింది.

స్కోర్‌బోర్డు..

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇన్నింగ్స్: బ్రూక్ (సి)గైక్వాడ్ (బి)ఆకాశ్ సింగ్ 18, అభిషేక్ శర్మ (సి)రహానే (బి)జడేజా 34, త్రిపాఠి (సి)ఆకాశ్ సింగ్ (బి)జడేజా 21, మార్‌క్రమ్ (సి)ధోనీ (బి)తీక్షణ 12, క్లాసెన్ (సి)గైక్వాడ్ (బి)పథీరన 17, మయాంక్ అగర్వాల్ (స్టంప్)ధోనీ (బి)జడేజా 2, జాన్సెన్ (నాటౌట్) 17, సుందర్ (రనౌట్) ధోనీ 9, అదనం 4. (20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 134పరుగులు. వికెట్ల పతనం: 1/35, 2/71, 3/84, 4/90, 5/95, 6/116, 7/134 బౌలింగ్: ఆకాశ్ సింగ్ 3-0-17-1 దేశ్‌పాండే 3-0-26-0, తీక్షణ 4-0-27-1, మొయిన్ 2-0-18-0, జడేజా 4-0-22-3, పథీరన 4-0-22-1.

కాంట్రాక్టు అధ్యాపకుల మెడికల్ బదిలీలపై విచారణ జరపాలి

గెస్ట్ అధ్యాపకులను కొనసాగించాలి

- మంత్రి సబితకు ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంట్రాక్టు అధ్యాపకుల మెడికల్ బదిలీల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రజినీకాంత్, కిరణ్, ఎండీ జావెద్ కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆయా బదిలీల వల్ల ఉద్యోగాలు కోల్పోయిన గెస్ట్ అధ్యాపకులను కొనసాగించాలని కోరారు. జూన్‌లోనే వారికి రెన్యూవల్ ఉత్తర్వులను విడుదల చేయాలని తెలిపారు. విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇష్టానుసారంగా కాంట్రాక్టు అధ్యాపకుల మెడికల్ బదిలీలు చేపట్టడం వల్ల అనేక కాలేజీల్లో విద్యార్థుల బోధనకు అధ్యాపకుల కొరత ఏర్పడిందని తెలిపారు. ములుగు జిల్లా వాజేడు జూనియర్ కాలేజీలో ఉన్న కాంట్రాక్టు అధ్యాపకుల ందరూ బదిలీ అయ్యారని వివరించారు. ఈ క్రమంలో వచ్చే విద్యాసంవత్సరంలో విద్యార్థులకు ఎవరు తరగతులను బోధించాలని ప్రశ్నించారు. అధ్యాపకుల్లేకుంటే ఆ కాలేజీలో విద్యార్థులు ఎలా చేరతారని పేర్కొన్నారు. దీని ఫలితంగా ఆ కాలేజీ మూతపడే పరిస్థితికి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితి చాలా కాలేజీల్లో ఉందని తెలిపారు. భవిష్యత్‌లో పేద, గిరిజన, ఆదివాసీ విద్యను దూరం చేసినట్టు అవుతుందని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ముగుస్తున్నా ఇంతవరకు గత, ప్రస్తుత పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ మెస్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే వాటిని విడుదల చేయాలని కోరారు.

ఉపాధికి కూలీలు ఎక్కువగా హాజరయ్యేలా చూడాలి

సందీప్‌కుమార్ సుల్తానియా



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉపాధి హామీ పనులకు కూలీలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యేలా అన్ని చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆ శాఖ కమిషనర్ హన్మంతరావుతో కలిసి అన్ని జిల్లాల డీఆర్డీఓలు, అదనపు డీఆర్డీఓలతో ఉపాధి హామీ పనులు, కూలీల హాజరుపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారుల పర్యవేక్షణా లోపంతో కూలీల హాజరు తగ్గితే ఎట్టిపరిస్థితిల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ప్రతి రోజూ గ్రామపంచాయతీలో 200కు తగ్గకుండా కూలీలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. పనులు కాగానే మస్టర్స్ నమోదు జరిపి చెల్లింపులు చేయాలన్నారు. ట్యాంకు పనులు, ఇరిగేషన్ కెనాల్, రోడ్డు పనులు, చెరువుల్లో పూడిక తొలగింపులు, ఫారెస్టు ఏరియాల్లో పనులు, వ్యవసాయ రంగానికి సంబంధించిన పనులను గుర్తించాలని సూచించారు. మారుమూల గ్రామాల్లో కూలీల అవసరం ఎక్కువగా ఉంటుందనీ, ఆయా ప్రాంతాలను గుర్తించి పనులు కల్పించాలని కోరారు. కొన్ని జిల్లాలలో ఉపాధి పనులు, కూలీల హాజరు శాతం బాగున్నప్పటికీ, కొన్ని జిల్లాల్లో పనితీరు మెరుగుపడాలని సూచించారు. క్షేత్ర సాయిలో పనిచేస్తున్న ఫీల్డు అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది పనితీరు పై సమీక్షించాలని ఆదేశించారు. ఉపాధి పనులు, కూలీల హాజరు విషయంలో పూర్తి బాధ్యత డీఆర్డీఓలదేనన్నారు. ఈ విషయంలో పనితీరు బాగాలేని జిల్లాల నుంచి సంజాయిషీ కోరాలని ఆ శాఖ కమిషనర్‌ను ఆయన ఆదేశించారు. టెలీకాన్ఫరెన్సులో స్పెషల్ కమిషనర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కోహ్లీ, ధోనీ, రోహిత్‌కు ట్విట్టర్ షాక్



న్యూఢిల్లీ : క్రికెటర్లు ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు ట్విట్టర్ షాకిచ్చింది. శుక్రవారం ఉదయం తమ ట్విట్టర్ ఖాతాలకు ఉన్న బ్లూ టిక్‌ను కోల్పోయారు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ట్విట్టర్ పగ్గాలు అందుకున్న తర్వాత మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్‌లో పలు మార్పులు చోటుచేసుకున్నాయి. ట్విట్టర్ వెరిఫైడ్ బ్లూటిక్ కావాలనుకున్నవారు సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సిందేనని మస్క్ తొలుత ప్రకటించారు. అయితే, ధోనీ, కోహ్లీ, రోహిత్ ఇతర ట్విట్టర్ యూజర్లు సబ్‌స్క్రిప్షన్ తీసుకోలేదు. ఫలితంగా వారి ప్రొఫైల్స్ నుంచి తాజాగా బ్లూటిక్ ఎగిరిపోయింది. వెరిఫైడ్ బ్లూటిక్ కోసం యూజర్లు డబ్బులు చెల్లించాల్సిందేనని, చెల్లించని వారి ప్రొఫైల్స్ నుంచి బ్లూటిక్ మార్క్‌ను తీసేస్తామని ట్విట్టర్ ఇటీవల తెలిపింది. అంతకుముందు వెరిఫికేషన్ టిక్ ఇవ్వడానికి వేరే కారణం ఉందని కూడా పేర్కొంది. కోహ్లీ, ధోనీ, రోహిత్ శర్మ, ఇతర క్రికెటర్లకు ఉన్న 'లెగసీ బ్లూటిక్' కారణంగా ట్విట్టర్‌లో వారు మరింతగా దూసుకుపోతున్నారు. అయితే, శుక్రవారం ఉదయం వారి ప్రొఫైల్స్ నుంచి అకస్మాత్తుగా అవి మాయమయ్యాయి. ట్విట్టర్ మస్క్ చేతికి చిక్కాక బ్లూటిక్ పెయిడ్ సర్వీస్‌గా మారింది. యూజర్లకు బ్లూటిక్ కావాలంటే ఇండియాలో అయితే నెలకు రూ.900 సమర్పించుకోవాల్సిందే. అదే వెబ్‌లో అయితే ఈ ఫీజు నెలకు రూ.650గా ఉంది. రూ.6,800 చెల్లించి ఏడాదిపాటు ట్విట్టర్ ప్రీమియం సేవలను పొందొచ్చు. అంటే నెలకు దాదాపు రూ.566 పడుతుంది. అయితే, ఈ ప్లాన్ వెబ్‌కు మాత్రమే పరిమితం. ప్రముఖ వ్యక్తులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు తదితరులకు ట్విట్టర్ గతంలో తనంత తానుగానే బ్లూటిక్ ఇచ్చేది. ఇప్పుడు దానిని ఎవరైనా కొనుగోలు చేసుకోవచ్చు. ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రైబర్లు 4 వేల క్యారెక్టర్ల వరకు టెక్స్ పంపించుకోవచ్చు. ఇతరులు మాత్రం 280 క్యారెక్టర్లకు మించి పంపలేరు. అంతేకాదు, బ్లూ సబ్‌స్క్రైబర్లు 60 నిమిషాల నిడివి ఉన్న వీడియో లేదంటే 2జీబీ వరకు ఉన్న వీడియోను కూడా పంపుకోవచ్చు.

ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ వర్తింప చేయాలి

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన జేఏసీ ప్రతినిధులు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేయాలని కోరుతూ జేఏసీ ప్రతినిధులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుని శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో కలిసారు. ఆ చట్టం మొదలైన నాటి నుంచి పనిచేస్తున్న ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దేశంలోనే మన రాష్ట్రం ఉపాధి హామీలో నెంబర్‌వన్‌గా నిలవడంలో ఉపాధి హామీ ఉద్యోగుల పాత్ర మరువలేని దన్నారు. తమకు పే స్కేల్ అమలు చేయించేలా సీఎం కేసీఆర్‌ను ఒప్పించాలని కోరారు. ఇందుకు మంత్రి ఎర్రబెల్లి స్పందిస్తూ, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు అంజిరెడ్డి, గురుపాదం, నాగభూషణం, తదితరులు ఉన్నారు.

తగ్గిన ఉష్ణోగ్రతలు

- రాష్ట్రంలో తేలికపాటి, మోస్తరు వానలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో వాతావరణం కొంత మేర చల్లబడంది. ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీల మేర తగ్గాయి. రాష్ట్రంలో వచ్చే ఐదురోజుల రోజుల పాటు పలు జిల్లాల్లో కొన్ని చోట్ల ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి కె.నాగరత్న తెలిపారు. ఒకటిరెండు చోట్ల వడగండ్ల వాన కూడా పడొచ్చనీ, ఈదురుగాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నారు.

నవచిత్రం

కంగ్రాట్స్..



చిరంజీవి, సాయిధరమ్‌తేజ్

హీరో సాయిధరమ్‌తేజ్ నటించిన కొత్త చిత్రం 'విరూపాక్ష'. శుక్రవారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. మార్నింగ్ షో నుండే బ్లాక్‌బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుని టాక్‌ఆఫ్ ద ఇండస్ట్రీగా మారిపోయింది. ప్రేక్షకుల అభినందనలతో పాటు విమర్శకుల ప్రశంసలు పొందుతోంది. ఈ చిత్రాన్ని కార్తిక్ వర్మ దండు దర్శకత్వంలో, బాపినీడు సమర్పణలో నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ నిర్మించారు. మిస్టిక్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్ర విజయాన్ని పురస్కరించుకుని ట్విట్టర్ వేదికగా చిరంజీవి అభినందనలు తెలిపారు.'ఈ చిత్రానికి వస్తున్న అద్భుతమైన స్పందన చూస్తుంటే ఆనందంగా ఉంది. సాయిధరమ్‌తేజ్ మళ్లీ ఓ బ్లాక్‌బస్టర్ విజయంతో ప్రేక్షకుల ముందుకు రావడం, ఈ చిత్రానికి ఆడియన్స్ ప్రశంసలు, అభినందనలు అందించడం ఎంతో సంతోషం. ఈ చిత్రానికి పనిచేసిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు నా హృదయపూర్వక అభినందనలు' అని చిరంజీవి ట్వీట్‌లో పేర్కొన్నారు.

రామబాణంతో హ్యాట్రిక్ హిట్ ఖాయం

గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కలయికలో గతంలో 'లక్ష్యం', 'లౌక్యం' వంటి సూపర్ హిట్లు వచ్చాయి. ఇప్పుడు వారి కాంబోలో హ్యాట్రిక్ ఫిల్మ్‌గా 'రామబాణం' రాబోతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. ఇందులో గోపీచంద్ సరసన నాయికగా డింపుల్ హయతి నటిస్తుండగా, జగపతి బాబు, కుష్బు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు.

మే 5న ఈ సినిమా థియేటర్లలో భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్ విడుదల వేడుక రాజమండ్రిలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ ట్రైలర్‌ని రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా హీరో గోపీచంద్ మాట్లాడుతూ, 'దర్శకుడు వాసుతో ఇది నా మూడో సినిమా. 'లక్ష్యం, లౌక్యం' సినిమాలు ఎలా ఉన్నాయో.. ఇది కూడా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్. సినిమా చూసేటప్పుడు ఇది మన ఇంట్లో జరుగుతున్న కథలా అనిపిస్తుంది. అంతగా లీనమై ఈ సినిమా చూస్తారు. అలీ, నా కాంబినేషన్ చాలా బాగుంటుంది. ఈ సినిమా ఇంత బాగా రావడానికి ప్రధాన కారణం నిర్మాత విశ్వప్రసాద్, సహ నిర్మాత వివేక్. సినిమా చాలా బాగా వచ్చింది. ఈ వేసవిలో మీరు మా సినిమా చూసి కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. ఈ సినిమాకి రామబాణం అనే టైటిల్ పెట్టినందుకు బాలకృష్ణకి ప్రత్యేక కృతజ్ఞతలు' అని అన్నారు. 'లక్ష్యం, లౌక్యం' సినిమాలు ఎంత పెద్ద హిట్ అయ్యాయో.. ఈ రామబాణం కూడా అంతకంటే పెద్ద హిట్ అవుతుంది. ఈ సినిమాలో జగపతి బాబు, గోపీచంద్ నటించిన ప్రతి సన్నివేశం చూస్తుంటే.. నిజంగానే అన్నదమ్ములేమో అనిపిస్తుంది. కుటుంబ వ్యవస్థ గురించి, కుటుంబంలోని రకరకాల ఎమోషన్స్ గురించి ఈ సినిమాలో చాలా బాగా చేశాం. ఈమధ్య కాలంలో నేను ఎక్కువగా విన్న మాట.. హిట్ సినిమాలు వస్తున్నాయి కానీ, సరదాగా అందరూ కలిసి చూసే సినిమాలు రావట్లేదని. మా సినిమా అలాంటి సినిమానే. ఈ వేసవిలో కుటుంబమంతా కలిసి చూడొచ్చు.. మిమ్మల్ని ఈ సినిమా అసలు నిరాశపరచదు. గోపీచంద్ ఇప్పటిదాకా చేసిన అన్ని సినిమాల కంటే నెక్స్ట్ లెవెల్ సక్సెస్ ఈ సినిమా చూస్తుంది. ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని ఇస్తుంది. సెకండాఫ్‌లో కొన్ని సన్నివేశాలకు ప్రేక్షకులు కంటతడి పెడతారు' అని దర్శకుడు శ్రీవాస్ చెప్పారు.

కథానాయిక డింపుల్ హయతి మాట్లాడుతూ, 'కుటుంబ బంధాలతో పాటు ఇందులో కామెడీ, పాటలు అన్నీ ఉంటాయి. ఇంత మంచి సినిమాలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది' అని తెలిపారు. 'సినిమా చాలా బాగా వచ్చింది. చాలా కాలం తర్వాత మంచి ఫ్యామిలీ ఎమోషన్స్‌తో, మంచి యాక్షన్‌తో వస్తున్న సినిమా. ఇది వేసవి కాలంలో వస్తోంది. కుటుంబంతో కలిసి వెళ్లి చూడదగ్గ సినిమా' అని సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల అన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ కుమార్తె కృతి మాట్లాడుతూ, 'ఈ చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటూ టీం అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నాను. మే 5న ప్రేక్షకులంతా థియేటర్లకు వెళ్లి ఈ సినిమాని చూడాలని కోరుకుంటున్నాను' అని చెప్పారు.



గోపీచంద్, డింపుల్ హాయతి, శ్రీవాస్, కృతి, వివేక్ కూచిభొట్ల

సైంధవ్‌లో కీలక పాత్ర

వెంకటేష్ నటిస్తున్న 75వ చిత్రం 'సైంధవ్'. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంతో బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్ధిక్ టాలీవుడ్‌కి పరిచయం అవుతుండగా, మనోజ్ఞ పాత్రలో శ్రద్ధా శ్రీనాథ్ ఫిమేల్ లీడ్‌గా నటిస్తోంది. శుక్రవారం ఈ సినిమా లోని మరో ముఖ్య పాత్రను పరిచయం చేశారు మేకర్స్. ఇందులో డాక్టర్ రేణు పాత్రను రుహాని శర్మ పోషిస్తోంది. క్యారెక్టర్ లుక్ పోస్టర్‌లో రుహానీ ఎథ్నిక్ వేర్‌లో సీరియస్‌గా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ వైజాగ్‌లో జరుగుతోంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా చిత్రంగా దీన్ని అన్ని దక్షిణాది భాషలతోపాటు హిందీలో కూడా డిసెంబర్ 22న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది.



రుహాని శర్మ

అంతర్జాతీయంగా సత్తా చాటుతున్న తెలుగు సినిమా

'బాహుబలి, పుష్ప, ఆర్ ఆర్ ఆర్' వంటి చిత్రాలతో యావత్ ప్రపంచం తెలుగు సినిమా వైపు చూసేలా చేశాయి. ఇప్పుడు దేశం, భాషలకు అతీతంగా దక్షిణ భారత చిత్రాల పట్ల ముఖ్యంగా తెలుగు సినిమా అంటే అబ్బురపడేలా చేశాయనటంలో అతిశయోక్తి లేదు. ఈ ఎదుగుదల క్రమం చూసి ప్రాంతీయ, చిన్న దేశాల చలన చిత్ర నిర్మాణ సంస్థలు సాంకేతిక నిపుణులు నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని నేపాల్ సూపర్ స్టార్ భువన్ కె సి, యువ నటుడు ఆయుష్మాన్‌తో పాటు పలువురు నేపాల్ చలన చిత్ర ప్రముఖులు పేర్కొన్నారు. నేపాల్ రాజధాని ఖాట్మాండులోని నేపాల్ ఫిలిం బోర్డ్ ఆడిటోరియంలో ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ అఫ్ ఇండియా, నేపాల్ ఫిల్మ్ ప్రమోషన్ సర్క్యూట్ సంయుక్తంగా నిర్వహించిన ఇండో నేపాల్ ఫిలిం ఎక్స్ఛేంజి - 2023 సదస్సుకి మన దేశం నుండి ఎఫ్‌టిపిసి అధ్యక్షులు చైతన్య జంగా, కార్యదర్శి వీస్ వర్మ పాకలపాటి హాజరయ్యారు.



ఇటువంటి అంతర్జాతీయ సదస్సులు భాషా సరిహద్దుల్ని చెరిపి అంతర్జాతీయంగా ప్రేక్షకులను మమేకం అయ్యేలా చేస్తాయని, ఇటువంటి కార్యక్రమాలు అనేక దేశాలలో జరిపేలా ప్రణాళికలు చేస్తున్నామని ఎఫ్ టి పి సి ఇండియా అధ్యక్షులు చైతన్య జంగా, వీస్ వర్మ పాకలపాటి తెలిపారు. నేపాల్ చిత్రాలకు భారత్ దేశంలో వ్యాపార అవకాశాలు కల్పించడంతో పాటు నేపాలీ చిత్రాలు ఇండియాలోని పలు లొకేషన్లలో... అలాగే ఇండియన్ మూవీస్ నేపాల్‌లో చిత్రీకరణ జరుపుకొనేలా కృషి చేస్తున్న ఎఫ్ టి పి సి ఇండియా సంస్థ సేవలు అమోఘమని నేపాల్ ఫిలిం ప్రమోషన్ సర్క్యూట్ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు నూతన్ నిపాడే, హిమాల్ కొనియాడారు.

అల్లరి నరేష్ ఉగ్ర రూపం



'నాంది'తో విజయవంతమైన చిత్రాన్ని అందించిన అల్లరి నరేష్, విజయ్ కనకమేడల కాంబినేషన్ మరో యూనిక్, ఇంటెన్స్ మూవీ 'ఉగ్రం'తో వస్తున్నారు. శుక్రవారం మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్ ఉగ్రం కథాంశాన్ని రివీల్ చేసింది. 'నగరంలో మిస్సింగ్ కేసుల వెనుక ఉన్న కొంతమంది పవర్‌ఫుల్ వ్యక్తులపై నిజాయితీ గల పోలీసు భారీ రిస్క్ తీసుకుని చేసిన పోరాటమే 'ఉగ్రం'. అతని కుటుంబాన్ని కూడా టార్గెట్ చేస్తారు. అయితే అతను కేసును ఛేదించి, నేరస్థులను పట్టుకోవడానికి ఏం చేశాడు అనేది మాత్రం ఆద్యంతం ఆసక్తికరం. ట్రైలర్‌లో అల్లరి నరేష్ కొత్తగా, మునుపెన్నడూ చూడని ఫెరోషియస్‌పాత్రలో కనిపించారు. ట్రైలర్ రెండవ సగం అతన్ని బ్రూటల్ అవతార్‌లో ప్రజెంట్ చేసింది. ట్రైలర్‌లో యాక్షన్‌తో పాటు ఎంటర్‌టైన్‌మెంట్ కూడా ఉందని చెప్పకనే చెప్పింది. సిద్ సినిమాటోగ్రఫీ, శ్రీచరణ్ పాకాల అద్భుతమైన బీజీఎం గ్రేట్ వాల్యుని జోడించాయి. నరేష్ భార్యగా మిర్నా బాగా నటించింది' అని చిత్ర బృందం తెలిపింది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది నిర్మించిన ఈ చిత్రం వేసవి కానుకగా మే 5న విడుదల కానుంది.

టైమ్ లెస్ లవ్

నాగ చైతన్య హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వంలో రూపొందుతున్న తెలుగు-తమిళ ద్విభాషా చిత్రం 'కస్టడీ'. మే 12న థియేటర్లలో ప్రేక్షకులకు థ్రిల్ అందించడానికి సిద్ధంగా ఉంది. తాజాగా ఈ సినిమా సెకండ్ సింగిల్‌కి సంబంధించిన అప్‌డేట్‌ని అందించారు మేకర్స్. 'టైమ్‌లెస్ లవ్..' అనే పాటను ఈ నెల 23న విడుదల చేయనున్నారు. ఇళయరాజా, ఆయన తనయుడు యువన్ శంకర్ రాజా ఈ 'టైమ్‌లెస్' ట్రాక్‌ని స్కోర్ చేశారు. ఈ పాట రిలీజ్ పోస్టర్‌లో సూచించినట్లుగా ఇదొక రెట్రో-స్టయిల్ నెంబర్ అని అర్థమవుతోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీ నిర్మాణ విలువలు, సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమా తెరకెక్కుతోంది. పవన్‌కుమార్ సమర్పిస్తున్న ఈ చిత్రంలో కృతి శెట్టి, అరవింద్ స్వామి, ప్రియమణి, శరత్ కుమార్, సంపత్ రాజ్, ప్రేమి అమరేన్, వెన్నెల కిషోర్, ప్రేమి విశ్వనాథ్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: వెంకట్ ప్రభు, సినిమాటోగ్రాఫర్: ఎస్ఆర్ కతీర్, ఎడిటర్: వెంకట్ రాజన్, డైలాగ్స్: అబ్బూరి రవి.



నాగచైతన్య, కృతిశెట్టి

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ముందడుగేయని ఆర్అండ్‌బీ పునర్వ్యవస్థీకరణ

ఆగిన పదోన్నతులు, బదిలీలు

ఆఫీసులు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటులో జాప్యం

- జీవో జారీ చేసి నాలుగు నెలలైనా కార్యాచరణకు నోచట్లే
- రూ.1400 కోట్లు కేటాయింపు.. ఖర్చువ్వని వైనం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఆర్అండ్‌బీ డిపార్ట్‌మెంట్, చీఫ్ ఇంజనీర్ (ఆర్అండ్‌బీ), అడ్మినిస్ట్రేషన్ అండ్ రోడ్లు భవనాల శాఖల ఇంజనీర్లతో సుదీర్ఘంగా సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బీ పునర్వ్యవస్థీకరణకు చర్యలు చేపట్టింది. ఇందుకోసం 2022 డిసెంబర్ 31న జీవో ఎంఎస్ నెంబర్ 51 జారీ చేసింది. రాష్ట్రం గణనీయ పురోగతిని సాధించడం, అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతున్నందున ట్రాక్టర్లు, హార్వెస్టర్లతో సహా ఇతర రకాల వాహనాల వినియోగం అనేక రెట్లు పెరిగినందున రోడ్ల నిర్వాహణ, విస్తరణ అవసరాన్ని కూడా పెంచిందని ప్రభుత్వం పేర్కొంటుంది. పెరుగుతున్న ట్రాఫిక్‌ను సవాల్‌గా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రయాణికుల సౌకర్యార్థం రహదారుల నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేసింది. సమర్థవంతమైన పర్యవేక్షణతో పాటు అర్ అండ్ బీ కి సంబంధించిన ఇంజనీర్లకు ఏకరీతి పని భారం ఉండేందుకు వీలుగా పునర్వ్యవస్థీకరణ చేయాలని నిర్ణయించింది.

పునర్వ్యవస్థీకరణ ఇలా..

ఇంజనీర్ల సమీక్షలో వచ్చిన సూచనల్ని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పెరిగిన అవసరాలను దృష్టిలో పెట్టుకుని రవాణా, రోడ్లు భవనాల శాఖను పునర్వ్యవస్థీకరణ చేయాలని 2022 డిసెంబర్ 31న జీవో ఎంఎస్ నెంబర్ 51 జారీ చేసింది. ఈ జీవో ప్రకారం రాష్ట్రంలో ప్రస్తుతమున్న ఆర్ అండ్ బీ శాఖ రూపురేఖలే మారిపోనున్నాయి. కొత్త కార్యాలయాలు, కొత్త ఉద్యోగాలు రానున్నాయి. అందులో భాగంగా రాష్ట్రంలో మూడు కొత్త చీఫ్ ఇంజనీర్ల కార్యాలయాలు, రెండు టెరిటోరియల్ చీఫ్ ఇంజనీర్ల కార్యాలయాలు, ఒక చీఫ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్) కార్యాలయం, 10 కొత్త సర్కిళ్లు, 13 కొత్త డివిజన్లు, 79 కొత్త సబ్ డివిజన్లు, 124 సెక్షన్లు, ఒక సర్కిల్, 3 డివిజన్లు, 15 సబ్ డివిజన్లు, 96 విభాగాలను రూపొందించారు. మెరుగైన పర్యవేక్షణ కోసం ఇప్పటికే ఉన్న కార్యాలయాలను మార్చాల్సి ఉంటుంది. సెక్షన్లు ఏర్పాటుతో పాటు రోడ్లు, భవనాలు, జాతీయ రహదారులు, భవనాలు, ఎలక్ట్రికల్, క్వాలిటీ కంట్రోల్‌కు ప్రత్యేకమైన సర్కిల్, డివిజన్, సబ్ డివిజన్ కార్యాలయాల్ని పెట్టడం ద్వారా కొత్త పోస్టుల్ని భర్తీ కానున్నాయి. కార్యాలయాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, నియమాకాలు, పదోన్నతుల కోసం కసరత్తు చేసిన ప్రభుత్వం కార్యాచరణకు పూను కోవడంలో జాప్యం చేస్తుందని పలువురు ఉద్యోగులు అభిప్రాయ పడుతున్నారు.

పనులు, పర్యవేక్షణ కుంటు

పునర్వ్యవస్థీకరణ జరగకపోవడం వల్ల ఆర్ అండ్ బీలో పనులు, పర్యవేక్షణ కుంటుపడుతుందని పలువురు ఇంజనీర్లు, సెక్షన్ అధి కారులు పేర్కొంటున్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తామని ప్రకటించిన కార్యాలయాల్ని ఏర్పాటు చేయలేదు. కొత్తగా గుర్తించిన ప్రాంతాల్లో ఆయా కార్యాలయాలు ఏర్పడక పోవడంతో పాత కార్యాలయాల్లో పనిచేస్తున్న అధి కారులు, ఉద్యోగులు తమ సేవల్ని, విధుల్ని విస్తరించ లేకపోతున్నారు. కార్యాలయాల ఏర్పాటు, ఇన్ ఫ్రాస్టక్చర్, పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం రూ.1400 కోట్ల మేరకు నిధుల్ని కేటాయించినప్పటికీ పనులు ముందుకు సాగట్లేదు.

472 పోస్టుల సృష్టికి అనుమతి

రోడ్లు భవనాల శాఖను పునర్వ్యవస్థీకరణ చేయడం ద్వారా ఆ శాఖ పరిధిలో పెరిగిన అవసరాల మేరకు 472 కొత్త పోస్టులు సృష్టించబడ్డాయి. ఈ మేరకు ప్రభుత్వం పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చింది. ఈ పోస్టులను రెండేండ్ల వరకు డైరెక్టు రిక్రూట్‌మెంట్ పద్ధతి కాకుండా పదోన్నతుల ద్వారా మాత్రమే భర్తీ చేయాల్సి ఉంటుంది. రాష్ట్రంలో రెండు చీఫ్ ఇంజనీర్ (సివిల్) పోస్టులు, ఒక చీఫ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), 10 సూపరింటెండెంట్ ఇంజనీర్ (సివిల్), రెండు సూపరింటెండెంట్ (ఎలక్ట్రికల్), 11 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్), రెండు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), 90 డిప్యూటీ ఇంజనీర్ (సివిల్), 12 డిప్యూటీ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), 132 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(సివిల్), 31 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), 7 నాన్‌టెక్నికల్ పర్సనల్ అసిస్టెంట్, 23 టెక్నికల్ ఆఫీసర్లు, 28 డివిజనల్ ఎకౌంట్స్ ఆఫీసర్లు గ్రేడ్-2 పోస్టులు, 23 సూపరింటెండెంట్ పోస్టులు, 13 అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్లు, 11 జూనియర్ టెక్నికల్ ఆఫీసర్లు, 13 సీనియర్ అసిస్టెంట్లు పోస్టులు, 61 జూనియర్ అసిస్టెంట్ పోస్టులు పదోన్నతుల ద్వారా భర్తీ చేయాల్సి ఉంటుంది.

నాలుగు నెలలుగా పదోన్నతులు, బదిలీల జాప్యం

రాష్ట్రంలో ఆర్ అండ్ బీ పునర్వ్యవస్థీకరణ జీవో వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా అమలుకు నోచట్లేదు. కొత్తగా సృష్టించబడిన 472 పోస్టులకు సంబంధించి పదోన్నతుల ద్వారా భర్తీ చేయాల్సి ఉంది. జీవోను అమలు చేయకపోవడం వల్ల పదోన్నతులు పొందే ఉద్యోగులు నిరాసతో ఉన్నారు. డివిజనల్ ఎకౌంట్ ఆఫీసర్ అర్హత పరీక్ష 2017లో నిర్వహించిన ప్రభుత్వం అందులో అర్హత సాధించిన ఉద్యోగులకు ఇప్పటికీ పదోన్నతులు కల్పించలేదు. ఆర్ అండ్ బీ పునర్వ్యవస్థీకరణ జరిగితే వారందరికీ పదోన్నతి లభించనుంది. అదే విధంగా కొత్తగా ఏర్పాటు చేసే సర్కిల్, డివిజన్, సబ్ డివిజన్, సెక్షన్ కార్యాలయాల్లోకి ఉద్యోగుల బదిలీలు జరగాలి. పదోన్నతులు, బదిలీల ప్రక్రియ జరగకపోవడంతో వందలాది మంది ఆర్ అండ్ బీ ఉద్యోగులే కాకుండా పదోన్నతుల కోసం అర్హుల పరీక్షల్లో ఉత్తీర్ణులైన ఇతర శాఖల ఉద్యోగులు కూడా ఎదురు చూస్తున్నారు. మూడు చీఫ్ ఇంజనీర్ల కార్యాలయాలతో పాటు మంచిర్యాల, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రిభువనగిరిలో ఆర్ అండ్ బీ, వరంగల్ (ఎలక్ట్రికల్), నిజామాబాద్ (నేషనల్ హైవే)కు సంబంధించి సర్కిల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి. ములుగు, గజ్వేల్, భద్రాచలం, మిర్యాలగూడ, నారాయణపేటలో ఆర్ అండ్ బీ, నిజామాబాద్, వరంగల్ (ఎలక్ట్రికల్), జనగాం, మహబూబ్‌నగర్, సిద్దిపేట (నేషనల్ హైవే), ప్రాజెక్టు డివిజన్-1, ప్రాజెక్టు డివిజన్-2, ప్రాజెక్టు డివిజన్ -3 భవనాల డివిజన్ కార్యాలయాలు నెలకొల్పాలి. వీటితో పాటు 79 సబ్ డివిజన్, 124 సెక్షన్ కార్యాలయాల్ని ఆయా మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసే ప్రక్రియ ఇంకా మొదలు కాలేదు.

తెలంగాణ సంక్షేమ పథకాలను కేంద్రం కాపీ కొడుతుంది

- గజ్వేల్, రాష్ట్ర అభివృద్ధి దేశానికి దిక్సూచి
- రాష్ట్ర ప్రజలకు గులాం గిరి చేస్తాం తప్ప, ఢిల్లీ పెద్దలకు కాదు: ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు



నవ తెలంగాణ -గజ్వేల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను కేంద్ర ప్రభుత్వం కాపీ కొడుతుందని ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో శుక్రవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావు హాజరై మాట్లాడారు. గజ్వేల్‌తో పాటు రాష్ట్ర అభివృద్ధి దేశానికే దిక్సూచిగా మారనున్నదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి గజమాల లాంటిదన్నారు. పేదలకు న్యాయం జరగాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని తెలిపారు. 70 ఏండ్లలో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలు పరిపాలించిన రోజుల్లో గజ్వేల్ నియోజకవర్గం ఎలా ఉండేదో, ఈ ఏడేండ్లలో గజ్వేల్‌లో ఎన్ని మార్పులు జరిగాయో ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలో రైతులు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు జరిగితే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి వార్తలు రాసేవారన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారి, వివిధ రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చిన వారు తెలంగాణతో పాటు గజ్వేల్ అభివృద్ధిని చూసి కితాబిస్తున్నారన్నారు. గతంలో గణేష్ నిమజ్జనాలు, బతుకమ్మ పండుగలు ఎక్కడ నిమజ్జనం చేయాలోనని ప్రజలు అయోమయానికి గురయ్యేవారని, కానీ ప్రస్తుతం మిషన్ కాకతీయ ద్వారా అనేక చెరువులు, కుంటలను అభివృద్ధి చేశామని, పుష్కలంగా నీళ్లు ఉన్నాయని వాటిల్లో నిమజ్జనం చేస్తున్నారన్నారు. గజ్వేల్‌కు ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చాక రింగు రోడ్డు, పార్కులు, రైల్వేస్టేషన్, డ్యాములు తెచ్చారన్నారు. గతంలో గజ్వేల్‌లో యాసంగిలో 7 వేల ఎకరాలు సాగు చేసేవారని, ప్రస్తుతం 17 వేల ఎకరాలను సాగు చేస్తున్నారని తెలిపారు. గులాబీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గులాం గిరి చేస్తుంది తప్ప, ఢిల్లీ పెద్దలకు కాదని స్పష్టంచేశారు. కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్సీ వెంకటేశ్వర్లు, మెదక్ జిల్లా పరిషత్ చైర్మెన్ రోజా శర్మ, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మెన్ కృష్ణారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మానవ వనరుల అభివద్ధి సంస్థ చైర్మెన్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జకీర్, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లి మండలంలో....

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంతోపాటు మంగల్‌పాడ్, తానాకలాన్ తదితర గ్రామాల్లో సుమారు గంటపాటు వర్షం కురిసింది. దీంతో రోడ్డుమీద ఆరబెట్టిన ధాన్యం తడిచి ముద్దయింది. తుమ్మ చెట్టు విరిగి రోడ్డుపై పడింది. రెంజల్ మండలం వ్యాప్తంగా ఈదురుగాలులకు నేలకొరిగిన వరి పంటను, తడిచిన ధాన్యాన్ని అధికారులు పరిశీలించారు. కమ్మర్‌పల్లి మండలంలో తీవ్ర నష్టం వాటిల్లింది. మామిడి కాయలు నేలరాలగా, నువ్వు, వరి, సజ్జ పంటలు నేలవాలాయి.

పేదలకిచ్చిన భూములకు పట్టా పాసుపుస్తకాలిచ్చి..

ధరణీ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి

- కొండాపూర్ మండలంలో రైతుల ఆందోళన:తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పేదలకు అసైన్డ్ చేయబడిన భూములను ధరణీ వెబ్‌సైట్‌లో చేర్చి సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మహ్మదాపూర్ గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిర్వహిస్తున్న ఆందోళనలో సాగర్ పాల్గొని మాట్లాడారు. మన్మోహన్‌సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో మహ్మదాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 22లో 188 మంది పేదలకు 32 ఎకరాల భూమిని పేదలకు అసైన్డ్ చేశారని తెలిపారు. రైతులకు పట్టాలు పంపిణీ చేసి పాసుపుస్తకాలు కూడా జారీ చేయబడ్డాయని తెలిపారు. కాగా, ఆ భూముల వివరాల్లో రైతుల పేర్లు ధరణి పోర్టల్‌లో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. అసైన్డ్ చేసినప్పటి నుంచి రైతులు భూమిని సాగు చేసుకుంటూ కబ్జాలో ఉన్నారని తెలిపారు. 12 ఏండ్లుగా భూమిని నమ్ముకుని సాగు చేసుకుంటున్న రైతుల పేర్లను ధరణీలో చేర్చకుండా అన్యాయం చేయడం సరైంది కాదన్నారు. పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు లేని కారణంగా రైతు బంధు, రైతు బీమా, పంట రుణాలు, పంట నష్టం, ఇతర రాయితీలేవీ అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏండ్ల తరబడిగా భూమిని నమ్ముకుని సాగు చేసుకుంటున్న రైతులకు వెంటనే కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను జారీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం చేయని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

కార్యక్ర మంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య, ఉపాధ్యక్షులు బి.యాదవరెడ్డి, నాయకులు అమ్మ తమ్మ, సుశీల, చంద్రమ్మ, మనెమ్మ యాదయ్య, రాములు, కమలమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- కొనసాగుతున్న ఐకేపీ వీఓఏల సమ్మె



నవతెలంగాణ- విలేకరులు

ఐకేపీ వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ వారు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె శుక్రవారం ఐదో రోజుకు చేరింది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో వీవోఏల నిరవధిక సమ్మెకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మద్దతు తెలిపారు. వీఓఏలను సెర్ప్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కడ్తాల్ మండల కేంద్రంలో వీఓఏలు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని స్థానిక నాయకులతో కలిసి టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ సందర్శించి సంఘీభావం ప్రకటించారు. వీవోఏలకు పనికి తగ్గ వేతనం కల్పించాలని తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, ఎంపీపీ నిర్మల శ్రీశైలగౌడ్ అన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఐదోవ రోజు కొనసాగుతున్న వీఏవోల దీక్షకు మద్దతు ప్రకటించారు.

చిట్యాల పట్టణ కేంద్రంలో వీఓఏల సమ్మెకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వీఓఏ సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మర్రిగూడ మండల కేంద్రంలో, దామరచర్లలో ఐకేపీ, వీఓఏలు నిరవధిక సమ్మెలో భాగంగా చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపారు. నాంపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ఐకేపీ, వీవోఏల సమ్మెకు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం మద్దతు తెలిపారు.

ప్రీతిది ఆత్మహత్యే..

- ఫోరెన్సిక్, పోస్టుమార్టం నివేదికలో వెల్లడి : సీపీ ఏవీ రంగనాథ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పీజీ వైద్య విద్యార్థిని ప్రీతిది ఆత్మహత్యేనని, ఈ మేరకు ఫోరెన్సిక్, పోస్టుమార్టం నివేదికల్లో స్పష్టంగా ఉందని వరంగల్ పోలీసు కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం వరంగల్ కమిషనరేట్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రీతి ఆత్మహత్యపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సవివరణ ఇచ్చారు. వారం, పది రోజుల్లో ఛార్జ్ షీట్ దాఖలు చేయనున్నట్టు తెలిపారు. సైఫ్ వేధింపుల వల్లే ప్రీతి ఆత్మహత్య చేసుకుందన్నారు. పాయిజన్ ఇంజక్షన్ తీసుకోవడం వల్లే చనిపోయిందని తెలిపారు. ప్రీతి కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం విదితమే. ఇటీవలే ప్రధాన నిందితుడైన సైఫ్‌కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

డ్రైవర్ సాధికారత పథకం గొప్ప వరం

మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న డ్రైవర్ సాధికారత పథకం గొప్ప వరం లాంటిదని ఎస్సీ అభివృద్ధి, మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 78 మంది లబ్ధి దారులకు ఆయన కార్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రిస్టియన్ మైనార్టీ యువతకు అండగా నిలిచేలా ప్రభుత్వం డ్రైవర్ సాధికారత పథకాన్ని ప్రారంభించిందని చెప్పారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని తెలి పారు. కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ క్రిస్టియన్లకు 60 శాతం సబ్సిడీతో కార్లను అందజేస్తున్నట్టు వివరించారు. లబ్ధి దారులు వాటిని ట్రావెల్స్ గా, క్యాబ్ మాదిరిగా నడుపుకొంటారని తెలిపారు. ఇప్పటి వరకు 1831 లబ్ధిదారులకు ఆర్థిక సబ్సిడీ కింద రూ.20 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. డ్రైవర్ సాధికారత పథకం కింద 2016-17, 2018-19 సంవత్సరాల్లో కార్ల కొనుగోలు కోసం 154 మంది క్రైస్తవ మైనారిటీ లబ్ధిదారులకు రూ. 6.90 కోట్లు విడుదల చేసినట్టు వివరించారు.

తాజాగా క్రిస్టియన్ ఫైనాన్ కార్పొరేషన్ ద్వారా 78 మంది లబ్ధిదా రులకు డ్రైవర్ సాధికారత పథకం క్రింద కార్లను అంద చేసినట్టు చెప్పారు.

లారీ-మినీ బస్సు ఢీ

- బస్సు డ్రైవర్ మృతి
- 12మందికి తీవ్రంగా గాయాలు
- ఈదురు గాలులకు విరిగిపడిన చెట్టు కొమ్మ వల్లే..



నవతెలంగాణ-వెల్గటూర్

ఈదురు గాలులకు చెట్టు కొమ్మ విరిగి రోడ్డుపై పడటంతో లారీ, మినీ బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ మృతిచెందారు. 12 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల పరిధిలోని కొత్తపేట వద్ద రాష్ట్ర రహదారిపై శుక్రవారం జరిగింది. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. అస్తికలను గోదావరిలో కలిపేందుకు మెదక్ జిల్లా గజ్వేల్ మండలం బెజ్‌గాంకు చెందిన కుటుంబీకులు 30మంది మినీ బస్సు ప్రయివేట్ ట్రావెల్స్‌లో ధర్మపురికి వస్తున్నారు. అయితే, గురువారం రాత్రి వీచిన భారీ ఈదురు గాలులకు చెట్టు కొమ్మ విరిగి రోడ్డుపై పడింది. ఆ కొమ్మను తప్పించబోయి బస్సు డ్రైవర్ కుడివైపుకు తిప్పడంతో అటు నుంచి వేగంగా వస్తున్న లారీ ఢీకొన్నది. ఈ ప్రమాదంలో బస్సులలోని 12 మందికి తీవ్ర గాయలయ్యాయి. ఎస్ఐ నరేష్ ఘటనా స్థలానికి చేరుకొని వారిని బస్సులోంచి బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ మృతిచెందాడు. ఉదయం ఆర్అండ్‌బి అధికారులు చెట్ల కొమ్మలు తొలగించకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు అంటున్నారు.

నిప్పుతో చెలగాటమే !

తైవాన్ చైనా హెచ్చరిక

షాంఘై : తైవాన్‌పై ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నిస్తే వారు నిప్పుతో చెలగాటమాడినట్లేనని చైనా విదేశాంగ మంత్రి కిన్ గాంగ్ హెచ్చరించారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో, వర్ధమాన దేశాల ప్రయోజనాల్లో చైనా కృషి, వాటా గురించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ చేపట్టిన అంతర్జాతీయ భద్రతా చొరవను కిన్ పదే పదే ప్రశంసించారు. పశ్చిమ దేశాల ఉదారవాద దృక్పథానికి ప్రత్యామ్నాయంగా సామాజిక సుస్థిరత, ఆర్థిక వృద్ధికి దోహదపడే ఏక పార్టీ రాజకీయ వ్యవస్థ మారాలన్నదే చైనా అభిమతమన్నారు. దేశసార్వభౌమాధికారం,ప్రాదేశిక సమగ్రతలన పరిరక్షించడం అన్నింటికంటే కీలకమైనదని వ్యాఖ్యానించారు. చైనా కీలక ప్రయోజనాల్లో కీలకమైనది తైవాన్ సమస్య అని ఆయన పేర్కొన్నారు. చైనాను భద్రతను, సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేలా తీసుకునే చర్యలను తామెన్నడూ సహించబోమని స్పష్టం చేశారు. తైవాన్ విషయంలో ఆటలాడాలనుకునేవారు నిప్పుతో నిలువెల్లా దగ్ధమవుతారని హెచ్చరించారు.

బ్రిటన్ ఉప ప్రధాని రాజీనామా

లండన్: బ్రిటన్ ఉప ప్రధాని, న్యాయ శాఖ మంత్రి డొమినిక్ రాబ్ పదవికి శుక్రవారం రాజీనామా చేశారు. రాబ్ తన మంత్రిత్వశాఖలోని సిబ్బంది పట్ల అనుచితంగా వ్యవహరించినట్లు నిర్ధారణ కావడంతో ఆయన నిష్క్రమణ అనివార్యమైంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సునాక్ నేతృత్వంలోని కన్సర్వేటివ్ పార్టీపై ప్రతికూల ప్రభావం చూపనుంది. సీనియర్ న్యాయవాది టోలి నేతృత్వంలోని విచారణ కమిటీ ఆయనను దోషిగా నిర్ధారించడంతో రాబ్ తన రాజీనామాను ట్విట్టర్‌లో వెల్లడించారు. సహోద్యోగులపై అనుచిత ప్రవర్తనకు సంబంధించి వచ్చిన ఆరోపణల్లో న్యాయశాఖ మంత్రి దోషా, నిర్దోషా వెంటనే తేల్చాలని, లేకుంటే తాము ఉద్యోగం నుంచి తప్పుకోవాల్సి వస్తుందని ఆ శాఖ సీనియర్ అధికారులు స్పష్టంగా తేల్చి చెప్పారు. మొన్నటివరకు రాబ్‌పై తనకు పూర్తి విశ్వాసం ఉందన్న ప్రధాని రిషి సునాక్ టోలి కమిటీ నివేదిక చేతికి వచ్చాక క్షుణ్ణంగా పరిశీలిస్తున్నానని చెప్పారు. ఆ తరువాత కొన్ని గంటల్లోనే రాబ్ రాజీనామా వార్త వెలువడింది. . ఆయన తన రాజీనామా లేఖను ప్రధాని రిషి సునాక్‌కు ట్విటర్‌లో పోస్ట్ చేశారు. సునాక్ మంత్రివర్గం నుంచి రాజీనామా చేసిన మంత్రుల్లో రాబ్ మూడవ వాడు. టోలీ కమిటీ నివేదికను బయటపెట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

యూట్యూబర్‌పై ఎన్ఎస్ఏ ఎందుకు?

తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ: బీహార్‌కు చెందిన ఒక యూట్యూబర్‌పై జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ)ను విధించడంపై తమిళనాడు ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. అతనిపై ఎన్ఎస్ఏను ఎందుకు ప్రయోగించారని ప్రశ్నించింది. వలస కార్మికులపై దాడులకు సంబంధించి నకిలీ వీడియోలు వ్యాప్తి చేయడంపై బీహార్ యూట్యూబర్ మనీశ్ కశ్యప్ అరెస్టయ్యాడు. గత నెలలో వలసకార్మికులు, ప్రత్యేకించి బీహార్ నుంచి వచ్చిన వారిపై తమిళనాడులో దాడులు జరుగుతున్నాయనీ, వారు చంపబడుతున్నారని పేర్కొంటూ అనేక వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ అయ్యాయి. ఈ ఆరోపణలన్నీ నకిలీవని తమిళనాడు పోలీసులు, రాష్ట్ర అధికారులు, ఫ్యాక్ట్ చెకర్లు తెలిపారు. దీంతో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారన్న కారణంపై కశ్యప్, యూపీ బీజేపీ అధికార ప్రతినిధి ప్రశాంత్ ఉమ్రావ్, ఒక హిందీ న్యూస్ పేపర్, బీజేపీ అనుకూల వెబ్‌సైట్ ఎడిటర్ నుపుర్ శర్మ, దాని సీఈఓ రాహుల్ రోషన్‌లపై తమిళనాడు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈనెల 6న కశ్యప్‌ను ఎన్ఎస్ఏ కింద అదుపులోకి తీసుకున్నారు. ఎన్ఎస్ఏ కింద ఎలాంటి విచారణ లేకుండా ఏడాది పాటు అదుపులో ఉండటానికి అనుమతినిస్తుంది. అయితే, ఒక యూట్యూబర్‌పై అత్యంత కఠినమైన నిర్బంధ చట్టం ఎన్ఎస్ఏను ప్రయోగించడంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) డి.వై చంద్రచూడ్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ మనిషి (కశ్యప్)పై ఈ ప్రతీకారం ఎందుకు? అని తమిళనాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

బీహార్ నుంచి వచ్చిన వలసకార్మికులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయన్న తప్పుడు వీడియోలను కశ్యప్ రూపొందిస్తున్నాడని తమిళనాడు ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వొకేటు కపిల్ సిబల్ తన వాదనలను వినిపించారు. కశ్యప్‌ను ప్రస్తుతమున్న మదురై కేంద్ర కారాగారం నుంచి తరలించొద్దని తమిళనాడు ప్రభుత్వాన్ని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఎన్ఎస్ఏ కింద నిర్బంధాన్ని సవాలు చేయడానికి పిటిషన్‌లో సవరణ కోసం కశ్యప్‌కు న్యాయస్థానం అనుమతినిచ్చింది. సవరించిన పిటిషన్‌పై బీహార్, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వాలకు న్యాయస్థానం నోటీసులు పంపింది. అయితే నుపుర్ శర్మ రాహుల్ రోషన్‌ల పిటిషన్‌లను విచారించడానికి సుప్రీంకోర్టు తిరస్కరించింది. బదులుగా మద్రాసు హైకోర్టును ఆశ్రయించాలని స్పష్టం చేసింది. తమపై దాఖలైన ఎఫ్ఐఆర్‌ను నుపుర్, రాహుల్ రోషన్‌లు తమ పిటిషన్లలో సవాలు చేశారు.

గోద్రా రైలు దహనం కేసులో 8 మంది దోషులకు బెయిల్

- మరో నలుగురికి తిరస్కరణ : సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా సంచలనం రేపిన గుజరాత్‌లోని గోద్రా రైలు దహనం కేసులో ఎనిమిది మంది దోషులకు బెయిల్ లభించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ కేసులో వీరు 17 ఏండ్ల నుంచి దోషులుగా జీవిత ఖైదును అనుభవిస్తున్నారు. అయితే, ఇదే కేసుకు సంబంధించి మరో నలుగురు దోషుల పాత్రను గుర్తించిన న్యాయస్థానం.. వారికి మాత్రం బెయిల్ మంజూరు చేయడానికి నిరాకరించింది. 2002, ఫిబ్రవరి 27న సబర్మతి రైలు ఎస్6 కోచ్‌కు గోద్రా స్టేషన్‌లో దుండగులు నిప్పంటించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 59 మంది మరణించారు. దీంతో ఈ ఘటన అప్పట్లో గుజరాత్‌లో తీవ్ర మత ఘర్షనలకు దారి తీసింది. ఫలితంగా అధికారిక లెక్కల ప్రకారం 1044 మంది వ్యక్తులు చనిపోయారు. ఈ కేసులో దోషులకు విధించిన మరణశిక్షను 2017లో గుజరాత్ హైకోర్టు యావజ్జీవ శిక్షకు తగ్గించింది. మరో 20 మందికి విధించిన జీవిత ఖైదు శిక్షను సమర్థించింది. ఇప్పుడు ఈ కేసును సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై చంద్రచూడ్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి పి.ఎస్ నరసింహలతో కూడిన ధర్మాసనం విచారించి 8 మంది దోషులకు బెయిల్‌ను కల్పించింది. వారు 17 ఏండ్ల పాటు జైలులో గడిపిన విషయాన్ని పరిగణలోకి తీసుకొని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకున్నది. అయితే, ప్రస్తుత దశలో మరో నలుగురు దోషులకు మాత్రం బెయిల్ ఇవ్వబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆ నలుగురు దోషులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను ధర్మాసనం కొట్టివేసింది.

విశాఖ ఉక్కు పరిశ్రమ కొంటానని...

మాటతప్పిన కేసీఆర్ : వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విశాఖ ఉక్కు పరిశ్రమను కొంటామంటూ బిల్డప్‌ల మీద బిల్డప్‌లిచ్చిన సీఎం కేసీఆర్ ఇప్పుడు ఆ అంశం నుంచి వెనక్కి తగ్గడమేంటని వైఎస్ఆర్ టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల శుక్రవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఆయన తీరుతో రాష్ట్ర పరువు పోయిందని తెలిపారు. గతంలో హామీ ఇచ్చినట్టుగా బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ నిర్మించాలని డిమాండ్ చేశారు. 100 రోజుల్లో నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామంటూ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూతపడ్డ వందలాది పరిశ్రమలను తెరిపించాలని పేర్కొన్నారు. రోడ్డున పడ్డ లక్షలాది మంది కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.